22-4Pg1fVRS.qxd:22-4Pg1fVRS.qxd 1/1/02 7:09 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

22-4-2026 బుధవారం సంపుటి: 32 సంచిక: 81 పేజీలు: 16 వెల: 6.50


అమెరికా ట్యారిఫ్ రిఫండ్‌లతో భారత్‌కు 12 బిలియన్ డాలర్లు రాక

2లో

నకిలీ కెవైసితో రూ.2కోట్లు పైగా లూటీ

## సిఎం చంద్రబాబుకు తెలంగాణ మంత్రి పొన్నం లేఖ

### అనుచిత వ్యాఖ్యలు రాకుండా కట్టడి చేయాలని వినతి

**విజయవాడ,ఏప్రిల్21, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగ లేఖ రాశారు. రాష్ట్ర విభజనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎవరికీ మంచిది కాదని, బీజేపీ, టీడీపీ నేతలు, జనసేన అధినేత వ్యాఖ్యలు సముచితంగా లేవని పొన్నం ఆ లేఖలో పేర్కొన్నారు. రాష్ట్ర విభజన అనుచితంగా జరిగినట్లు చేసే వ్యాఖ్యలు ద్వేషాలు రగిలించేలా ఉన్నాయని, అసందర్భ వ్యాఖ్యలు తెలుగువారి మధ్య వైషమ్యాలు రగిలించేలా ఉన్నాయని పొన్నం పేర్కొన్నారు. చంద్రబాబు చొరవ తీసుకుని బీజేపీ, జనసేన నేతలకు సర్దిచెప్పాలని, మరే ఇతర ఎంపీ రాష్ట్ర విభజనపై అనుచిత వ్యాఖ్యలు చేయకుండా కట్టడి చేయాలని పొన్నం కోరారు. విభజనపై కర్నాటక ఎంపీ తేజస్వి వ్యాఖ్యలను లోక్‌సభ రికార్డుల నుంచి తొలగించేలా స్పీకర్‌కు లేఖ రాయాలని, రెండు రాష్ట్రాలు పరస్పర సహకారంతో అభివృద్ధి పథంలో సాగడం తక్షణ అవసరమని అన్నారు.



## కేంద్రం చెప్పినదే సరైన 'డీలిమిటేషన్'

### మహిళా బిల్లును ఓడించి దక్షిణాదికి అన్యాయం చేసిన రాహుల్, స్టాలిన్

### ఎన్డీయేతోనే తమిళనాడుకు పూర్వవైభవం

### నప్రధానికి మేం పూర్తి మద్దతు ఇస్తున్నాం

### ఆంధ్ర, తమిళ ప్రజలది సోదర బంధం: ఎపి సిఎం చంద్రబాబు నాయుడు




మంగళవారం చెన్నైలో మీడియాతో మాట్లాడుతున్న ఎపి సిఎం చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రులు పీయూష్‌గోయల్, కింజరాపు రామ్మోహన్ నాయుడు ,పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు

**విజయవాడ,ఏప్రిల్ 21,ప్రభాతవార్తప్రతినిధి:** దేశసమగ్రత, పరిరక్షణ, అభి వృద్ధి దృష్ట్యా తమిళనాడు ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటుకు మద్దతుగా నిలవాలని ఏపీ నారా చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు.తమిళనాడు రాష్ట్రానికి ఎన్డీఏతోనే పూర్వ వైభవం వస్తుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అభివృద్ధి కావా లన్నా, ఉద్యోగాలు రావాలన్నా... సంక్షేమం అందాలన్నా అది ఎన్డీఏతోనే సాధ్యమని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. తమిళనాడులో ఎన్నికల ప్రచా రంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర మంత్రి పీయూష్‌గోయల్‌తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీకి, తమిళనాడుకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేశారు. తమిళనాడు పూర్వ వైభవాన్ని వివరించారు. తమిళనాడు నుంచి వచ్చిన ఎంతో మంది ప్రముఖులు, ఐఏఎస్ అధికారులు దేశానికి ఎలాంటి సేవలు అందించారో వివరించారు. ఇదే సందర్భంలో రాజకీయ కారణాలతో తమిళనాడు రాష్ట్రానికి ఇప్పుడు జరుగుతున్న నష్టాన్ని ముఖ్యమంత్రి మీడియాకు వివరించారు. గతంలో మొత్తం దక్షి ణ భారతదేశానికే కేంద్రంగా ఉండే తమిళనాడు, చెన్నై ఇప్పుడు బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాలతో పోటీ పడగలుగుతున్నాయా అనే విషయాన్ని తమిళ ప్రజానీకం ఆలోచించాలన్నారు. తమిళ ప్రజలు ప్రోగ్రెసివ్ ఆలోచనలు చేస్తారని, ఇప్పుడు కూడా తమిళ ప్రజలు ఆ దిశగానే ఆలోచించి ఓట్లు వేయాలని ఏపీ సీఎం కోరారు. అర్థం పర్థం లేని వ్యతిరేకతతో మహి ళలకు, దక్షి ణాది రాష్ట్రాలకు అన్యాయం చేసిన డీఎంకే, కాంగ్రెస్ వంటి పార్టీలను ఈ ఎన్నికల్లో దూరం పెట్టాలని ముఖ్యమంత్రి >>2



సింగపూర్ విదేశీ వ్యవహారాలు, వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి గన్ సియో హువాంగ్ తో భేటీ అయిన ఎపి మంత్రులు

## సింగపూర్‌లో మంత్రుల బృందం

### పాలనా విధానాలు, పట్టణాభివృద్ధి నమూనాల పరిశీలనకు వెళ్లిన మంత్రులు

### సింగపూర్ పరిశ్రమల మంత్రి గన్ సియో హువాంగ్‌తో భేటీ అయిన నారాయణ, అనిత, అచ్చెన్నాయుడు, జనార్దన్ రెడ్డి, సత్యకుమార్, సత్యప్రసాద్

**విజయవాడ,ఏప్రిల్ 21,ప్రభాతవారప్రతినిధి:** ఆధునిక పరిపాలనా విధానాలు, పట్టణ అభివృద్ధి నమూనాలు, సుస్థిర అభివృద్ధి కార్యక్రమాలపై శిక్షణ అందించడానికి సింగపూర్ ప్రభుత్వం అంగీకారంపై ఏపీ మంత్రులు ఆ దేశానికి వెళ్లారు. మంగళవారం నుంచి ఈ నెల 27 వరకు మంత్రుల బృందం సింగపూర్‌లో పర్యటించనుంది. పరిపాలన, లా అండ్ ఆర్డర్, రోడ్లు, పర్యాటక రంగాలను పరిశీలించనుంది. ఈ రోజు మొదటి రోజు అయినందున సింగపూర్‌లో పర్యటిస్తున్న రాష్ట్ర మంత్రుల బృందం ఆ దేశ విదేశీ వ్యవహారాలు, వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి గన్ సియో హువాంగ్ తో భేటీ అయ్యారు.ఈ సమావేశంలో రాష్ట్రమంత్రులు నారాయణ, బీసీ జనార్దన్ రెడ్డి, అనిత, అచ్చెన్నా >>2

## పర్యాటకం పరుగులు

### నీతి ఆయోగ్ 'దివ్య భారత్' నివేదికలో రాష్ట్ర టూరిజానికి అగ్రతాంబూలం

### ప్రకృతి అందాలు చూడాలంటే ఎపికి వెళ్లాల్సిందేనని నీతిఆయోగ్ సిఫారసు: మంత్రి కందుల దుర్గేష్



**విజయవాడ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త ప్రతినిధి:** భారత దేశంలోని వివిధ రాష్ట్రాల వైవిధ్యభరితమైన సాంస్కృతిక, ఆధ్యాత్మిక , సహజ సౌందర్యాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తూ నీతి ఆయోగ్ విడుదల చేసిన "దివ్య భారత్ ఏ విండో టు ది సోల్ ఆఫ్ ఇండియా" నివేదికలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి పెద్దపీట వేసింది. కూటమి ప్రభుత్వ కృషితో రాష్ట్ర పర్యాటక రంగం నేడు అద్భుత ప్రగతి ప్రయాణాన్ని సాగిస్తోందని ఈ నివేదిక చాటిచెప్పింది. ప్రపంచ పటంలో ఎపి పర్యాటక వైభవం: నీతి ఆయోగ్ విడుదల చేసిన 13 పేజీల సమగ్ర నివేదిక. 1.20నిమిషాల నిడివి గల ప్రత్యేక వీడియో ద్వారా ఆంధ్రప్రదేశ్ పర్యాటక గమ్యస్థానాలను ప్రపంచానికి పరిచయం చేశారు. భవిష్యత్ అంతా పర్యాటకానిదే అని ఆకాంక్షించే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, పర్యాటక మంత్రి కందుల దుర్గేష్‌ల ఆశయాలకు ఈ నివేదిక మరింత బలాన్ని చేకూర్చింది. ఆంధ్రప్రదేశ్‌ను సందర్శించేందుకు అక్టోబర్ నుండి ఫిబ్రవరి వరకు అత్యంత అనువైన సమయమని పేర్కొన్న నీతి ఆయోగ్, ఏయే నెలల్లో ఏ ప్రాంతాలను సందర్శించాలో విపులంగా వివరించింది. కూచిపూడి, విలాసిని నాట్యాల వంటి సంప్రదాయ కళలకు ఎపి కేంద్రమని, ఇక్కడి ఆత్మీయ ఆతిథ్యం పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తుందని అభివర్ణించింది. రాష్ట్రంలోని ప్రకృతి ప్రాంతాలు, ప్రసిద్ధ చారిత్రక కట్టడాలు, పురాతన కోటలు, సహజసిద్ధంగా ఏర్పడ్డ గుహలు, విశాల సముద్రతీరం, అధ్యాత్మిక ప్రాంతాలు, ప్రఖ్యాతి గాంచిన స్థానిక వంటకాలు, సంప్రదాయ వస్త్రాలు,హస్త కళాకృతులు, బౌద్ధారామాలు, పర్యాటక ఉత్సవాలు, ఘనమైన వారసత్వం తదితర విశేషాలను నీతి ఆయోగ్ తన నివేదికలో పేర్కొన్నది.

**నివేదికలో ప్రస్తావించిన ప్రధాన పర్యాటక ప్రాంతాలు:** ప్రకృతి ఒడిలో: అరకు వ్యాలీ, లంబసింగి, మారేడుమిల్లి, పాపికొండలు, కురుపాం అటవీ ప్రాంతాలు, దట్టమైన నల్లమల్ల అడవులు, హార్సిలీ హిల్స్, కొల్లేరు, పులికాట్ సరస్సు మరియు అందమైన కోనసీమ.

**జలపాతాలు - రిజర్వాయర్లు:** కొత్తపల్లి, రంపచోడవరం, తలకోన, ఎత్తిపోతల >>2

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా అనీల్‌చంద్ర పునేఠా బాధ్యతలు

**విజయవాడ, ఏప్రిల్ 21, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా అనీల్‌చంద్ర పునేఠా బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలోని రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయంలో ఉద్యోగులు నూతన ఎస్ఈసీకి సాదర స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిపి దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం పండితులు ఆశీర్వచనం పలికారు. అనంతరం అనీల్‌చంద్రపునేఠా రాష్ట్ర మూడో ఎన్నికల కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. అనీల్‌చంద్ర పునేఠా గతంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. 1984 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. 2024లో కూటమి ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్‌గా నియమించింది.



## ఇస్లామాబాద్ శాంతి చర్చల్లో ట్రంప్!

### వర్చువల్‌గానైనా పాల్గొంటారని రిపబ్లికన్ నేతల వెల్లడి

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 21:** అంతర్జాతీయంగా తీవ్ర ఉత్కంఠ రేపుతున్న అమెరికా, ఇరాన్ మధ్య శాంతి చర్చలకు రంగం సిద్ధమైంది. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో ఈ వారం ఇస్లామాబాద్‌లో ఈ చర్చలు జరగనున్నాయి. ఒకవేళ ఒప్పందం కుదిరితే,దానిపై సంతకం చేయడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా లేదా వర్చువల్‌గా హాజరయ్యే అవకాశం ఉందని అమెరికా మీడియా కథనాలు వెలువడ్డాయి. ఇరు దేశాల మధ్య రెండు వారాల కాల్పుల విరమణ గడువు బుధవారంతో ముగియనున్న నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే, ఈ గడువును పొడిగించే అవకాశం చాలా తక్కువని ట్రంప్ ఇప్పటికే స్పష్టం చేశారు. అయితే, ఈ చర్చల్లో ఇరాన్ పాల్గొంటుందా లేదా అనే >>2

### తమిళనాడు, బెంగాల్‌లో తొలివిడత

## ప్రచారానికి తెర



### 234 తమిళ స్థానాలు, 152 బెంగాల్ సీట్లకు రేపే పోలింగ్

### అతిరథ,మహారథుల జాతకాలకు పరీక్ష

### మే 4న ఓట్ల లెక్కింపు

**చెన్నై, కోల్‌కత్తా, ఏప్రిల్ 21:** హోరాహోరీ ప్రచారం కొనసాగిన తమిళనాడు, బెంగాల్‌లో తొలి విడత ఎన్నికల ప్రచార గడువు ముగిసింది. భారీ ర్యాలీలు, రోడ్ షోలతో మారుమోగిన మైకులు మంగళవారం సాయంత్రం 6 గంటల తర్వాత మౌనం వహించాయి. తమిళనాడులోని మొత్తం 234 స్థానాలకు, బెంగాల్‌లో తొలి విడతలో 152 సీట్లకు ఈ నెల 23న పోలింగ్ జరగనుంది. ఇందుకోసం ఎన్నికల సంఘం ఏర్పాట్లు పూర్తిచేసింది. తమిళనాడులో ఉన్న మొత్తం 234 శాసనసభ స్థానాలకు ఒకే విడతలో ఈనెల 23న పోలింగ్ జరగనుంది. మొత్తం 4 వేల 23 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. సుమారు 5.73 కోట్ల మంది ఈ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వయోవృద్ధులు, వికలాంగుల సౌకర్యార్థం ఎన్నికల సంఘం ఇప్పటికే ఇంటి నుంచే ఓటు వేసే సదుపాయాన్ని కల్పించింది. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు, వేలాది పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేసారు. మే 4న ఓట్లు లెక్కించి ఎన్నికల ఫలితాలను ఎన్నికల సంఘం విడుదల చేయనుంది. రాష్ట్రంలో ప్రధానంగా రెండు బలమైన కూటముల మధ్య పోటీ నెలకొంది. ఈ ఎన్నికల బరిలో డీఎంకే నేతృత్వంలోని సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్, ఎన్డీయే కూటమి అమీతుమీ తెల్చుకోనున్నాయి. వీటితో పాటు నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం కూడా తన >>2




22-4pg2exHMNWJQEPL.qxd:22-4pg2exHMNWJQEPL.qxd 1/1/02 7:05 AM Page 1



# కేంద్రం చెప్పినదే సరైన 'డీలిమిటేషన్'

>> చంద్రబాబు తమిళ ఓటర్లకు సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."తిరువళ్ళూర్ నుంచి అబ్దుల్ కలాం వరకు ఎంతో మంది ప్రముఖులు ఈ గడ్డ నుంచి వచ్చారు. తమిళనాడుకు చెందిన ఎంతో మంది ఉన్నతాధికారులు దేశానికి సేవ చేశారు, చేస్తున్నారు. తమిళ ప్రజలకు మాతృ భాష అంటే ఎంతో ప్రేమ. కష్టించి పని చేసే మనస్తత్వం వారిది. ఘనమైన వారసత్వం, సంపద కలిగిన రాష్ట్రం తమిళనాడు. ఏపీ, తమిళనాడు రాష్ట్రాల ప్రజలది అన్నదమ్ముల బంధం. చెన్నై దాహార్తిని తీర్చేందుకు నాడే ఎన్టీఆర్ తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా తాగు నీరు అందించారు. ఇప్పుడు నదుల అనుసంధానం సాకారమైతే తమిళనాడుకు నీళ్లు సమృద్ధిగా అందుతాయి. ఇలాంటివి ఎన్డీఏతోనే సాధ్యం. మన దేశానికి ఓ సంస్కరణ వాది ప్రధానిగా ఉన్నారు. రాష్ట్రాల మధ్య అభివృద్ధి పోటీ ఉంది. దీనికి కేంద్ర ప్రోత్సాహం కూడా ఉంది. కానీ తమిళనాడులోని డీఎంకే, పశ్చిమ బంగాలోని టీఎంసీ, యూపీలోని సమాజ్ వాదీ, ఇక జాతీయ స్థాయిలో కాంగ్రెస్ వంటి పార్టీలు మహిళా రిజర్వేషన్ బిల్లుపై కేంద్రాన్ని ఓడించామని భావిస్తున్నాయి. కానీ వారంతా కలిసి ఈ దేశ మహిళలను ఓడించారు. దక్షిణాది రాష్ట్రాలకు తీరని నష్టం చేకూర్చారు. జనాభాతో సంబంధం లేకుండా 50 శాతం మేర నియోజకవర్గాలను పెంచాలనే కేంద్రం ప్రతిపాదన వల్ల జరిగే నష్టమేంటో డీఎంకే పార్టీ చెప్పగలదా..? కేంద్ర ప్రతిపాదన వల్ల దక్షిణాదికి ఎలాంటి నష్టం లేదని తెలిసినా... రాజకీయ కారణాలతో రెండు బిల్లులను వ్యతిరేకించారు. కొత్త సెన్సస్ ప్రకారం అయితే దక్షిణాది నష్టపోతుంది. ప్రస్తుతం ఉన్న సీట్లపై 50 శాతం అదనంగా సీట్ల సంఖ్య పెరిగితే దానిపై మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు వచ్చేవి. దీనికన్నా మంచి ఫార్ములా మరొకటి ఉంటుందా..? మహిళలకు, పురుషులకు దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టమూ లేదు. బిల్లులను అడ్డుకున్న రాహుల్ గాంధీ, స్టాలిన్ ఏం సాధించారు...? మహిళా రిజర్వేషన్లను అడ్డుకోవడం ద్వారా డీఎంకేకు ఏం కలిసి వచ్చింది...? రాజకీయాల కోసం బిల్లులను అడ్డుకోవడం సరికాదన్నారు. నేను ఇలా మాట్లాడుతోంటే దక్షిణాదికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నానని నాపై ముద్ర వేస్తున్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేను... దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగేలా ఎందుకు చేస్తాను.? నేను దక్షిణాది రాష్ట్రాల వైపే మాట్లాడుతున్నాను. 2001లో వాజ్ పేయి హయాంలో డీలిమిటేషన్ ప్రతిపాదన వస్తే జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు నష్టమని చెప్పి ఆపించాను... ఈ విషయం ఇండి కూటమి పార్టీలు గుర్తుంచుకోవాలి."అని ముఖ్యమంత్రి చెప్పారు. తమిళనాడులో అభివృద్ధి ఆగింది. చెన్నై లాంటి నగరాల నుంచి ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారు. శాంతి భద్రతలు, మహిళలపై నేరాలు, కస్టోడియల్ మరణాలు, డ్రగ్స్ పెరిగాయి. గతంలో తమిళనాడుకు ఓ ఘన చరిత్ర ఉంది. ఇతర రాష్ట్రాలు తమిళనాడు నుంచి చాలా నేర్చుకున్నాయి. కానీ ఇప్పుడు పరిస్థితి ఏమిటి?. గతంతో పోల్చుకుంటే తమిళనాడులో అభివృద్ధి లేదు. జరిగిన కాస్తో కూస్తో అభివృద్ధి కూడా కేంద్రం ఇస్తున్న నిధుల వల్లే జరుగుతోంది. మనమందరం భారతీయులం. తమిళ సంస్కృతి సంప్రదాయాలను ప్రధాని మోదీ ప్రమోట్ చేస్తున్నారు. ఒకే దేశంగా అన్ని రాష్ట్రాలూ కలిసి పని చేయాలి. కావేరి నది నీటి కోసం కర్ణాటక, తమినాడుల మధ్య వివాదం నడుస్తుంది. ఏపీలో కృష్ణా గోదావరి నదులు అనుసంధానం జరుగుతోంది. గంగా కావేరిల నదుల అనుసంధానం జరిగితే అన్ని రాష్ట్రాలకు నీటి భద్రత లభిస్తుంది. ఇది జరగాలంటే ప్రధానికి మరింత అండగా నిలవాల్సి ఉంటుంది. ప్రధాని మోదీపై వ్యతిరేకతతో భాషాపరమైన బేధాలు తీసుకురావడం సరికాదు. హిందీని కేంద్రం జాతీయ భాషగా ప్రకటించలేదు. మాతృభాషను గౌరవించాలి... మాతృ భాషతోనే మన సంస్కృతిని కాపాడుకోగలం. కానీ వివిధ భాషలు నేర్చుకోవడం వల్ల అభివృద్ధి సాధించగలం. మాతృభాషలోనే విద్యా బోధన జరగాలని ప్రధాన మంత్రి చెబుతున్నారు. ఏపీలో గత ప్రభుత్వం పాఠశాలల్లో బలవంతంగా ఇంగ్లీష్ అమలు చేయాలని చూస్తే.. కేంద్రమే అడ్డుకుంది. భాష అనేది ఇప్పుడు ఓ సమస్య కాదు. భాష కారణంగా అభివృద్ధిని అడ్డుకునేలా ఆలోచనలు చేయడం సరికాదు. భాషను అభివృద్ధి చేసుకోవాలి... రాష్ట్రాన్నీ అభివృద్ధి చేసుకోవాలి. దేశాభివృద్ధి కోసం రాష్ట్రం కూడా ప్రగతి మార్గంలో నడవాలి. అభివృద్ధి సాధిస్తేనే సంపద సృష్టి జరుగుతుంది సంక్షేమం సాధ్యం అవుతుంది. అది ఎన్డీఏ మాత్రమే చేయగలదు. రాజకీయాల్లోకి కొత్తగా వచ్చి పార్టీ పెట్టిన విజయ్ ఏ మేరకు రాణించగలడో ఇంకా చెప్పలేం."అని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

# ఇస్లామాబాద్ శాంతి చర్చల్లో ట్రంప్!

>> దానిపై ఇంకా స్పష్టత రాలేదు. ఇటీవల హార్మూజ్ జలసంధి సమీపంలో ఇరాన్‌కు చెందిన నౌకను అమెరికా స్వాధీనం చేసుకోవడంతో చర్చలకు హాజరుకాబోమని టెహ్రాన్ మొదట ప్రకటించింది. కానీ, తాజాగా తమ వైఖరిని సానుకూలంగా సమీక్షిస్తున్నామని, అయితే తుది నిర్ణయం తీసుకోలేదని ఇరాన్ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. చర్చలు జరుగుతాయనే విశ్వాసాన్ని అమెరికా వ్యక్తం చేస్తోంది. ఈ కీలక చర్చల కోసం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మంగళవారం పాకిస్థాన్‌కు వెళ్లనున్నట్లు అమెరికా వర్గాలను ఉటంకిస్తూ ఏక్సియోస్ నివేదించింది. ఈ చర్చలు విజయవంతం కావడానికి ఇరు దేశాల డిమాండ్లు పెద్ద అడ్డంకిగా మారాయి. చమురు ధరలు, స్టాక్ మార్కెట్లు కుప్పకూలకుండా చూసే ఒప్పందం కోసం ట్రంప్ ప్రయత్నిస్తున్నారు. ఇరాన్‌కు అణ్వాయుధాలు అభివృద్ధి చేసే సామర్థ్యం ఉండకూడదని ఆయన గట్టిగా పట్టుబడుతున్నారు. మరోవైపు, యుద్ధాన్ని నివారించి, తమపై ఉన్న ఆంక్షలను సడలించే ఒప్పందం కోసం ఇరాన్ ఎదురుచూస్తోంది. తమ అణు కార్యక్రమానికి ఎలాంటి ఆటంకాలు ఉండకూడదని స్పష్టం చేస్తోంది. చర్చలు విఫలమైతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఇరు దేశాలు హెచ్చరించుకుంటున్నాయి. తమ షరతులను తిరస్కరిస్తే ఇరాన్‌లోని ప్రతి వంతెనను, పవర్ ప్లాంట్‌ను ధ్వంసం చేస్తామని ట్రంప్ హెచ్చరించారు.

దీనికి ప్రతిగా, అమెరికా తమ పౌర మౌలిక సదుపాయాలపై దాడి చేస్తే, గల్ఫ్ దేశాల్లోని పవర్ స్టేషన్లు, డీశాలినేషన్ ప్లాంట్లను లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ ప్రతిస్పందించింది. మధ్యవర్తిగా వ్యవహరిస్తున్న పాకిస్థాన్, ఈ కీలక చర్చలకు భారీ ఏర్పాట్లు చేస్తోంది. చర్చల నేపథ్యంలో ఇస్లామాబాద్ వ్యాప్తంగా దాదాపు 20వేల మంది భద్రతా సిబ్బందిని మోహరించినట్లు అధికారులు తెలిపారు. ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ చర్చలు ఎలాంటి ఫలితాన్ని ఇస్తాయో వేచి చూడాలి.

## వారం - వర్జ్యం

22-04-2026, బుధవారం<br>
శ్రీ పరాభవ నామ సంవత్సరం,<br>
వైశాఖమాసం, ఉత్తరాయణం<br>
వసంత ఋతువు, శుక్లపక్షం, అశ్విని కార్తె<br>
షష్ఠి రా. 10.53<br>
ఆరుద్ర రా. 10.16<br>
వర్జ్యం : ఉ. 7.48-ఉ. 9.17<br>
దు. ఉ. 11.40-మ. 12.30<br>
రాహుకాలం - మ. 12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** జీవిత భాగస్వామితో స్పర్థలు రాకుండా మీరే సర్దుకుపోవడం చెప్పదగినది. సంతాన విద్యా విషయములలో ప్రోత్సాహం.

**వృషభం:** వ్యాపారములో చేసిన మార్పులు, ప్రచారము సత్ఫలితములనిస్తాయి. వాహన సౌఖ్యము ఏర్పడుతుంది. బంధువుల కలయిక.

**మిథునం:** స్థిరాస్తులను కొనుగోలుచేసే ఆలోచనలు ఫలిస్తాయి. వచ్చిన ధనమును పొదుపు చేయుటకు ప్రయత్నిస్తారు.

**కర్కాటకం :** సాంస్కృతిక కార్యక్రమములు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, వైద్యవిద్య, విదేశీ యత్నములు అనుకూలదిశలో పయనిస్తాయి.

**సింహం:** కుటుంబ వ్యవహారాలలో ఆచి తూచి నిర్ణయాలు తీసుకోండి. ఇతరులతో మాట్లాడేటప్పుడు జాగ్రత్తలు వహించండి.

**కన్య :** ఖర్చులను తగ్గించు విషయములో పూర్తిగా వైఫల్యమును పొందుతారు. పనులయందు శ్రద్ధాశక్తులను చూపిస్తారు.

**తుల :** ఆరోగ్యమును గురించి వైద్యుని సంప్రదించవలసివస్తుంది. నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**వృశ్చికం:** మీరు చేయని పొరపాటుకు మిమ్మలను దోషులుగా నిర్ణయించే విషయములో తగు జాగ్రత్తలను పాటించండి.

**ధనుస్సు:** మీ నైపుణ్యమునకు తగిన ప్రతిఫలమును పొందుతారు. బదిలీకి చేసే ప్రయత్నములు ఫలిస్తాయి. వస్త్రలాభం.

**మకరం:** ఆధ్యాత్మిక కార్యక్రమములకు, ధనమును బాగా ఖర్చుచేస్తారు. నూతన భాషలను అభ్యసించే ప్రయత్నాలు చేస్తారు.

**కుంభం:** వృత్తి యందు బాధ్యతల ఒత్తిడి అధికం అవుతుంది. సమర్థవంతంగా నిర్వహిస్తారు. కొత్త మిత్రులు పరిచయమవుతారు.

**మీనం :** వివాదాస్పద వ్యవహారములు పరిష్కారమౌతాయి. టెండర్స్ అతి కష్టము మీద మీకు అనుకూలంగా వస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



కారుమూరు ఇంటికి నోటీసులు అంటిస్తున్న సిట్ అధికారులు

# లిక్కర్ రవాణా స్కామ్ కేసు
## మాజీ మంత్రి కారుమూరికి సిట్ నోటీసులు

**ఏప్రిల్ 21 పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** ఆంధ్రప్రదేశ్‌లో లిక్కర్ రవాణా స్కామ్ కేసులో మాజీ మంత్రి, వైఎస్ఆర్‌సీపీ నేత కారుమూరి వెంకట నాగేశ్వరరావుకు సిట్ నోటీసులు జారీ చేసింది. ఈనెల 23న విచారణకు హాజరు కావాలని నోటీసు సారాంశమని సిట్ అధికారులు తెలిపారు. కారుమూరి అందుబాటులో లేకపోవడంతో సిట్ అధికారులు కారుమూరి నివాసానికి నోటీసులు అంటించి వెళ్లారు. ఇప్పటికే మద్యం అక్రమ రవాణా కేసులో కారుమూరి కుటుంబం ప్రధాన పాత్ర పోషించిందని సిట్ అధికారులు చెబుతున్నారు.

# సింగపూర్‌లో మంత్రుల బృందం

>> యుడు, సత్యకుమార్, అనగాని సత్యప్రసాద్ తో పాటు భారత హై కమిషనర్ పాల్గొన్నారు. అత్యంత సానుకూల వాతావరణంలో ఈ సమావేశం ముగియగా, భవిష్యత్తులో భారతదేశం సింగపూర్ మధ్య సంబంధాలు మరింత దృఢంగా ఎదుగుతాయని ఇరు దేశాల నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ పర్యటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గాను ఎంతో ప్రయోజనకరంగా నిలుస్తుందని, సింగపూర్‌తో సమగ్ర సహకారానికి దారి తీస్తుందని రాష్ట్ర మంత్రులు భావిస్తున్నారు. పరిపాలన, లా అండ్ ఆర్డర్, రోడ్లు, పర్యాటక రంగాలను పరిశీలించనుంది. అయితే ఈ రోజు మొదటి రోజు అయినందున సింగపూర్‌లో పర్యటిస్తున్న రాష్ట్ర మంత్రుల బృందం ఆ దేశ విదేశీ వ్యవహారాలు, వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి గన్ సియో హువాంగ్‌తో భేటీ అయ్యారు. సమావేశంలో రాష్ట్ర మంత్రులు నారాయణ, బీసీ జనార్దన్ రెడ్డి, అనిత, అచ్చెన్నాయుడు, సత్యకుమార్, అనగాని సత్యప్రసాద్‌తో పాటు భారత హై కమిషనర్ పాల్గొన్నారు. భారతదేశం సింగపూర్ మధ్య ఉన్న చిరకాల స్నేహ సంబంధాలు, ఆర్థిక భాగస్వామ్యం, పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేసే మార్గాలపై ఇరు దేశాల నాయకులు చర్చించారు. ద్వైపాక్షిక వాణిజ్యం పెట్టుబడుల విస్తరణతో పాటు, మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్స్, పునరుత్పాదక ఇంధన రంగాలలో సహకారాన్ని పెంపొందించడంపై చర్చలు ప్రధానంగా కేంద్రీకృతమయ్యాయి. అలానే రాష్ట్రానికి సంబంధించిన పెట్టుబడులు, మౌలిక వసతులు, లాజిస్టిక్స్, పునరుత్పాదక శక్తి రంగాల్లో సహకారంపై చర్చించారు. స్మార్ట్ సిటీలు, పట్టణ ప్రణాళిక వ్యర్థాల నిర్వహణలో సింగపూర్‌కు ఉన్న నైపుణ్యాన్ని వినియోగించుకోవడం, నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్య, శిక్షణా కార్యక్రమాలు, అలాగే ఫిన్‌టెక్ (ఫిన్‌టెక్) కృత్రిమ మేధస్సు(ఎఐ) వంటి సాంకేతిక రంగాలలో భాగస్వామ్యాలు వంటి వివిధ అంశాలపై విస్తృతమైన చర్చలు జరిగాయి. రానున్న రోజుల్లో సంబంధాలు మరింత బలోపేతం : ఆధునిక పరిపాలనా విధానాలు, పట్టణ అభివృద్ధి నమూనాలు, సుస్థిర అభివృద్ధి కార్యక్రమాలపై శిక్షణ అందించడానికి సింగపూర్ ప్రభుత్వం అంగీకరించింది. అత్యంత సానుకూల వాతావరణంలో ఈ సమావేశం ముగియగా, భవిష్యత్తులో భారతదేశం సింగపూర్ మధ్య సంబంధాలు మరింత దృఢంగా ఎదుగుతాయని ఇరు దేశాల నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ పర్యటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గాను ఎంతో ప్రయోజనకరంగా నిలుస్తుందని, సింగపూర్‌తో సమగ్ర సహకారానికి దారి తీస్తుందని రాష్ట్ర మంత్రులు భావిస్తున్నారు.

# అమెరికా ట్యారిఫ్ రిఫండ్‌లతో భారత్‌కు 12 బిలియన్ డాలర్లు రాక

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 21:** అమెరికా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అక్కడి ట్రంప్ ప్రభుత్వం అమలుచేసే సుంకాల తిరిగి చెల్లింపులో భారత్‌కు సైతం భారీ మొత్తం అందే అవకాశాలున్నాయి. మొత్తం 166 బిలియన్ డాలర్లు సుంకాలుగా చెల్లించామని పలు కంపెనీల ప్రతినిధులు అమెరికా సుప్రీంకోర్టులో దావావేయడం వాటిని విచారించినసుప్రీం ట్యారిఫ్ తిరిగి చెల్లించాల్సిందేనని తీర్పు చెప్పడం తెలిసిందే. ఈక్రమంలో మొత్తం చెల్లింపుల్లో భారత్‌కు 10 నుంచి 12 బిలియన్ డాలర్లు అందనున్నాయని గ్లోబల్‌ట్రేడ్ రీసెర్చి కార్యాచరణ సంస్థ ఎవల్లడించింది. ఈనెల 20వ తేదీనుంచే రీఫండ్‌ప్రక్రియ ప్రారంభించారు.

డొనాల్డ్‌ట్రంప్ వాణిజ్య అజెండాలోభాగంగానే ఎగుమతులపై ట్రంప్ సుంకాలువ ఇధించినసంగతి తెలిసిందే. ఒకదశలో 50శాతం సుంకాలు కూడా విధిస్తున్నట్లుప్రకటించారు. రష్యా చమురు కొనుగోలుచేసామని ఉన్న 25శాతం సుంకాలకు అదనంగా మరో 25శాతం విధించారు. ఇపుడు రికవరీ క్లెయిమ్‌లు అమెరికా కొనుగోలుదారులను ఆసరాచేసుకుని రీఫండ్‌లు క్లెయిమ్‌చేసే వీలుంటుంది. ఎగుమతిదారులు రిబేట్ షేరింగ్ డీల్స్, ధరల్లో మార్పులు లేదా నియమనిబంధనలు భవిష్యత్తుకాంట్రాక్టుల్లో సవరణలు వంటివికూడా చేసుకునే అవకాశం ఉంటుంది. టెక్స్‌టైల్స్, వస్త్రాలు, ఇంజినీరింగ్ ఉత్పత్తులు, రసాయనాలు వంటివి భారత్‌నుంచి వెళ్లిన ఎగుమతుల్లో ఉన్నాయి. వీటిలో ఇపుడు అత్యధికశాతం సుంకాలు రీఫండ్ వస్తాయని అంచనా. అమెరికా కస్టమ్స్ సరిహద్దు రక్షణ విభాగం సమిష్టిపాలన ప్రాసెపింగ్ ఎంట్రిస్ సిస్టమ్ కేప్ ఆధారంగా ఈరీఫండ్‌లు జరుగుతాయి. మొదటిదశలో దిగుమతి నివేదికలు కస్టమ్స్ సమీక్ష తర్వాత నిలిచినవాటికి ఇస్తారు. గడచిన 80 రోజుల్లోపు క్లియర్ అయినవాటికి రీఫండ్ వెళుతుంది. దశలవారీగా వీటిని అందించనున్నట్లు తేలింది. మొదటిదశలో 127 బిలియన్ రీఫండ్‌లు ఉంటాయని కూడా అంచనావేస్తున్నారు. 3.30 లక్షలమంది దిగుమతి దాడులు 53 మిలియన్ల ఎంట్రీలు దాఖలుచేసారని, వాటిని ఆమోదించిన తర్వాత కూడా రీఫండ్‌లు 60 నుంచి 90 రోజులుపడుతుందని కేప్ అధికారులు చెపుతున్నారు.

# పర్యాటకం పరుగులు

>> జలపాతాలు, కంభం చెరువు, అనకాపల్లి కోనం తాటిపూడి రిజర్వాయర్లు.
**వన్యప్రాణి సంరక్షణ:** కంబాలకొండ, కోరింగ మడ అడవులు, నేలపట్టు మరియు ఉప్పలపాడు పక్షి సంరక్షణ కేంద్రాలు. చారిత్రక - సాహస యాత్రలు: బొర్రా గుహలు, బెలూం గుహలు, ఉండవల్లి, మొగల్రాజపురం, ఉదయగిరి గుహలు. గండికోట (గ్రాండ్ కాన్యన్ ఆఫ్ ఇండియా), కొండపల్లి కోట, చంద్రగిరి, గుత్తి కోటలు. **తీర ప్రాంత సౌందర్యం:** రుషికొండ, సూర్యలంక, కొత్తపట్నం బీచ్‌లు, ఎర్రమట్టి దిబ్బలు, కాకినాడ హోప్ ఐల్యాండ్, గిన్నిస్ రికార్డులో నిలిచిన 5 శతాబ్దాల నాటి తిమ్మమ్మ మర్రిమాను అని మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.



కోలకతాలో వేసవిలో జూట్ మ్యాట్‌లను మోసుకెళుతున్న వ్యక్తి

# నకిలీ కెవైసితో రూ.2కోట్లు పైగా లూటీ
## నల్లగొండ జిల్లా దేవరకొండలో బ్యాంకు డిపాజిటర్లు విలవిల
## నలుగురు నిందితుల అరెస్టు

**నల్లగొండ ప్రతినిధి, ప్రభాత వార్త . ఏప్రిల్ 21** నకిలీ కేవైసి తో బ్యాంకు ఖాతాదారుల డబ్బులు కాజేసిన ముఠా ను దేవరకొండ పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుంచి రెండు కోట్ల నలబై రెండు లక్ష పదివేల రూపాయల నగదు, 6 మొబైల్ ఫోన్లు, 1 ల్యాప్‌టాప్ స్వాధీనం చేసుకున్నారు. జిల్లా పోలీసు కేంద్రం లో మంగళవారం ఎస్పీ శరత్ చంద్ర పవార్ మీడియా సమావేశము లో వివరాలు వెల్లడించారు. దేవరకొండ ఎస్ బి ఐ అగ్రికల్చరల్ కమర్షియల్ బ్రాంచిలో కాంట్రాక్ట్ పద్ధతిలో హౌస్ కీపింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న లెండల చక్రపాణి తనకున్న సాంకేతిక పరిజ్ఞానం తో బ్యాంక్ సిబ్బందికి కంప్యూటర్ పనుల్లో సహాయం చేసేవాడు.

ఆ చనువుతో సిబ్బంది లాగిన్ పాస్వర్డ్ లను తెలుసుకుని లాగిన్ అయి బ్యాంకు లోని ఇతర ఎస్ బి ఐ బ్రాంచి ల లోని ఖాతాలను గమనించేవాడు. ఆపరేట్ చేయని ఖాతాల్లో డబ్బులు ఉండటాన్ని గమనించిన చక్రపాణి వాటిని కొట్టేయ్యాలని పథకం వేసాడు. పనిచేస్తున్న బ్రాంచిలో డబ్బులు కాజేస్తే దొరికిపోతామని భావించి..అదే ఎస్బీఐ బ్యాంకు బ్రాంచిలను ఖాతాలపై దృష్టిసారించాడు. ఈ క్రమములో నే అతనికి సూర్యాపేట ఎస్ బి ఐ మెయిన్ బ్రాంచ్ లో పనిచేసే బ్యాంక్ మేనేజర్ పుట్ట వెంకట రామాంజనేయులు తో పరిచయం ఏర్పడింది. కుటుంబ ఆర్థిక ఇబ్బందులు , అప్పుల కారణంగా అక్రమంగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్న చక్రపాణి, రామాంజనేయులు తో కలిసి మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ద్వారా ఖాతాలలో ఎక్కువగా డబ్బులు ఉండి గత కొన్ని సంవత్సరాలుగా ట్రాన్సాక్షన్ లు జరగని 10 ఇనాక్టివ్ బ్యాంక్ ఖాతాల వివరాలను సేకరించాడు. ఆ ఖాతాదారుల వివరాలు ఆధార్, పాన్, ఫోటో సంతకం వివరాలను సేకరించి, రేఖ ప్రింట్ ఇన్ఫో సైట్ ద్వారా నకిలీ ఆధార్, పాన్ కార్డులను తయారు చేశారు. బ్యాంక్ ఉద్యోగుల లాగిన్ లతో బ్యాంకు కంప్యూటర్ లోకి లాగిన్ అయి, ఖాతాలకు కొత్త మొబైల్ నంబర్ అప్డేట్ చేశారు. అనంతరం యోనో యాప్ ద్వారా కొత్త యూసర్ ఐడీ పాస్వర్డ్ ,పిన్ సృష్టించి చక్రపాణి కి పరిచయం ఉన్న బ్యాంకు రికవరి ఏజెంట్ కేతావత్ రాంలాల్, ఫోటో గ్రాఫర్ మారేపల్లి శివ ల ద్వారా వారికి పరిచయం ఉన్న వ్యక్తుల కు కమీషన్ అశ చూపి వారి అకౌంట్లలో యోనో యాప్ ద్వారా ఆ ఖాతాల నుండి నగదును ఇతర వ్యక్తుల ఖాతాలకు ఆన్‌లైన్ ద్వారా బదిలీ చేసేవారు. ఖాతాదారుడి పిర్యాదు తో మోసం వెలుగులోకి :హైదరాబాద్ కోటి ఎస్ బి ఐ బ్రాంచ్ లో పల్లటి నరేందర్ అనే వ్యక్తి కి చెందిన ఖాతా కు కేవైసి అప్డేట్ అయినట్లు ఇమెయిల్ ద్వారా అలర్ట్ మెసేజ్ వెళ్లింది. దీంతో నరేందర్ వెంటనే బ్యాంక్ ను సంప్రదించడంతో అసలు విషయం బయటపడింది. నరేందర్ పిర్యాదు తో విచారణ చేపట్టిన బ్యాంకు అదికారుల కు దేవరకొండ బ్రాంచి లో కేవైసి అప్డేట్ చేసినట్లు గుర్తించారు. అక్కడ మేనేజర్ ఇచ్చిన సమాచారం తో బ్రాంచ్ మేనేజర్ ఫణీంద్ర నీలకంఠ వెంకట రాఘవపూడి తమ శాఖ లో రూ. 2,65,55,268 నకిలీ లావాదేవీలు జరిగినట్లు పోలీసులకు ఫిర్యాదు చేసారు. బ్రాంచ్ మేనేజర్ ఫిర్యాదు తో కేసు నమోదు చేసి దేవరకొండ డీఎస్పీ ఎం.వి. శ్రీనివాస రావు పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసి, సి ఐ పి. వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది సమన్వయంతో సాంకేతిక శాస్త్రీయ ఆధారాలను సేకరించి, వివిధ ప్రాంతాల్లో దర్యాప్తు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ. 2,42,10,000 నగదు, 6 స్మార్ట్ మొబైల్ ఫోన్లు, 1 ల్యాప్‌టాప్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పి తెలిపారు. విచారణలో అక్రమంగా సంపాదించిన మొత్తాన్ని లెండల చక్రపాణి, పుట్ట వెంకట రామాంజనేయులు కి 45 శాతం, సహాయం చేసిన కేతావత్ రాంలాల్ , మారేపల్లి శివ లకు 10 శాతం వాటాలుగా పంచుకునే వారని చెప్పారు. నిందితులను అరెస్టు చేయటములో ప్రతిభ కనబరిచిన ఎస్ ఐ రాజు, కానిస్టేబుల్స్ యల్ . వీరబాబు, ఫయాజ్, చాంద్ పాషా,వి. సింహాద్రి, సోమ్లా లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# ప్రచారానికి తెర

>> సత్తచాటడానికి సిద్ధమైంది. తమిళనాడులో అధికార డిఎంకెపార్టీ మొత్తంగా 164 స్థానాల్లో పోటీ చేస్తోంది. ఇందులో భాగంగా కొలత్తూరు నుంచి ముఖ్యమంత్రి స్టాలిన్ బరిలో ఉన్నారు. డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ (చెపాక్‌తిరువల్లికేణి), సెంథిల్ బాలాజీ (కోయంబత్తూరు సౌత్) సహ ఇతర మంత్రులు పోటీ చేస్తున్నారు. ఎన్డీఏ కూటమి నుంచి అన్నాడీఎంకే అగ్రనేత ఎడప్పాడి కె. పళనిస్వామి (ఎడప్పాడి), బీజేపీ నేతలు ఎల్.మురుగన్, తమిళసై సౌందరరాజన్ బరిలో ఉన్నారు. విజయ్ నేతృత్వంలోనిటివికె మొత్తం 234 స్థానాల్లో పోటీ చేస్తుండగా, పెరంబూర్, తిరుచ్చి తూర్పు నుంచి విజయ్ పోటీ చేస్తున్నారు. బెంగాల్ శాసనసభ ఎన్నికల తొలి విడత పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మొత్తం 152 అసెంబ్లీ నియోజకవర్గాల్లో హోరాహోరీగా సాగిన ఎన్నికల ప్రచారం ముగిసింది. ఈ నెల 23న రాష్ట్రవ్యాప్తంగా ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. మొత్తం 1,478 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. 16 జిల్లాల్లో పోలింగ్ జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6.82 కోట్ల మంది ఓటర్లు ఉండగా మొదటి విడత ఎన్నికల్లో సుమారు 3.5 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 40 వేలకుపైగా పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. దాదాపు 10 వేల 361 పోలింగ్ కేంద్రాలను పూర్తిగా మహిళా సిబ్బందితోనే నిర్వహించనున్నారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు సుమారు 2.5 లక్షల మంది సాయుధ సిబ్బందిని ఎన్నికల సంఘం మోహరించింది. 8 వేల కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలను అత్యంత సమస్యాత్మకమైనవిగా గుర్తించారు. మాల్దా, ముర్షిదాబాద్, ఉత్తర దినాజ్‌పూర్ జిల్లాల్లో గట్టి నిఘా ఏర్పాటు చేశారు. ఈసారి ఎన్నికల ప్రచారంలో ఎస్ఐఆర్ అంశం తీవ్ర వివాదస్పదమైంది. ఒక్క ముర్షిదాబాద్‌లోనే 7.4 లక్షల మంది ఓటర్ల పేర్లు తొలగించడం రాజకీయ దుమారం రేపింది. బెంగాల్‌లో మిగిలిన 142 అసెంబ్లీ స్థానాలకు ఈ నెల 29న పోలింగ్ జరగనుంది. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి. వీటితో పాటు ఇటీవల జరిగిన కేరళ, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రానున్నాయి. బెంగాల్‌లో టీఎంసీ, బీజేపీ, కాంగ్రెస్, సీపీఐ(ఎం) బరిలో ఉండగా, తీవ్ర పోటీ మాత్రం టీఎంసీ బీజేపీ మధ్య నెలకొంది. భవానీపూర్ నియోజకవర్గం పైనే అందరి దృష్టి నెలకొంది. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, ప్రతిపక్ష బీజేపీ నేత సువేందు అధికారి మధ్య హోరాహోరీ పోరు జరగడం ఖాయంగా కనిపిస్తోంది. 2021లో జరిగిన ఎన్నికల్లో బీజేపీకి 77 సీట్లు రాగా, మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) 213 సీట్లతో భారీ విజయాన్ని సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. బెంగాల్ మొదటి దశలోని కీలక అభ్యర్థుల్లో బీజేపీ, టీఎంసీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ప్రముఖులు ఉన్నారు. కూచ్ బెహార్, డార్జిలింగ్, సిలిగుడి, అసన్‌సోల్, బెర్హంపూర్, కోల్‌కతా కీలకమైన స్థానాలలో వీరు బరిలో ఉన్నారు. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, ప్రతిపక్ష బీజేపీ నేత సువేందు అధికారి మధ్య హోరాహోరీ పోరు జరగడం ఖాయంగా కనిపిస్తోంది. తొలి విడత లో బీజేపీ నుంచి దిలీప్ ఘోష్, స్వపన్ దాస్‌గుప్తా అటు టీఎంసీ నుంచి జగదీష్ చంద్ర బసునియా, సూర్యకాంత డోలుయ్, సత్యజిత్ బర్మన్ పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ మొత్తం 284 మంది అభ్యర్థులను ప్రకటించగా తొలి విడతలో అధీర్ రంజన్ చౌదరి, మోసమ్ నూర్, మాధవ్ రాయ్ వంటి అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

# తెలంగాణ ఆర్టీసిలో మోగిన సమ్మె సైరన్
## చర్చలు విఫలం.. అర్ధరాత్రి నుంచే ప్రారంభం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్21:** తెలంగాణలో ఆర్టీసి సమ్మె బాట పట్టనుంది. మంగళ వారం సాయంత్రం ప్రభుత్వంతో టీజీఎస్ ఆర్టీసీ జేఏసీ చర్చలు జరిపింది. సచివాలయంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐఏఎస్ అధికారుల కమిటీతో దాదాపు 4గంటలకుపైగా ఆర్టీసీ సంఘాలు చర్చలు జరిపాయి. అయితే, ప్రభుత్వానికి 4 వారాల సమయం ఇవ్వాలని అధికారుల కమిటీ కోరింది. సమ్మెను విరమించుకోవాలని విజ్ఞప్తి చేసింది. కమిటీ ప్రతిపాదనను ఆర్టీసీ జేఏసీ అంగీకరించలేదు. ఈ చర్చలు విఫలం కావడంతో అర్ధరాత్రి నుంచే టీజీఎస్ ఆర్టీసి సమ్మెకు వెళ్లింది.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

Short Tender Notice No: 07/2026-27/GYMC/SE (West)/EE-West/GVMC/DB. Dt. 20-04-2026 (Item-01 to 05)

| | | |
|---|---|---|
| 01. | No. of Works | : 05 Nos (Five) |
| 02. | Value of works (ECV) | : Rs. 5,94,00,991/- |
| 03. | Down loading Starting Date | : 20-04-2026 @ 10.00 PM |
| 04. | Date of opening Tenders | : 28-04-2026 @ 02.30 PM |

Further details at http://www.apeprocurement.gov.in
O/o the Superintending Engineer-West, GVMC — Sd/- Commissioner, GVMC

AU SMALL FINANCE BANK
నమోదిత కార్యాలయం: 19-A ధులేశ్వర్ గార్డెన్, జైపూర్, రాజస్థాన్, ఇండియా, 302001. www.au.bank.in

బంగారంపై రుణం-"ఏది ఎక్కడ ఎలా ఉన్నవీ అక్కడ అలా" ప్రాతిపదికపై వేలం ప్రకటన

AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంక్") నుండి బంగారంపై రుణ సౌకర్యాలు పొందిన ... 22 మే 2026న ఉ.11.00 మ.3.00 (సమయం) మధ్య ...

భౌతిక వేలం - శాఖ వివరాలు

యెమ్మిగనూరు -L25660001117689 ; చీరాల -L25660000979853 L25660001635644 L25660001526139 L25660001117269 L25660000983085 L25660001023325 L25660001721082 L25660001041281 L25660001294634 L25660000979563 ; నందిగామ -L25660001018675 ; అనకాపల్లి -L25660000950957 అనంతపూర్ L25660001115273 రేపల్లె -L25660002083594 పెద్దాపురం L25660001092424 మదనపల్లి CTM రోడ్ -L25660001112558 ; కోవూరు L25660002157305 L25660001988928 ; జంగారెడ్డిగూడెం -L25660002018708 L25660002158374 L25660002017870 L25660002146356 ; తాడిపత్రి -L25660001133878 - L25660001106260 ; అద్దంకి -L25660001150795 ; గుంటూరు -L25660002053151 L25660002034057 ; విజయనగరం -L25660002107081 L25660001717310 ; తుని - L25660001092034 L25660000990591 ; కనిగిరి -L25660001127630 ; చిత్తూరు CB రోడ్ -L25660001052020 ; పీలేరు -L25660001435650 L25660000159176 ; నరసరావుపేట - L25660001028496 ; ఆత్మకూర్ -L25660000963643 ; నాయుడుపేట - L25660001071444 -L25660000078488 ; గిద్దలూరు -L25660000544212 ; కళ్యాణదుర్గ్ L25660001169120 ; బద్వేల్ -L25660001031370 ; ఆళ్లగడ్డ -L25660001078791

గమనిక: 1. ఒకవేళ భౌతికంగా వేలం విఫలమైతే వెబ్‌లింక్ - https://gold.samil.in ఉపయోగించటం ద్వారా ఇ-వేలం నిర్వహించవచ్చును.
2. ఒకవేళ ప్రతిపాదించబడిన వేలం విఫలమైతే తర్వాతి వేలం కొరకు ఈ నోటీసును ముందస్తు-ప్రకటనగా దయచేసి పరిగణించవలెను.
3. వేలం యొక్క ప్రారంభానికి ముందు అందుబాటులో ఏర్పాటు చేసిన బిడ్ ఫారమ్‌లోని రూఢీ అయిన నియమాలు మరియు నిబంధనలకు లోబడి వేలం ఉంటుంది.

సం/- మేనేజర్
AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

22-4Pg5.qxdo/p:22-4Pg5.qxd 1/1/02 6:53 AM Page 1



# ప్రధాని మోడీపై ప్రివిలేజ్ మోషన్

- దాఖలు చేసిన కాంగ్రెస్ ఎంపి కెసి వేణుగోపాల్
- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు నోటీసులు అందజేత



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** ప్రధానమంత్రి నరేంద్రమోడీపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్ ప్రివిలేజ్ మోషన్ దాఖలు చేశారు. ప్రధానమంత్రి జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో ప్రతిపక్ష ఎంపీల ఓట్లను, ఉద్దేశాలను ప్రశ్నించారని, ఇది పార్లమెంటరీ నిబంధనలను ఉల్లంఘించడమేనని పేర్కొంటూ ఈ మేరకు మంగళవారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ప్రివిలేజ్ నోటీసును సమర్పించారు. అలాగే ఓం బిర్లాకు లేఖ రాశారు. ఏప్రిల్ 18న ప్రధానమంత్రి టెలివిజన్‌లో జాతిని ఉద్దేశించి ప్రసంగించారని వేణుగోపాల్ తన లేఖలో పేర్కొన్నారు. తన దాదాపు 29 నిమిషాల ప్రసంగంలో, మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రతిపక్ష పార్టీలు అడ్డుకుంటున్నాయని ఆయన ఆరోపించారు. ఆయన ఎంపీల ఓటింగ్ సరళిని కూడా ప్రశ్నించారు. వారి నిర్ణయాల వెనుక ఉన్న ఉద్దేశ్యాలపై వ్యాఖ్యానించారు. వేణుగోపాల్ రూల్ 222 కింద ఈ నోటీసును దాఖలు చేశారు. ఈ విషయాన్ని లోక్‌సభ ప్రివిలేజెస్ కమిటీకి నివేదించాలని, ప్రధానమంత్రిపై చర్యలు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. స్పీకర్‌కు రాసిన లేఖలోని నాలుగు కీలకాంశాలను కెసి వేణుగోపాల్ లేవనెత్తారు. 1. ఇలాంటి ప్రకటనలు ఎన్నికైన ఎంపీల స్వాతంత్రం, సమగ్రతపై ప్రశ్నలను లేవనెత్తుతాయి, పార్లమెంట్ గౌరవం, అధికారాన్ని బలహీనపరుస్తాయి. 2. రాజ్యాంగం ఎంపీలకు స్వతంత్రంగా వ్యవహరించే హక్కును ఇస్తుంది. ప్రధానమంత్రితో సహా ఎవరూ వారి ఓటును లేదా ప్రవర్తనను ప్రశ్నించలేరు. 3.పార్లమెంటులో ఒక ఎంపీ ఒక నిర్దిష్ట పద్ధతిలో ఎందుకు మాట్లాడారో లేదా ఓటు వేశారో వివరించడం తప్పు. ఇది సభ హక్కులను తీవ్రంగా ఉల్లంఘించడం, ధిక్కరించడం. 4.ఈ బిల్లును మహిళా రిజర్వేషన్ పేరుతో ప్రవేశపెట్టారు, కానీ ఇది డీలిమిటేషన్‌కు సంబంధించిన నిబంధనలను కూడా మార్చడానికి ప్రయత్నించింది. ఈ కారణంగా ప్రతిపక్షం దీనిని వ్యతిరేకించింది.

# మోడీ ఉగ్రవాది.. కాదు, అలా అనలేదు!



చెన్నైలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ చీఫ్ ఖర్గే - బిజెపి 'విస్తరణ కార్యాలయం' లా ఉన్నదని ఆరోపణ - అన్నా డిఎంకెతో బిజెపి పొత్తుపై విమర్శలు

**చెన్నై, ఏప్రిల్ 21:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎఐఎడిఎంకె- బిజెపి కూటమిని విమర్శిస్తూ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై 'ఉగ్రవాది' వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీంతో రాజకీయ దుమారం చెలరేగింది. చెన్నైలో మంగళవారం ఉదయం విలేకరుల సమావేశంలో ఖర్గే మాట్లాడుతూ, బిజెపితో పొత్తు పెట్టుకోవాలన్న ఎఐఎడిఎంకె నిర్ణయాన్ని ఖర్గే తీవ్రంగా తప్పుపట్టారు. అన్నాదురై ఫొటోతో ఓట్లు అడిగే ఎఐడిఎంకె వాళ్లు మోడీతో చేతులు ఎలా కలిపారు? మోడీ ఒక టెర్రరిస్ట్. ఇడి, ఐటి, సిబిఐ వంటి సంస్థలను మోడీ తన చెప్పుచేతల్లో ఉంచుకున్నారు. డీలిమిటేషన్ బిల్లును కూడా ప్రధాని తన ఖాతాలో వేసుకోవాలనుకున్నారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించడం లేదని, అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ (బిజెపి)కి ఒక "విస్తరణ కార్యాలయం"లా ప్రవర్తిస్తోందని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో ప్రధానమంత్రి ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తీవ్రంగా ఉల్లంఘిస్తున్నారని ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు ఎన్నికల ప్రక్రియలోని నిష్పక్షపాతాన్ని దెబ్బతీస్తాయని, ఎన్నికల నిబంధనలను మరింత కఠినంగా అమలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళా రిజర్వేషన్ల అంశంపై, కాంగ్రెస్ ఈ చట్టానికి స్థిరంగా మద్దతు ఇస్తోందని ఆయన పునరుద్ఘాటించారు. అయితే, ఈ బిల్లును నియోజకవర్గాల పునర్విభజనతో ముడిపెట్టడానికి కేంద్రం ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. "కాంగ్రెస్ గతంలో మహిళా రిజర్వే షన్ల బిల్లును ఆమోదించి, మొత్తం 543 లోక్‌సభ స్థానాల్లో దీనిని అమలు చేయాలని డిమాండ్ చేసింది. మేము వ్యతిరేకించింది బిల్లును కాదు, దానితో పాటు నియోజకవర్గాల పునర్విభజనను తీసుకురావాలనే ప్రయత్నాన్ని మాత్రమే" అని ఆయన అన్నారు. ఈ బిల్లుపై ప్రతిపక్షాల వైఖరి గురించి బిజెపి నేతృత్వంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీఏ) తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తోందని ఆయన ఆరోపించారు. చట్టానికి మద్దతు కూడగట్టేందుకు, పార్లమెంట్ సభ్యులను ప్రలోభపెట్టి ప్రభావితం చేసే ప్రయత్నాలు జరిగాయని ఖర్గే ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాల కోసం కేంద్రం "డబ్బు బలం, కండబలం, దర్యాప్తు సంస్థలను వాడుకుంటోంది" అని కాంగ్రెస్ అధినేత ఆరోపించారు. ఇలాంటి పద్ధతుల లక్ష ్యం ప్రతిపక్ష పార్టీలను బలహీనపరచి, అధికారాన్ని పటిష్టం చేసుకోవడమేనని ఆయన స్పష్టం చేశారు. గత కొన్నేళ్లుగా ప్రజలకు మేలు చేయ డంలో విఫలమయ్యారని ఆరోపిస్తూ, ఖర్గే ప్రధానమంత్రి పదవీకాల పనితీరును కూడా విమర్శించారు. సామాజిక న్యాయం, లౌకికవాదం, రాష్ట్ర హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్-డిఎంకె కూటమి కట్టుబడి ఉందని, తమిళనాడు ఓటర్లు ఆ కూటమికి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. రాహుల్ గాంధీ ఈ విలువలకు ప్రతినిధి అని కూడా ఆయన పేర్కొన్నారు. ఖర్గే వ్యాఖ్యలను బిజెపి తీవ్రంగా ఖండించింది. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రధానమంత్రిని, దేశ ప్రజలను అవమానించేలా ఉన్న ఈ ప్రకటనను కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ "సిగ్గుచేటు" అని అభివర్ణించి, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అర్థవంతమైన చర్చలో పాల్గొనకుండా వ్యక్తిగత దూషణలకు పాల్పడటం ద్వారా కాంగ్రెస్ రాజకీయ చర్చల స్థాయిని దిగజార్చుతోందని ఆరోపిస్తూ, బిజెపి ఐటి సెల్ అధిపతి అమిత్ మాల్వీయా కూడా కాంగ్రెస్‌ను విమర్శించారు. ఖర్గే వ్యాఖ్యలపై రాజకీయ దుమారం చెలరేగింది. బిజెపి నాయకుల నుంచి వెంటనే తీవ్ర ప్రతిస్పందనలు వచ్చాయి. వ్యతిరేకతను ఎదుర్కొన్న ఖర్గే, ప్రధానమంత్రి రాజకీయ ప్రత్యర్థులను "బెదిరిస్తున్నారని" లేదా "భయపెడుతున్నారని" సూచించే ఉద్దేశంతో తాను ఆ వ్యాఖ్యలు చేశానని తర్వాత స్పష్టం చేశారు. అన్నాదురై ఫొటోతో ఓట్లు అడిగే ఎఐడిఎంకె వాళ్లు మోడీతో చేతులు ఎలా కలిపారు? మోడీ ఒక టెర్రరిస్ట్. ఇడి, ఐటి, సిబిఐ వంటి సంస్థలను మోడీ తన చెప్పుచేతల్లో ఉంచుకున్నారు.

డీలిమిటేషన్ బిల్లును కూడా ప్రధాని తన ఖాతాలో వేసుకోవాలనుకున్నారు. అందుకే నేను ఆయనను టెర్రరిస్ట్ అని అన్నాను. ఆయన పార్టీకి న్యాయం, సమానత్వంపై నమ్మకం లేదు. అలాంటి పార్టీతో ఎఐడిఎంకె పొత్తు పెట్టుకుంది. అంటే.. వీరంతా కలిసి ప్రజాస్వామ్యాన్ని బలహీనం చేస్తున్నారు.

## ఆరునెలల్లోగా గూర్ఖా సమస్యను పరిష్కరిస్తాం..

### తప్పుడు కేసులన్నీ ఎత్తివేస్తాం..

### బెంగాల్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా

**డార్జిలింగ్, ఏప్రిల్ 21:** పశ్చిమబెంగాల్‌లో ప్రభుత్వాన్ని బీజేపీ ఏర్పాటు చేయనుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. ముఖ్యమంత్రి మమతాబెనర్జీకి ఉద్వాసన చెప్పే సమయం ఆసన్నమైందని చెప్పారు. కుర్సెయోంగ్‌లో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ, డార్జిలింగ్‌లో గూర్ఖా కమ్యూనిటీ చిరకాల సమస్యలకు సత్వర పరిష్కారం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన 6 నెలల్లోనే గూర్ఖాల సమస్యలకు సంతృప్తికరమైన పరిష్కారాన్ని అందిస్తాం. గత టీఎంసీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు గూర్ఖాల ఆందోళనలను పట్టించుకోవడంలో విఫలమయ్యాయని అమిత్‌షా అన్నారు. గూర్ఖాల చరిత్రను అణిచివేసేందుకు మమతా దీదీ ప్రయత్నించారని, గూర్ఖాలకు జరుగుతున్న అన్యాయాలకు ముగింపు పలికే సమయం వచ్చిందని అన్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు, టీఎంసీ మన కొండప్రాంతాలను రక్తంతో పెయింట్ వేశారని, గూర్ఖాలకు జరిగిన అన్యాయాలకు నరేంద్ర మోడీ నాయకత్వంలో తెరపడుతుందని చెప్పారు. గూర్ఖా సోదరులపై వందలాది తప్పుడు కేసులు పెట్టారు. వాటన్నింటినీ జూలై 31వ తేదీలోగా ఉపసంహరిస్తాం. గూర్ఖా ఉద్యమాన్ని వాళ్ల అణిచివేశారు. మేము ఆ కేసులన్నీ ఉపసంహరిస్తాం. ఇక నిరసనలకు తావులేని విధంగా సమస్యలను పరిష్కరిస్తామని అమిత్‌షా భరోసా ఇచ్చారు. సందేశ్‌ఖాలీ వంటి ఘటనలను అమిత్‌షా ప్రస్తావిస్తూ, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో మహిళలపై నేరాలు పెరిగాయని, బీజేపీ అధికారంలోకి రాగానే ఆ నేరాలకు బాధ్యులైన వారందరినీ జైళ్లకు పంపిస్తామని అమిత్‌షా చెప్పారు. కుర్సెయోంగ్, కుల్తి, సల్బోని, ఛాందిపూరూర్ తదితర కీలక ప్రాంతాల్లో అమిత్‌షా మంగళవారంనాడు సుడిగాలి ప్రచారం సాగించారు.కంద్ర మంత్రి అమిత్ షా తన ప్రసంగంలో ఎక్కడా నేరుగా గోర్ఖాల్యాండ్ కానీ ప్రత్యేక రాష్ట్రం గురించి కానీ ప్రస్తావించలేదు. కానీ డార్జిలింగ్ లోక్‌సభ స్థానం ప్రస్తుతం బీజేపీ ఆధీనంలో ఉన్నది. 2009 నుంచి అక్కడ ఆ పార్టీయే గెలుస్తోంది.

## మహిళా కోటాపై ఇదీ మా నిబద్ధత



- ప్రధాని మోడీకి 2017లో సోనియా లేఖ
- 2018 జులై 16న రాహుల్‌గాంధీ మరో లేఖ
- తక్షణమే మహిళా బిల్లు ఆమోదించాలని విజ్ఞప్తి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** మహిళా కోటాను అమలు చేయాలన్న తమ పదేపదే డిమాండ్లపై నరేంద్ర మోడీ ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని కాంగ్రెస్ మంగళవారం ఆరోపించింది. డీలిమిటేషన్ నిబంధనను చేర్చి ఈ అంశాన్ని ఆలస్యం చేసేందుకు ఇటీవల ప్రయత్నించినప్పటి వరకు, ఈ విషయంపై పార్టీ సీనియర్ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ రాసిన లేఖలను ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించింది. 2017 సెప్టెంబర్ 20న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి సోనియా గాంధీ రాసిన లేఖ కాపీని పంపిణీ చేస్తూ, కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ జనరల్ సెక్రటరీ జైరామ్ రమేష్ ఇలా అన్నారు. "2017లో, అప్పటి కాంగ్రెస్ అధ్యక్షురాలి హోదాలో సోనియా గాంధీ మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం ప్రధాని నరేంద్ర మోడీకి కూడా లేఖ రాశారు. "కాంగ్రెస్ పార్టీ వైఖరి దృఢంగా, మార్పులేనిదిగా ఉంది. ఈ డిమాండ్‌పై నిద్రపోయినది మోడీ ప్రభుత్వమే, ఆ తర్వాత నియోజకవర్గాల పునర్విభజనకు ముడిపెట్టి దానిని ఆలస్యం చేయడానికి ప్రయత్నించింది" అని ఆయన అన్నారు. లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ల సవరణ బిల్లు ఓటమికి కాంగ్రెస్‌ను నిందించే ప్రయత్నాలను తిప్పికొట్టే క్రమంలో, అప్పటి పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ కూడా 2018 జులై 16న ఈ విషయంపై ప్రధానికి లేఖ రాశారని రమేష్ 'ఎక్స్'లో తెలిపారు. ఆ లేఖలో రాహుల్ గాంధీ ఇలా రాశారు. "రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందేలా మీ మద్దతు కోరుతూ ఈ లేఖ రాస్తున్నాను. మీ అనేక బహిరంగ సభల్లో మహిళా సాధికారత పట్ల, వారిని ప్రజా జీవితంలో మరింత అర్థవంతంగా భాగస్వాములను చేయడం పట్ల మీకున్న అభిరుచి గురించి మాట్లాడారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదానికి మీ బేషరతు మద్దతును అందించడం కంటే మహిళల అభ్యున్నతి పట్ల మీ నిబద్ధతను ప్రదర్శించడానికి ఇంతకంటే మంచి మార్గం ఏముంటుంది?" అని ఆయన రాశారు. "ప్రజలలో అవగాహన కల్పించి, వారి మద్దతు కూడగట్టేందుకు, కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లుకు మద్దతుగా 32 లక్షలకు పైగా భారతీయ మహిళల సంతకాలను సేకరించింది. ఈ సంతకాలను మీకు అప్పగిస్తూ, మహిళా రిజర్వేషన్ల బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందేలా మీ మద్దతును వినయపూర్వకంగా కోరుతున్నాము. తద్వారా మహిళలు 2019 సార్వత్రిక ఎన్నికలలో,

అలాగే ఈ ఏడాది చివర్లో జరిగే రాష్ట్ర ఎన్నికలలో మరింత అర్థవంతంగా పాల్గొనగలరు" అని ఆయన అన్నారు. "ఎనిమిదేళ్ల తర్వాత కూడా, డీలిమిటేషన్‌కు ముడిపెట్టి రిజర్వేషన్ల అమలును ఆలస్యం చేయాలని చూస్తున్న ప్రధానమంత్రి, ఈ డిమాండ్‌పై ఇంకా చర్యలు తీసుకోలేదు" అని రమేష్ అన్నారు.

## మణిపూర్ మళ్లీ హింసాత్మకం.. భారీ ఎత్తున నిరసన ర్యాలీలు



**ఇంఫాల్, ఏప్రిల్ 21:** మణిపూర్‌లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల జరిగిన వేర్వేరు హత్యలకు నిరసనగా రెండు ప్రధాన సంఘాలు పిలుపునిచ్చిన బంద్‌లతో రాష్ట్రంలోని లోయ, కొండ ప్రాంతాల్లో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. విద్యాసంస్థలు, మార్కెట్లు, ప్రజా రవాణా సేవలు నిలిచిపోయాయి. ఇంఫాల్ లోయలోని పలు ప్రాంతాల్లో నిరసనకారులు ధర్నాలు నిర్వహించారు. బిష్ణుపూర్ జిల్లాలో ఏప్రిల్ 7న జరిగిన బాంబు పేలుడు ఘటనలో నిద్రలో వున్న ఐదేళ్ల బాలుడు, ఆరు నెలల చిన్నారి ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు నిరసనగా మహిళా సంఘం మైరా పైబీలు ఐదు రోజుల ఆందోళనకు పిలుపునిచ్చింది. ఈ నిరసనల సందర్భంగా సీఆర్పీఎఫ్ క్యాంపుపై కొందరు దాడి చేయగా, భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో ముగ్గురు పౌరులు మరణించారు. మరోవైపు, ఈనెల 18న ఉఖ్రుల్ జిల్లాలో పౌరుల కాన్వాయ్‌పై మిలిటెంట్లు జరిపిన దాడిలో మాజీ సైనికోద్యోగి సహా ఇద్దరు మృతి చెందారు. దీనికి నిరసనగా యునైటెడ్ నాగ కౌన్సిల్ కొండ ప్రాంతాల్లో మూడు రోజుల సంపూర్ణ బంద్‌ను ప్రారంభించింది. ఈ రెండు ఘటనలతో రాష్ట్రంలో తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ హింసాత్మక ఘటనలపై న్యాయవాదులు కూడా నిరసన తెలిపారు. బాధ్యులను పట్టుకోవడానికి కూంబింగ్ ఆపరేషన్లు ముమ్మరం చేయాలని, కాల్పుల ఘటనపై న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ రెండు కేసులను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ)కు అప్పగించింది. శాంతిభద్రతల పునరుద్ధరణలో కేంద్రం విఫలమైందని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. తక్షణమే చర్యలు చేపట్టి, బాధితులకు ఆర్థిక ప్యాకేజీ ప్రకటించాలని డిమాండ్ చేసింది.

## ఈశాన్యరాష్ట్రాలను వణికించిన భూకంపం



**ఇంఫాల్, ఏప్రిల్ 21:** ఈశాన్య రాష్ట్రాలను మంగళవారం 5.2 తీవ్రతతో సంభవించిన భూకంపం వణికించింది. మంగళవారం ఉదయం మణిపూర్ కేంద్రంగా భూకంపం సంభవించింది. ఆ భూకంపం ప్రభావంతో మణిపూర్‌తోపాటు నాగాలాండ్, అస్సాం , మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్‌రాష్ట్రాల్లోనూ భూమి కంపించింది. తెల్లవారుజామున ప్రజలంతా నిద్రలో ఉండగా ఈ ఘటన జరగడంతో జనం భయాందోళనలకు గురై ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ (ఎన్‌సీఎస్) వెల్లడించిన వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం 5:59 గంటలకు ఈ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దాని తీవ్రత 5.2గా నమోదైంది. భూకంప కేంద్రం మణిపూర్‌లోని కామ్‌జాంగ్ జిల్లాలో భూమికి 62 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు.

## ఉదయనిధి స్టాలిన్ అఫిడవిట్‌పై ఐటిశాఖ అభ్యంతరం!



**చెన్నై, ఏప్రిల్ 21:** డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ ఎన్నికల అఫిడవిట్‌పై ఆదాయపన్ను శాఖ ఆరోపణలు చేసింది. రెడ్ జెయింట్ మూవీస్‌లో 7.36 కోట్లు పెట్టుబడి పెట్టినట్లు 2021 ఎన్నికల అఫిడవిట్‌లో ఉదయనిధి స్టాలిన్ పేర్కొన్నారని, కానీ 2026 ఎన్నికల అఫిడవిట్‌లో ఆ అంశాన్ని ప్రస్తావించలేదని మద్రాసు హైకోర్టుకు ఆదాయపన్ను శాఖ తెలిపింది. అయితే ఆ కంపెనీలో ఉదయనిధి స్టాలిన్ భార్య పేరుపై సుమారు 2.63 కోట్లు పెట్టుబడి పెట్టినట్లు తాజా ఎన్నికల అఫిడవిట్‌లో ఉన్నట్లు ఆదాయపన్ను శాఖ వెల్లడించింది. కానీ ఈ అంశాన్ని గత అఫిడవిట్‌లో ప్రస్తావించలేదని ఇన్‌కం ట్యాక్స్ చెప్పింది. ఎన్నికల అఫిడవిట్లు, ఆదాయ రికార్డుల్లో చాలా తేడా ఉన్నట్లు కౌంటర్ అఫిడవిట్ దాఖలైన కేసులో ఆదాయపన్ను శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. బ్యాంకు రుణాల అంశంలోనూ తేడా ఉన్నట్లు ఐటీశాఖ పేర్కొన్నది. బ్యాంకుల నుంచి 10 కోట్ల రుణం తీసుకున్నట్లు 2026 అఫిడవిట్‌లో ఉందని, కానీ 2021 అఫిడవిట్‌లో 11.06 కోట్ల రుణం తీసుకున్నట్లు ఉందని ఐటీశాఖ పేర్కొన్నది. కానీ కంపెనీ రికార్డుల ప్రకారం మాత్రం సుమారు 18 కోట్లు రుణం తీసుకున్నట్లు తెలుస్తోంది. గణాంకాల అంశంలో గందరగోళం ఉందని, ట్యాక్స్ రిటర్న్లను ఐటీఆర్2 ఫార్మాట్ కింద మళ్లీ ఫైల్ చేయాలని ఆదాయపన్నుశాఖ చెప్పింది.

## మంటల్లో పశ్చిమాసియా

### ఇరాన్ చమురు గమ్యస్థానం అమెరికానే: ట్రంప్

**వాషింగ్టన్, ఏప్రిల్ 21:** అమెరికా-ఇరాన్ మధ్య రెండో విడత చర్చలపై సందిగ్ధత కొనసాగుతోంది. ఈ క్రమంలో ఇరాన్ చమురుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా ఆసక్తికర పోస్టు పెట్టారు. ఆ దేశానికి చెందిన వందలాది చమురు నౌకలు అమెరికా వైపు వస్తున్నట్లు తెలిపారు. 'తమ చమురును అమెరికా తీసుకోవడానికి వీలుగా ఇరాన్ నాయకత్వమే నౌకలపై ఒత్తిడి తెచ్చింది. ఈ నౌకల గమ్యస్థానం టెక్సాస్, లూసియానా, అలాస్కా అయ్యే అవకాశం ఉంది' అని ట్రంప్ రాసుకొచ్చారు. అయితే, దీనికి సంబంధించిన పూర్తి వివరాలను ఆయన వెల్లడించలేదు. ఇరాన్‌తో యుద్ధంలో అమెరికా గెలవనుందని ట్రంప్ పేర్కొన్నారు. అదే సమయంలో యుద్ధంపై తప్పుడు కథనాలు రాస్తోన్న అమెరికాకు చెందిన కొన్ని వార్తా సంస్థలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికా సైనిక కార్యకలాపాలు చాలా బాగా సాగుతున్నాయంటూ ట్రూత్ సోషల్‌లో ఓ పోస్టు పెట్టారు. యుఎస్ దళాల పనితీరును అధ్యక్షుడు ప్రశంసించారు. ఒప్పందం కుదిరే వరకు ఇరాన్ నౌకల రాకపోకలపై దిగ్బంధనం కొనసాగుతోందని ఉద్ఘాటించారు. దిగ్బంధనంతో ఆ దేశానికి రోజుకు 500 మిలియన్ డాలర్లు నష్టమన్నారు. ఇదిలా ఉండగా.. పాకిస్థాన్ వేదికగా తమతో చర్చలకు ఇరాన్ వస్తుందని ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకవేళ చర్చలకు రాకపోతే వారు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఓ ఇంటర్వ్యూలో హెచ్చరికలు చేశారు.

### హార్ముజ్‌లో రవాణా పునరుద్ధరించండి : జిన్‌పింగ్



**బీజింగ్, ఏప్రిల్ 21:** ప్రస్తుతం హార్ముజ్ జలసంధి విషయంలో తీవ్ర ప్రతిష్టంభన నడుస్తోంది. అమెరికా, ఇరాన్ రెండు దేశాలు పట్టువదలకుండా భీష్మించుకొని కూర్చోవడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఎట్టకేలకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ స్పందించారు. హార్ముజ్ జలసంధిలో రవాణాను పునరుద్ధరించాలని ఇరు దేశాలు యుద్ధాన్ని వీడి శాంతి బాట పట్టాలని హితవు పలికారు. ప్రస్తుతం యుద్ధం విషయంలో చైనాపై అమెరికా అనుమానం వ్యక్తం చేస్తోంది. యుఎస్ నిఘా ఏజెన్సీలు ఇరాన్‌కు చైనా ఆయుధాల తరలిస్తోందని సమాచారం అందించాయి. వాటిలోనూ మ్యాన్‌పాడ్ (భుజంపై మోసుకెళ్లగలిగే ఆయుధాలు) తరలింపు చేపడుతోందని, వీటితోనే అమెరికా క్షిపణులపై ఇరాన్ దాడి చేయగలిగిందని పేర్కొన్నాయి. అయితే దీనిని చైనా ఖండించింది. ఇదిలా ఉండగా ప్రస్తుతం ఆ దేశ అధ్యక్షుడు జిన్‌పింగ్ తొలిసారిగా హార్ముజ్ విషయంలో స్పందించారు. ఈ మేరకు సౌదీ యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఇరు దేశాలు శాంతి కోసం వివాదాలను, రాజకీయ, దౌత్యమార్గాల్లో పరిష్కరించుకోవాలని, తక్షణమే సమగ్ర కాల్పుల విరమణ జరగాలని జిన్‌పింగ్ కోరినట్లు బీజింగ్ కథనాలు వెల్లడించాయి. హార్ముజ్ జలసంధి తెరిచి ఉండటం అంతర్జాతీయ సమాజంతోపాటు ఎంతో ప్రయోజనకరమని కోరినట్లు తెలుస్తోంది.

### ఇరాన్ నౌకలో క్షిపణి రసాయనాలున్నాయ్..

### అమెరికా రిపబ్లికన్ లీడర్ నిక్కీ హేలీ



**వాషింగ్టన్, ఏప్రిల్ 21:** అమెరికా, ఇరాన్ మధ్య మరోసారి ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరాయి. హార్మ్యూజ్ జలసంధిలో అమెరికా విధించిన దిగ్బంధనాన్ని ఉల్లంఘించి ప్రయాణిస్తున్న ఇరాన్ నౌకను అమెరికా నౌకాదళం స్వాధీనం చేసుకుంది. చైనా నుంచి వస్తున్న ఈ నౌకలో క్షిపణుల కోసం ఉద్దేశించిన రసాయన సామగ్రి ఉందని రిపబ్లికన్ పార్టీ నేత, భారత సంతతికి చెందిన నిక్కీ హేలీ సంచలన ఆరోపణలు చేశారు. ఈ వారాంతంలో హార్మ్యూజ్ జలసంధిలో అమెరికా పట్టుకున్న నౌక, చైనా నుంచి ఇరాన్‌కు వెళ్తోంది. ఇందులో క్షిపణుల కోసం రసాయన సామగ్రి ఉంది. ఆగమని పదేపదే హెచ్చరించినా అది ఆగలేదని నిక్కీ హేలీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇరాన్ పాలనకు చైనా మద్దతిస్తోందన్న వాస్తవాన్ని ఇకపై విస్మరించలేమని ఆమె వ్యాఖ్యానించారు. అమెరికా దళాలు టౌస్కా అనే ఇరాన్ జెండా ఉన్న కంటైనర్ షిప్‌ను గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో ఇరాన్‌కు చెందిన చాబహార్ పోర్ట్ సమీపంలో అదుపులోకి తీసుకున్నాయి. ఈ నౌక ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ షిప్పింగ్ లైన్స్ (ఐఆర్ఐఎస్ఎల్) సమూహానికి చెందింది. అమెరికా చర్యను ఖిసాయుధ దోపిడీఖిగా ఇరాన్ అభివర్ణించింది. దిగ్బంధనాన్ని ఎత్తివేసే వరకు చర్చలకు హాజరుకాబోమని స్పష్టం చేసింది. ఈ నౌకలో సైనిక, పౌర అవసరాలకు వాడే ద్వంద్వ వినియోగ వస్తువులు ఉండవచ్చని అమెరికా భద్రతా వర్గాలు ప్రాథమికంగా అంచనా వేస్తున్నాయి. ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమానికి సహాయం చేస్తోందన్న ఆరోపణలతో అమెరికా ఇప్పటికే 2019లో ఐఆర్ఐఎస్ఎల్ సంస్థపై ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే.

## ఓట్లలెక్కింపు వరకూ స్ట్రాంగ్‌రూమ్‌లు తెరవద్దు

### ఎన్నికల సంఘం ఆదేశాలు

**తిరువనంతపురం, ఏప్రిల్ 21:** కేరళలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులకు ఎన్నికల కమిషన్ మంగళవారంనాడు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఓట్ల లెక్కింపు ముందువరకూ ఎట్టి పరిస్థితుల్లోనూ స్ట్రాంగ్ రూమ్‌లు తెరవరాదని ఆదేశాలిచ్చింది. కోజికోడ్‌లోని పెరంబ్ర నియోజకవర్గంలో ఈవీఎంలు ఉంచిన స్ట్రాంగ్‌రూమ్‌ను తెరిచారని, పాలక్కాడ్‌లోని నెన్మర నియోజకవర్గంలో మరో స్ట్రాంగ్ రూమ్‌ను తెరిచేందుకు ప్రయత్నించారని ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో కేరళ చీఫ్ ఎలక్టోరల్ అధికారి రతన్ యు కేల్కర్ తాజా ఆదేశాలు జారీ చేశారు. స్ట్రాంగ్‌రూమ్‌లు కానీ, సీల్‌వేయని రూములు కానీ ఎట్టి పరిస్థితుల్లోనూ తెరవవద్దని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ సమగ్రత, పారదర్శకత, భద్రతను పరిరక్షించేందుకు అధికారులంతా ఈ సూచనలను పాటించాలని కోరారు. ఏ ఒక్క స్ట్రాంగ్ రూమ్‌ను తెరవలేదని కోజికోట్ జిల్లా యంత్రాంగం వివరణ ఇచ్చింది. పోలింగ్ రికార్డుల వెరిఫై, అప్‌డేట్ కోసం సీల్ చేయని మెటీరియల్ రూమ్‌ను అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో తెరిచినట్టు జిల్లా ఎన్నికల అధికారిగా కూడా ఉన్న కలెక్టర్ స్నేహిల్ కుమార్ సింగ్ తెలిపారు. బిల్డింగ్ మొదటి అంతస్తులోని సీల్ వేసిన గదిలో ఈవీఎంలు, వీవీపాట్‌లు ఉన్నాయని, కేంద్ర పరిశీలకులు, అభ్యర్థుల ఏజెంట్ల పర్యవేక్షణలో ఉన్న ఈ సీల్డ్ గదిని ఎవరూ తెరవలేదని చెప్పారు. 140 నియోజకవర్గాలున్న కేరళ అసెంబ్లీకి పోలింగ్ ఏప్రిల్ 9న జరిగింది. మే 4న ఫలితాలు వెలువడతాయి.

## మోయెర్స్ గురుద్వారాలో రెండు సిక్కువర్గాల ఘర్షణ

### 11 మందికి తీవ్ర గాయాలు

**మోయెర్స్(జర్మనీ), ఏప్రిల్ 21:** జర్మనీలోని మోయెర్స్ నగరంలో ఉన్న ఓ గురుద్వారాలో రెండు వర్గాల మధ్య జరిగిన హింసాత్మక ఘర్షణలో కనీసం 11 మంది గాయపడ్డారు. గురుద్వారాలో ఆధిపత్యం, నిధుల నియంత్రణ వంటి అంశాలే ఈ ఘర్షణకు దారితీసి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రార్థనా మందిరంలో రెండు గ్రూపుల మధ్య మాటామాటా పెరిగి అది కాస్తా తీవ్ర ఘర్షణకు దారితీసింది. దాదాపు 40 మంది ఈ గొడవలో పాల్గొన్నారు. ఒకరిపై ఒకరు కత్తులు, కిర్పాన్ల వంటి పదునైన ఆయుధాలతో దాడి చేసుకున్నారు. కొందరు పెప్పర్ స్ప్రే కూడా ఉపయోగించారు. ఘర్షణకు సంబంధించిన భయానక దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, ప్రత్యేక వ్యూహాత్మక విభాగాలు సహా భారీ ఎత్తున సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కొత్త డైరెక్టర్ల బోర్డు ఎన్నిక, గురుద్వారా నిధులపై నియంత్రణ వంటి విషయాల్లో మాజీ, ప్రస్తుత బోర్డు సభ్యుల మధ్య కొంతకాలంగా విభేదాలు ఉన్నాయని, అవే ఈ దాడికి కారణమై ఉండవచ్చని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఇది పక్కా ప్రణాళికతో జరిగిన దాడి. ప్రార్థనలు మొదలవడానికి ముందే దాడి చేసిన వారు పెప్పర్ స్ప్రే చల్లారు. వారిలో ఒకరు తుపాకీతో కాల్పులు జరపగా,

మరికొందరు కత్తులతో దాడి చేశార ని ఓ వ్యక్తి వివరించారు. గాయపడిన వారికి అక్కడికక్కడే వైద్య సిబ్బంది చికిత్స అందించారు. ఎవరి ప్రాణానికీ ప్రమాదం లేదని అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఒక అనుమానితుడిని అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. ఘటనా స్థలంలో లభించిన తూటా కేసింగ్‌ల ఆధారంగా అది బ్లాంక్‌ఫైరింగ్ పిస్టల్ అయి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. తుపాకీని ఇంకా స్వాధీనం చేసుకోవాల్సి ఉంది. ఈ ఘటనపై క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ విభాగం దర్యాప్తు చేస్తోంది.

# తిరుమల సమాచారం



## అనంతస్వర్ణమయం దాతలకు విఐపి బ్రేక్

● ఏడాదిలో మూడు రోజులు జనరల్ బ్రేక్, 20 చిన్నలడ్డూలు

**తిరుమల, ఏప్రిల్ 21 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి నిలయమైన ఆనందనిలయం అనంతస్వర్ణమయంకు విరాళాలిచ్చిన దాతలకు తిరుమల తిరుపతి దేవస్థానం సౌకర్యాలు సవరించింది. గతంలో ఆనందనిలయం అనంతస్వర్ణమయంకు విరాళాలిచ్చిన దాతలకు ఏడాదిలో ఐదుమందికి మూడుసార్లు జనరల్ విఐపి బ్రేక్ దర్శనం కల్పిస్తోంది. 2008వ సంవత్సరంలో టిటిడి సంకల్పించిన ఈ పథకాన్ని కొన్ని అనివార్యకారణాల వల్ల అప్పట్లోనే నిలిపివేసిన సంగతి తెలిసిందే. అప్పట్లో ఈ పథకానికి విరాళం ఇచ్చిన దాతలకు అర్చనానంతర దర్శనం కల్పించేలా కార్యరూపం దాల్చింది. అయితే తిరుమలలో అర్చనానంతర దర్శన సేవ లేకపోవడంతో టిటిడి ధర్మకర్తల మండలి ఈ పథకం దాతలకు ప్రత్యామ్నాయంగా విఐపి బ్రేక్ జనరల్ కల్పించాలని ఇదివరకే నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు దాతలకు సవరించిన సౌకర్యాలను తెలియజేసింది. అర్చనానంతరం దర్శనానికి బదులుగా ఏడాదిలో గరిష్ఠంగా 5మంది కుటుంబసభ్యులకు విఐపి బ్రేక్ జనరల్ దర్శనాలకు అనుమతిస్తారు. 2,500 రూపాయలు టారిఫ్‌లో అద్దెగది సంవత్సరానికి మూడురోజులు వసతి కల్పిస్తారు. సంవత్సరానికి 20 చిన్నలడ్డూలు ప్రసాదంగా అందిస్తారు. దాతల దర్శన సమయంలో 5గ్రాముల బంగారు డాలర్, 50గ్రాముల వెండి నాణెం బహుమానంగా ఇవ్వనున్నారు. సంవత్సరానికి ఒకసారి 10మహాప్రసాదం ప్యాకెట్లు అందిస్తారు. విరాళం పాస్‌బుక్ జారీచేసిన తేదీ నుండి 25సంవత్సరాలు చెల్లుబాటులో ఉంటుంది.



## స్వామి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి

**తిరుమల, ఏప్రిల్ 21 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలకు మంచిరోజులు కలగాలని, సుఖసంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. మంగళవారం తెలంగాణ బిజెపి నేత గూడూరు నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వేర్వేరుగా విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## ద్విచక్ర వాహనం విరాళం

**తిరుమల, ఏప్రిల్ 21 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవారిపై భక్తివిశ్వాసాలతో ఓ దాత ద్విచక్ర వాహనాన్ని విరాళంగా అందించారు. తిరుపతికి చెందిన వి.ఎన్. మొబైల్స్ సంస్థ మంగళవారం రూ.95 వేలు విలువైన ఫ్రాన్క్మిన్ ఈవి ద్విచక్ర వాహనాన్ని విరాళంగా అందించింది. ఆ సంస్థ వ్యవస్థాపకుడు అప్పల నాయుడు, వెంకటరమణ శ్రీవారి ఆలయం ముందు ప్రత్యేక పూజలు నిర్వహించి సూపరింటెండెంట్ శ్రీనివాసులుకు వాహనం తాళాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఐ కృష్ణయ్య పాల్గొన్నారు.

## తిరుమలలో ప్రకాశం జిల్లా భక్తురాలు అదృశ్యం



**తిరుమల, ఏప్రిల్ 21 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలేశుని దర్శనార్థం కుటుంబంతో కలిసి వచ్చిన గుంటూరు జిల్లా సంగడిగుంటకు చెందిన ఉప్పు లక్ష్మి ౹ తిరుపతమ్మ(27) కనిపించ కుండా పోయినట్లు తిరుమల పోలీసులకు ఫిర్యాదు అందింది. లక్ష్మి ౹ తిరుపతమ్మ తన కుటుంబంతో కలిసి సోమవారం తిరుమలకు వచ్చింది. రాత్రి శ్రీవారి దర్శనం పూర్తయ్యాక వాళ్ళు గదికి తిరిగి వచ్చారు. మంగళవారం తెల్లవారుజామున తిరుపతమ్మ గదిలోంచి బయటకు వెళ్ళి, తిరిగి రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమె కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఆమె ఆచూకీ లభించక పోవడంతో, తిరుమల వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రాథమిక విచారణ ప్రకారం పెద్దలు కుదిర్చిన వివాహం పట్ల అసంతృప్తితో ఆమె వెళ్లిపోయి ఉండవచ్చని తెలుస్తోంది. పోలీసులు కేసు నమోదు చేసి, ఆ ప్రాంతంలోని సిసిటివి దృశ్యాలను పరిశీలిస్తున్నారు. ఆమె చివరిసారిగా ముదురు ఎరుపు. గోధుమ రంగుల చుడీదార్ ధరించి కనిపించినట్లు గుర్తించారు. తిరుమల పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. మహిళ కనిపించిన వెంటనే తిరుమల వన్ టౌన్/ టూ టౌన్ /కమాండ్ కంట్రోల్ పోలీసులకు 94407 96771, 94407 96772 నంబర్లకు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

# అన్ని జిల్లా కేంద్రాల్లోనూ బిసి భవన్‌లు

- రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత



**అనంతపురం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త బ్యూరో:** అన్ని జిల్లా కేంద్రాల్లోనూ బిసి భవన్‌లు నిర్మించనున్నట్లు రాష్ట్ర బిసి, ఇడబ్ల్యుఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. చట్ట సభల్లో అన్ని కులాలకు ప్రాతినిథ్యం కల్పించాలన్నదే సిఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. త్వరలో అమలు చేయబోయే ఆదరణ 3.0 పథకంలో విశ్వ బ్రాహ్మణులకు ప్రాధాన్యమిస్తున్నట్లు వెల్లడించారు. అనంతపురం నగరంలో మంగళవారం నిర్వహించిన రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ పాలక మండలి సభ్యుల అభినందన కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. బిసిల అభ్యున్నతి కోసమే అన్న ఎన్టీఆర్ టిడిపిని స్థాపించారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సిఎం చంద్రబాబు వెనుకబడిన వర్గాలకు అన్ని విధాలా ప్రాధాన్యమిస్తున్నారన్నారు. బిసిల రాజకీయ, ఆర్థిక, సామాజిక గుర్తింపు కోసం వెన్నుదన్నుగా నిలుస్తున్నారన్నారు. త్వరలో అమలు చేయబోయే ఆదరణ 3.0 పథకంలో విశ్వ బ్రాహ్మణులకు ఆధునిక పరికరాలు అందించే ఆలోచన చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటు చేశామన్నారు. విశ్వ బ్రాహ్మణుల ఆత్మగౌరవానికి ప్రాధాన్యమిస్తూ, విశ్వకర్మ జయంతిని అధికారికంగా నిర్వహించామన్నారు. అనంతరం రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ పాలక మండలి సభ్యులను ఆ సామాజిక వర్గీయులు మంత్రి చేతుల మీదు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పార్వతమ్మ, కూటమి నాయకులు, కార్యకర్తలు, విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సిఎం చంద్రబాబు పుట్టిన రోజు కళ్యాణదుర్గంలో ఓ రికార్డు

● 7439 యూనిట్ల రక్తదానం ● ఫలించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రయత్నాలు

**అనంతపురం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజక వర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు ఓ రికార్డు సృష్టించారు. పుట్టినరోజు వేడుకల్లో భాగంగా కేకులు కట్ చేయడం, అన్నదానం చేయడం, పండ్లు పంపిణీ చేయడం లాంటి పలు కార్యక్రమాలను తెలుగు తమ్ముళ్లు నిర్వహిస్తే ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు నేతృత్వంలో కళ్యాణదుర్గం నియోజకవర్గంలో సోమవారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. ఎస్ఆర్‌సి ట్రస్ట్, ఎన్టీఆర్ ట్రస్ట్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్, కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రి సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరం అత్యంత క్రమశిక్షణతో సాగింది. ఎమ్మెల్యే సురేంద్రబాబు తోపాటు ఎస్ఆర్‌సి ఇన్‌ఫ్రా ప్రతినిధులు యశ్వంత్, రాజగోపాల్, వెంకటేశులు నేతృత్వంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి పార్టీ శ్రేణులు, కూటమి నాయకులు, ఉద్యోగులు, అభిమానులు స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేశారు. ఈ శిబిరంలో అక్షరాలా 7,439 యూనిట్ల రక్తాన్ని సేకరించి ఒక అద్భుతమైన మైలురాయిని అధిగమించారు. "సేవయే పరమావధి" అనే నినాదంతో అమిలినేని సురేంద్ర బాబు చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ఈ భారీ సేకరణతో జిల్లాలోని ఆసుపత్రులలో రక్త నిల్వల కొరత తీరడమే కాకుండా, ఎంతో మంది నిరుపేద రోగులకు కొండంత అండ లభించనుంది.

# ప్రేమ, పెళ్ళి పేరుతో బాలికకు మోసం నిందితుడికి 20యేళ్ల జైలు శిక్ష

**విజయనగరం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** విజయనగరం జిల్లా తెర్లాం పోలీసు స్టేషనులో 2025 సం. మార్చి నెలలో నమోదైన పోక్సో కేసులో తెర్లాం మండలంకు చెందిన ముడిదానా హారికృష్ణ (19)కు విజయనగరం పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి కె.నాగమణి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.3,000లు జరిమానా విధించడంతో పాటు, బాధితురాలికి పరిహారంగా రూ.5 లక్షలను మంజూరు చేయాలని ఏప్రిల్ 20న తీర్పు వెల్లడించినట్లుగా విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. వివరాల్లోకి వెళితే తెర్లాం మండలంకు చెందిన ఒక మైనరు బాలికను, అదే మండలంకు చెందిన నిందితుడు ముడిదానా హారికృష్ణ (19) పరిచయం చేసుకొని, ప్రేమ, పెళ్లి పేరుతో మాయమాటలు చెప్పి ఆ బాలికను తన ఇంట్లో అనేక సార్లు శారీరకంగా అనుభవించి, పెళ్లి చేసుకుంటానని నమ్మించి విజయవాడకు తీసుకు వెళ్లి అక్కడ కొన్ని రోజులు శారీరకంగా అనుభవించి తిరిగి ఆ బాలికను తన ఇంటి వద్ద విడిచిపెట్టి వెళ్లిపోయాడన్నారు. ఈ విషయమై మైనరు బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు తెర్లాం పోలీసు స్టేషను ఎస్ఐ బి.సాగర్ బాబు తే.5.3.25దిన పోక్సో కేసు నమోదు చేశారన్నారు. అనంతరం అప్పటి బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యారెడ్డి కేసు దర్యాప్తు చేపట్టి, నిందితుడిని అరెస్ట్ చేసి, రిమాండుకు తరలించి, న్యాయ స్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారన్నారు. నిందితుడు ముడిదానా హారికృష్ణ (19)పై నేరారోపణలు రుజువు కావడంతో విజయనగరం స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు కె.నాగమణి 20 సంవత్సరాలు కఠిన కారాగారం, రూ.3,000లు జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో బాధితురాలికి పరిహారంగా రూ.5 లక్షల మంజూరు చేస్తూ పోక్సో ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి తీర్పును వెల్లడించారన్నారు. ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసుల తరుపున పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు జి.సత్యం వాదనలు వినిపించారు. ఈ కేసులో క్రియాశీలకంగా పని చేసి, నిందితుడిని శిక్షించబడే విధంగా సమర్థవంతంగా పని చేసిన అప్పటి బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యారెడ్డి, ఎస్ఐ బి.సాగర్ బాబు, సి.ఎం.ఎస్. హెచ్.సి. సిహెచ్.రామకృష్ణ, కోర్టు హెడ్ కానిస్టేబులు జి.జనార్ధనరావు, స్పెషల్ పిపి జి.సత్యంలను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.



## రామతీర్థం సందర్శించిన గోవా గవర్నర్

నెల్లిమర్ల (విజయనగరం జిల్లా), ఏప్రిల్ 21 ప్రభాతవార్త: గోవా రాష్ట్ర గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు మంగళవారం కుటుంబ సమేతంగా రామతీర్థం దేవస్థానానికి వచ్చి సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుల నుంచి ఆశీర్వాదం అందుకున్నారు. తొలుత అశోక్ గజపతిరాజు రామతీర్థంలోని ప్రధాన ఆలయానికి చేరుకోక ముందే నీలాచలం (బోడికొండ) కొండపై ఉన్న కోదండ రామాలయాన్ని సందర్శించారు. సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆలయంలోని రాముడు విగ్రహాన్ని ఐదేళ్ల క్రితం దుండగులు ధ్వంసం చేసిన నేపథ్యంలో ఆ విగ్రహాలను ఇటీవల అంబేద్కర్ కోనసీమ జిల్లా కోటిపల్లి ఆలయ సమీపంలోని గోదావరిలో నిమజ్జనం చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కోదండ రామాలయంలో సంఘటన తరువాత ప్రతిష్టించిన సీతారాములను ఆయన మంగళవారం దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ప్రధాన ఆలయానికి చేరుకొని సీతారాములను దర్శించుకున్నారు. గోవా గవర్నర్‌కు రామతీర్థం లో ఘన స్వాగతం లభించింది. టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకుడు సువ్వాడ రవి శేఖర్, పార్టీ నాయకులు గేదెల రాజారావు, కంది చంద్రశేఖర రావు, లెంక అప్పలనాయుడు తదితరులు అశోక్ గజపతి రాజుకు పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు.

# గడ్డివాములకు నిప్పు... నిందితుడిని చితకబాదిన ఎస్ఐ

● విడియో హాల్‌చల్... విచారణకు ఎస్పీ ఆదేశం

**అనంతపురం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలంలో కొంతకాలంగా గడ్డివాములకు పాండురంగడు అనే దుండగుడు నిప్పు పెడుతూ వచ్చాడు. ఈ సంఘటనలు రైతు కుటుంబాల్లో విషాదాన్ని నింపుతూ వచ్చాయి. కొద్ది రోజుల్లోనే దాదాపు 10 గడ్డి వాములకు ఆ దుండగుడు నిప్పు పెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. నష్టపోయిన బాధిత రైతులు పెద్దవడుగూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ చేపట్టిన పోలీసులు సిసి కెమెరాలు డ్రోన్ సాయంతో నిందితున్ని గుర్తించి గురువారం పోలీసులు పట్టుకున్నారు. గట్టివాములు తగలబెట్టిన నిందితున్ని తమకు అప్పగించాలంటూ పోలీస్టేషన్‌కు బాధితులు తరలి వచ్చారు. ఈ నేపథ్యంలో నిందితునికి తామే కౌన్సెలింగ్ ఇస్తామని బాధితుల ఎదుటే నిందితుడిపై ఎస్ఐ ఆంజనేయులు లాఠీచార్జ్ చేశారు. లాఠీచార్జ్ చేసిన విడియో సోషియల్ మీడియాలో వైరల్ కావడంతో జిల్లా ఎస్పీ జగదీష్ విచారణకు ఆదేశించారు. దుండగుడు దళితుడనే కారణంతోనే లాఠీఛార్జ్ చేశారని పలు దళిత సంఘాలు ఆరోపిస్తున్నాయి. మంగళవారం జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ దృష్టికి ఎస్సీ సంఘాలు తీసుకుపోవడంతో ఆయన కూడా జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలియ వచ్చింది.. దీంతో జిల్లా ఎస్పీ ఈ సంఘటనపై విచారణకు ఆదేశించడం పోలీసు వర్గాల్లో చర్చి అంశంగా మారింది.

## అమెరికా సదస్సుకు ప్రగతి సంస్థ డైరెక్టర్‌కు ఆహ్వానం

తిరుపతి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రగతి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.వి. రమణకు క్రై అమెరికా ఆధ్వర్యంలో "పాత్ వేస్ టు పాజిబులిటీస్" అంశంపై సదస్సులో పాల్గొనేందుకు తిరుపతికి చెందిన ఆయనకు ఆహ్వానం అందింది. ఈ ఆహ్వానం మేరకు న్యూయార్క్, హ్యూస్టన్, సియాటిల్, బే ఏరియా, సాన్ డియాగో నగరాల్లో జరిగే ఐదు ప్రధాన కార్యక్రమాల్లో పాల్గొని ప్రసంగించనున్నారు. రమణ ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ, గిరిజన పిల్లలతో ప్రగతి సంస్థ చేస్తున్న కార్యాచరణను వివరించనున్నారు. విద్యా ప్రాముఖ్యత, బాలల రక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాల నిర్మూలన, పాఠశాలలు, అంగన్వాడీలు, బాలల సంరక్షణ వ్యవస్థ బలోపేతం వంటి అంశాలపై తన అనుభవాలను పంచుకోనున్నారు. ఈయన నేడు అమెరికా పర్యటనకు బయలుదేరి ఏప్రిల్ 24న న్యూయార్క్‌లో మొదటి కార్యక్రమంలో పాల్గొని, మే 3న సాన్ డియాగోలో జరిగే చివరి కార్యక్రమంతో తన పర్యటనను ముగించనున్నారు.



## ప్రభుత్వం, ప్రజల మధ్య ఉద్యోగులు వారధులు

● శ్రీవారి సేవాభాగ్యం అదృష్టం ● టిటిడి ఇఒ రవిచంద్ర

**తిరుమల, ఏప్రిల్ 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వం ప్రజల మధ్య ఉద్యోగులు వారధిలా ఉంటారని, చట్ట పరిపాలన సూత్రాలను పాటిస్తూ విధులు నిర్వహించాలని టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర సూచించారు. హిందూ భక్తులకు పుణ్యక్షేత్రమైన తిరుమల శ్రీవారి సేవ చేసే అవకాశం రావడం ఎంతో అదృష్టమని ఆయన ఉద్ఘాటించారు. మంగళవారం మధ్యాహ్నం టిటిడి పరిపాలనా భవనంలో జాతీయ పౌర దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒలు వి. వీరబ్రహ్మం, డాక్టర్ ఎ.శరత్, సివిఎస్ఒ కె.వి. మురళీకృష్ణ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులతో కలసి ఇఒ అభిప్రాయాలు వెల్లడించారు. భక్తులకు ఆధ్యాత్మిక భావంతో బాటు సమిష్టి భావనతో ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. జాతీయ పౌర దినోత్సవం కేవలం సివిల్ సర్వీసెస్ ఉద్యోగులకే కాకుండా ప్రతి ఒక్కరికీ సంబంధించిందని తెలిపారు. అందరూ స్వయం అనుభూతితో పనిచేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ స్థాయిలో బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని చెప్పారు. పరస్పర సహకారంతో, సమూహాంగా పనిచేస్తేనే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. అందరికీ అర్థమయ్యే భాషలో మాట్లాడితే విషయాన్ని సులభంగా అర్థం చేసుకోవచ్చని, వీలైనంత వరకు తెలుగులోనే భావ వ్యక్తీకరణ చేయాలని సూచించారు. టిటిడిలో మొదటిసారి జాతీయ పౌర దినోత్సవాన్ని ఉద్యోగుల మధ్య నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం టిటిడి అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరి మాట్లాడుతూ క్షేత్ర స్థాయి అనుభవాలను వినియోగించుకుంటూ వ్యవస్థలను బలోపేతం చేయాలని సూచించారు. టిటిడిలో అభిప్రాయాల సేకరణ విధానం ద్వారా భక్తులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. నిరంతరం శిక్షణ అవసరమని, మంచి ఫలితాల కోసం జ్ఞానం తో పాటు అనుభవం కూడా అవసరమని అన్నారు. ఉద్యోగులు ఎప్పటికప్పుడు తమను తాము మెరుగుపరుచుకుంటూ నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు బస్సు యాత్ర

● తిరుపతి జిల్లాలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారంచుట్టిన అధికారులు





**తిరుపతి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుపతి జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు తిరుపతి జిల్లా యంత్రాంగం వినూత్న కార్యక్రమాన్ని చేప ట్టింది. మంగళవారం ఉదయం శ్రీకారం చుట్టి ప్రత్యేక బస్సు యాత్రను చేపట్టారు. తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, జిల్లా రవాణాశాఖ అధికారి కొర్రపాటి మురళీ మోహన్, రోడ్లు భవనాల శాఖ అధికారులు, నేషనల్ హైవే అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు సమన్వయంగా నిర్వహించారు. మంగళవారం తిరుపతి తిరుచానూరు మార్గంలోని శిల్పారామం వద్దనరోడ్డు భద్రత బస్సు యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు అత్యధికంగా నమోదవుతున్న జిల్లాల్లో తిరుపతి, నెల్లూరు, చిత్తూరు జిల్లాలు ముందున్నాయని చెప్పారు. తిరుపతి జిల్లాలో సగటున ప్రతి సంవత్సరం 550 నుంచి 560 మంది వరకు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని, జిల్లాలో జాతీయ రహదారుల విస్తరణ, తిరుమల దర్శనానికి రోజురోజుకు పెరుగుతున్న భక్తుల రాక, సుదూర ప్రాంతాల నుండి రాకపోకలు, మితిమీరిన వేగం, విశ్రాంతి లేకుండా డ్రైవింగ్, హెల్మెట్ వినియోగం లోపం, సిగ్నల్ జంపింగ్, లేన్ క్రాసింగ్ వంటి కారణాల వల్ల ప్రమాదాలు ఎక్కువవుతున్నాయని ఆందోళన చెందారు.

గత సంవత్సరంలో రెండు లేదా అంతకంటే ఎక్కువ ప్రాణాంతక, తీవ్ర ప్రమాదాలు జరిగిన ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి, జిల్లా వ్యాప్తంగా మొత్తం 48బ్లాక్ స్పాట్లను గుర్తించామన్నారు. ప్రతి బ్లాక్ స్పాట్ వద్ద ప్రమాదాలకు దారితీసే స్ట్రక్చరల్ లోపాలు, రహదారి సమస్యలు, స్థానిక పరిస్థితులు విశ్లేషించి, స్థానిక ప్రజలు, వ్యాపారులు, నివాసితుల అభిప్రాయాలను సేకరిస్తున్నామని తెలిపారు. తాత్కాలిక, శాశ్వత చర్యలను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన అమలు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో రహదారి భద్రతను బలోపేతం చేయడానికి సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఒకవైపు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, మరోవైపు చట్టాలను కఠినంగా అమలు చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామ న్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇప్పుడు నిర్వహిస్తున్న బస్సు యాత్రలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పాల్గొంటూ, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలిస్తున్నామన్నారు. ప్రతి ప్రాంతంలో తక్షణం తీసుకోవాల్సిన తాత్కాలిక చర్యలు, దీర్ఘకాలికంగా చేపట్టాల్సిన శాశ్వత పరిష్కారాలను గుర్తిస్తున్నామన్నారు.

ఈ బస్సు యాత్ర అనంతరం 60 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేసి ప్రమాదాలను గణనీయంగా తగ్గించే దిశగా జిల్లా యంత్రాంగం, ఎస్పీ, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు జీరో డెత్ పాలసీ లక్ష్యంగా వచ్చే రెండు నుంచి మూడు నెలల్లో అన్ని బ్లాక్ స్పాట్లను వందశాతం సరిదిద్దే చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. బ్లింకర్స్, రంబుల్ స్ట్రిప్స్, హెచ్చరిక బోర్డులు, రేడియం స్టిక్కర్లు, ట్రాఫిక్ సిగ్నలింగ్ వంటి భద్రతా చర్యలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. లాంగ్ డిస్టెన్స్ ప్రయాణికుల కోసం జాతీయ రహదారుల వెంట తగిన రెస్ట్ ఏరియాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు తెలిపారు.

# ఏడుకొండలస్వామీ... ఎక్కడున్నావయ్యా!

● చాంతాండంత క్యూలైన్లు కుదించేదెప్పుడు గోవిందా





**తిరుమల, ఏప్రిల్ 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల స్వామీ.. ఎక్కడున్నావయ్యా.. ఈ అడవిదారిలో నీ ఉందువందురే... ఏమిటో నీ మాయ ఎరుగకున్నా మయ్యా అనే చందంగా శ్రీవారి ఆలయానికి చేరుకోవడానికి సామాన్యభక్తులు కిలోమీటర్ల దూరం క్యూలైన్లతో విసిగిపోతున్నారు. ఆలయానికి దగ్గరగా చేరుకునేలా భక్తులకు సౌకర్యాలు కల్పించాల్సిన టిటిడి పెద్దలు, అధికారులు రద్దీ పెరిగిందని, భక్తులను నియంత్రించడానికి చాంతాండంత క్యూలైన్లు తప్పదనే మాట వెల్లడించడం కొసమెరుపు. ఇప్పటికే తిరుమలలో అనేక రకాలుగా సేవలు, సౌకర్యాలు భక్తుల అభిప్రాయాలకు అనుగుణంగా మార్పుచేసి, సంతృప్తికరంగా సేవలందిస్తున్నా ఆ దేవుని దగ్గరకు చేరుకోవడానికి మాత్రం క్యూలైన్లలోకి ఎప్పుడు, ఎలా, ఎక్కడ నుండి ప్రవేశించాలనేది భక్తులకు తెలియని అయోమయంగా మారుతోంది. అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు... కోట్లాదిమంది భక్తుల ఇష్టదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని ఆలయంలోపల క్షణకాలం దర్శనం చేయిస్తున్న అధికారులు క్యూలైన్లను మాత్రం కుదించలేకపోతున్నారనేది అధికశాతం మంది భక్తుల్లో వినిపిస్తున్న అసహనం, అసంతృప్తి. దేశం నలుమూలల నుండి ప్రతిరోజూ లక్షమంది భక్తులు తరలి వస్తున్నారు. వచ్చిన ప్రతి భక్తునికి సంతృప్తికర దర్శనమ్ మాట ఎలా ఉన్నా, అనూహ్యంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తే ఆలయం వెలుపల కిలోమీటర్ల దూరం క్యూలైన్లు బారులు తీరి 16-18గంటల పైగా భక్తులు నిరీక్షించాల్సి వస్తుండటం మాత్రం కొంత అసహనానికి గురవుతున్నారు. సాధారణరోజుల్లోనే లక్షమందివరకు భక్తులు కొండపైకి వస్తే వైకుంఠమ్ 1, వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌లలో 65కంపార్టుమెంట్లు నిండిపోయి శిలాతోరణం వరకు క్యూలైన్లు వ్యాపిస్తున్నాయి. వైకుంఠం కంపార్టుమెంట్‌లలో 400మంది లెక్కన 25వేలమంది వరకు భక్తులు కూర్చునేందుకు సౌకర్యంగా ఉంటుంది. ఆ తరువాత వచ్చిన సామాన్య భక్తులు ఏటిసి, నారాయణగిరి ఉద్యానవనాల మీదుగా శిలాతోరణం, పాపవినాశనమ్ మార్గం వరకు విస్తరించిన క్యూలైన్లలో నుండి ఆలయంలోనికి ప్రవేశించాల్సి వస్తోంది. సాధారణ సర్వదర్శనానికి రద్దీరోజుల్లో, వారాంతం రోజుల్లో ఏకంగా 20 గంటలు నిరీక్షించాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఎంతో దూరం నుండి తిరుమలకు వచ్చిన భక్తులకు క్యూలైన్లలోనే దేవుడు కనిపిస్తుంటాడనేది భక్తుల ఆవేదన. ఈ విధానంలో మార్పు తీసుకువచ్చి, సామాన్యభక్తులకు క్యూలైన్లు చేరువచేయడం ఇప్పటి టిటిడి అధికారులపై ఉన్న తక్షణ కర్తవ్యం. వైకుంఠమ్ కంపార్టుమెంట్లు నిండితే ఇక సామాన్యభక్తులు ఎక్కడ నుండి వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌కు చేరుకోవాలనేది అర్థంకాని సమస్య. ఇప్పటికీ తిరుమలేశుని దర్శనం కోసం టిటిడి అధికారులు రోజువారీగా ఆన్‌లైన్‌లో రూ.300లు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, ఆర్జితసేవలు, కాలినడక భక్తులకు దివ్యదర్శనమ్ దర్శనాలు, సామాన్యభక్తులకు సర్వదర్శన టైమ్‌స్లాట్ దర్శనాలు, సాధారణ సర్వదర్శనం దర్శనాలు అమలవుతున్నాయి. ఎలాంటి దర్శన టోకెన్లు, టిక్కెట్లు లేని భక్తులు నేరుగా తిరుమలకు వస్తే గతంలో వైకుంఠమ్ 2క్యూకాంప్లెక్స్ వద్ద క్యూలైన్లలో నుండి భక్తులు ఆలయంలోనికి చేరుకునే విధానం ఉండేది. ఇప్పుడు సామాన్యభక్తులు ఈ దరిదాపుల్లోకి కూడా రావడం లేదు. తిరుమలలో సులభంగా భక్తులు ఆలయంలోనికి చేరుకునేందుకు వీలుగా 2014వ సంవత్సరంలోనే వైకుంఠమ్ 1కు సమీపంలో ఏటిసి వద్ద ప్రత్యేక ప్రవేశ దర్శనాల కాంప్లెక్స్‌ను, కాలినడక భక్తులకు దివ్యదర్శనం కాంప్లెక్స్‌కు అప్పటి టిటిడి ఇఒ డాక్టర్ సాంబశివరావు ముందుచూపుతో నిర్మించి అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ రెండు విధానాల్లో టిక్కెట్లు ఉన్న భక్తులు నేరుగా ఈ కాంప్లెక్స్‌ల వద్దకు చేరుకుని ఆలయంలోనికి వెళ్ళేవారు. 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశదర్శన టిక్కెట్లు భక్తులను ఎస్ఎంసి వద్ద క్యూలైన్లనుండి ఆలయానికి దగ్గరదారిని అమలుచేశారు. అయితే ఇప్పుడు ఈ విధానం అమలుకాకపోగా కిలోమీటర్ల బారులుతీరిన క్యూలైన్లు సామాన్యభక్తుల ఓపికను పరీక్షించేలా టిటిడి అధికారులు వ్యవహరిస్తున్నారు.



## పసుపుకొమ్ముల అలంకరణలో తాతయ్యగుంట గంగమ్మ

**తిరుపతి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త ప్రతినిధి:** రాయలసీమ జిల్లాల్లోనే అత్యంత వేడుకగా వారంరోజులుపాటు జరిగే తిరుపతి గ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో జాతర ముందు మంగళవారం విశేషపూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ నైనారు మహేశ్‌యాదవ్, సభ్యులు, ఆలయ ఇఒ ఎ.జయకుమార్, అర్చకులు ఉదయం అమ్మవారికి విశేష అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేకంగా పూజలు చేసి గంగమ్మను పసుపు కొమ్ములతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు
26
వార్త
బుధవారం 22, ఏప్రిల్ 2026




## సింగపూర్‌లో రాష్ట్ర హోంమంత్రి అనితకు ఘన స్వాగతం

(నక్కపల్లి, ప్రభాతవార్త)

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సింగపూర్ పర్యటన భాగంగా అక్కడికి చేరుకున్న నేపథ్యంలో ఆమె వస్తున్న విషయం తెలుసుకున్న తెలుగు మహిళలు విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగు మహిళలు ఘనంగా సత్కరించారు. రాష్ట్ర హోం మంత్రితో పాటు సింగ పూర్ పర్యటనకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఉన్నారు.

# సముద్ర ఆహార ఎగుమతుల్లో భారత్ రికార్డు



**రూ.72 వేల కోట్లు దాటి చరిత్ర సృష్టి -ఫ్రోజెన్ రొయ్యలే ప్రధాన బలం -చైనా, యూరప్ మార్కెట్లలో వేగవంతమైన వృద్ధి**

విశాఖపట్నం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

దేశ సముద్ర ఆహార ఎగుమతుల్లో విశాఖపట్నం కీలక పాత్ర పోషిస్తున్న వేళ, 2025--26 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం రికార్డు స్థాయిలో రూ.72,325.82 కోట్లు (8.28 బిలియన్ యూఎస్ డాలర్స్) ఎగుమతులు నమోదు చేసింది. మొత్తం ఎగుమతుల పరిమాణం 19.32 లక్షల మెట్రిక్ టన్నులుగా నమోదైందని మరైన్ ప్రోడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎంపెడా) వెల్లడించింది.

**ఫ్రోజెన్ రొయ్యలే ప్రధాన ఆధారం**

సముద్ర ఆహార ఎగుమతుల్లో ఫ్రోజెన్ రొయ్యలు కీలక పాత్ర పోషించాయి. ఇవి ఒక్కటే రూ. 47,973.13 కోట్లు (యూఎస్ డాలర్స్ 5.51 బిలియన్) ఆదాయం 8వ పేజీలో

## ఏపీఈపీడీసీఎల్‌లో నీతి ఆయోగ్ వర్క్‌షాప్



విశాఖపట్నం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) ఆధ్వర్యంలో, నీతి ఆయోగ్ ప్రతినిధులతో కలిసి మంగళవారం విశాఖపట్నంలోని ఐటి బిల్డింగ్ కాన్ఫరెన్స్ హాల్‌లో కీలక వర్క్‌షాప్ నిర్వహించారు. రాష్ట్రంలో విద్యుత్ పంపిణీ రంగాన్ని మరింత సమర్థవంతంగా, వినియోగదారులకు అనుకూలంగా, ఆర్థికంగా స్థిరంగా మార్చే చర్యలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ వర్క్‌షాప్‌కు ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి, నీతి ఆయోగ్ సభ్యులు రోని ఖన్నా, సుప్రూత్ హెల్వాత్కర్, వివేక్ థక్కర్, పి. అభిరామ్, సంస్థ డైరెక్టర్లు టి.వి. సూర్యప్రకాష్, టి. వనజ, ఎస్. హరిబాబు, సీఎజీఎంలు, ట్రాన్స్కో అధికారులు మరియు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. సమావేశంలో ముఖ్యంగా విద్యుత్ పంపిణీ సంస్థల్లో అమలు చేయాల్సిన ప్రాజెక్టులు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలు, మెరుగైన ఫలితాల కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. వనరుల సమతుల్యత సాధించడం, పంపిణీ స్థాయిలో సౌరశక్తి వినియోగాన్ని పెంచడం (ఫీడర్ సోలరైజేషన్, రూఫ్‌టాప్ సోలార్, పంప్ సోలరైజేషన్) ద్వారా విద్యుత్ కొనుగోలు ఖర్చులను తగ్గించే మార్గాలను పరిశీలించారు. అలాగే ఉద్యోగుల వ్యయ నియంత్రణ, నిర్వహణ ఖర్చుల తగ్గింపు, ఎస్ఏపీ/ఈఆర్పీ వ్యవస్థల వినియోగం, ఆటోమేటెడ్ బిల్లింగ్, డిజిటల్ చెల్లింపుల ప్రోత్సాహం ద్వారా పంపిణీ వ్యయాలను నియంత్రించే అంశాలపై చర్చించారు. ప్రతి సర్కిల్‌కు ప్రత్యేక లక్ష్యాలు నిర్దేశించి ఏటి ఌ సీ నష్టాల తగ్గింపు, స్మార్ట్ మీటర్ల అమలు, డేటా అనలిటిక్స్ బృందాల ఏర్పాటు, నెట్‌వర్క్ బలోపేతం వంటి చర్యలపై దృష్టి సారించారు. విద్యుత్ సరఫరా నాణ్యత మెరుగుదలతో పాటు రుణ పునర్వ్యవస్థీకరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధికి అవసరమైన ఆర్థిక వనరుల సమీకరణపై కూడా చర్చించారు. అన్ని విభాగాల మధ్య సమన్వయం పెంపొందిస్తూ, కార్యక్రమాల అమలుకు వర్క్‌స్ట్రీమ్ బాధ్యతలను ఖరారు చేసి, మానిటరింగ్ విధానం, రోడ్‌మ్యాప్ సిద్ధం చేయాలని నిర్ణయించారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమం అమలుకు ప్రత్యేక వర్కింగ్ గ్రూపులను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. నిర్దేశించిన లక్ష్యాలు సాధించే వరకు, సుమారు 18 నెలలపాటు నీతి ఆయోగ్‌తో సమన్వయం చేసుకొంటూ భాగస్వామ్య విధానంలో పనిచేస్తూ ప్రగతిని నిరంతరం సమీక్షించనున్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో ఎస్ఈలు శివరామకృష్ణ, నరసింహారావు, సీజీఎంలు వి. విజయలలిత, డి.సుమన్ కళ్యాణి, బి.అశోక్ కుమార్, ఎల్. మహేంద్రనాథ్, ఎస్. రాజబాబు, ఎస్. విజయ్ ప్రతాప్, ఎల్.దైవప్రసాద్, వి.జనార్ధనరావు, వి.వి.ఎస్.ఎన్.వి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శతాబ్ది వేడుకలకు, ప్రముఖుల పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**ఏయూ వీసీ, సీపీతో కలిసి ఏయూలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**






## జూట్ మిల్లు ఒప్పందం 3 నెలల్లో అమలు: గంటా



విశాఖపట్నం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

చిట్టివలస జూట్ మిల్లు ఒప్పందంలో పేర్కొన్న అంశాలను 3 నెలల్లో అమలు చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశించారు. యాజమాన్యం, కార్మిక సంఘాల ప్రతినిధులతో ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒప్పందం అమలులో చోటు చేసుకుంటున్న అనవసర జాప్యాన్ని నివారించాలని సూచించారు. జూట్ మిల్లు చెల్లింపుల విషయంలో ఇరు వర్గాల మధ్య చాలా కాలంగా చర్చలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో యాజమాన్యం, కార్మికులు, కార్మిక శాఖ, పీఎఫ్ అధికారులతో ఇప్పటికే మూడు, నాలుగు దఫాలుగా సమావేశాలు జరిగాయి. కార్మికుల పీఎఫ్, గ్రాట్యుటీ చెల్లింపుల గురించి ఆ శాఖ అధికారులతో చర్చిస్తానని గంటా హామీ ఇవ్వడంతో కార్మిక సంఘాల నాయకులు సంతృప్తి వ్యక్తం చేశారు. చర్చలు ఫలవంతంగా జరగడంతో యాజమాన్యం, కార్మికులు స్వీట్లు తినిపించుకున్నారు. జూట్ మిల్లు తరపున బజోరియా, లలిత్, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు ఈశ్వరరావు, రామ్ పైడి, ఆదినారాయణ, వరహాలరాజు, దేవుళ్లు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా తీర్థం పుచ్చుకున్న గాజువాక భాజపా నేతలు

**దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువాలు వేసిన జిల్లా అధ్యక్షుడు కె కె రాజు**




## కార్యకర్తకు అండగా ఎమ్మెల్యే వంశీకృష్ణ

**సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరులో కీలక పాత్ర -కష్టాల్లో ఉన్న టీడీపీ కార్యకర్తకు సహాయం.. నాయకత్వానికి నిదర్శనం :ఎమ్మెల్యే వంశీపై ప్రశంసల వెల్లువ**



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

విశాఖ దక్షిణ నియోజకవర్గంలో ఒక హృద్యమైన సంఘటన చోటుచేసుకుంది. 41వ వార్డు (జ్ఞానాపురం)కు చెందిన టీడీపీ డివిజన్ కార్యదర్శి, సీనియర్ కార్యకర్త కొర్లాపు కమల్ కుమార్ కష్టాల్లో ఉన్న విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ స్పందించారు. కమల్ కుమార్ పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే వంశీ, వెంటనే చర్యలు ప్రారంభించారు. కార్యకర్త సమస్యను పరిష్కరించేందుకు అన్ని స్థాయిల్లో ప్రయత్నాలు చేపట్టారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను ప్రత్యక్షంగా కలిసి, కమల్ కుమార్ పరిస్థితిని వివరించారు ఎమ్మెల్యే వంశీ కృష్ణ. ఆయన ప్రత్యేక చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించడంలో కీలక పాత్ర పోషించారు.

**ప్రశంసలు వెల్లువ..**

ఎమ్మెల్యే వంశీ చేపట్టిన చర్యతో కార్యకర్తల పట్ల ఆయనకు ఉన్న అనుబంధం, బాధ్యత స్పష్టమవుతోందని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. కార్యకర్తలు ఎప్పుడూ ఒంటరిగా ఉండరనే నమ్మకాన్ని ఆయన కలిగిస్తున్నారని పేర్కొంటున్నారు. కార్యకర్తల కోసం కడవరకు పోరాడే నాయకుడిగా ఎమ్మెల్యే వంశీ నిలుస్తున్నారని, ఇలాంటి సేవాస్ఫూర్తి నాయకత్వానికి నిజమైన నిర్వచనమని స్థానికులు ప్రశంసిస్తున్నారు.

## నర్సీపట్నంలో ఘనంగా 5జీ స్మార్ట్ ఫోన్ల పంపిణీ






## రోడ్డు మరమత్తు పనుల్లోనూ నాణ్యత లోపం - రోడ్డు పక్కన పారబోసిన తారుతో పనులు

**పనులపై విచారణ జరిపి అధికారులు, గుత్తేదారునిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

అరకులోయ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

గిరిజన అభివృద్ధి కొరకు కేటాయిస్తున్న నిధులు దుర్వినియోగం అవుతున్నాయి. నాణ్యతతో చేయాల్సిన అభివృద్ధి పనులు, అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం గుత్తేదారుని లాభాపేక్షతో జరుగుతున్నాయని ఆదివాసీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీరి నిర్లక్ష్యం కారణంగా గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అరకులోయ నియోజకవర్గం, డుంబ్రిగుడ మండలం పరిధిలోని కుజబంగి రోడ్డు నుండి ఒడిషా సరిహద్దు, పివిటిజి గ్రామమైన కుట్టి గ్రామం వరకు 2021లో 5 కోట్ల 75 లక్షల రూపాయల, భారత ప్రభుత్వ గ్రామీణ అభివృద్ధి నిధులతో 8వ పేజీలో





ong-9_ong-9.qxd 4/22/2026 12:27 AM Page 1



# ఏయూ శతాబ్దోత్సవ సంవత్సర ప్రగతిలో

- డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ చైర్ ప్రత్యేక ముద్ర
- దేశంలోని అన్ని అంబేద్కర్ చైర్‌లకు నోడల్ కేంద్రంగా ఏయూ అంబేద్కర్ చైర్

**విశాఖపట్నం, ఏప్రిల్ 21: ప్రభాతవార్త**

ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలు వేడుక వేడుక జరుపుకుంటున్న వేళ ఈ ప్రత్యేక సంవత్సరంలో ఏయులోని డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ చైర్ ప్రతిభా పాటవాలతో దేశంలోని అత్యుత్తమ అంబేద్కర్ చైర్ గా తన ప్రత్యేకతను నిలుపుకుంటుంది. అనేక అవార్డులు, ఆవిష్కరణలు, పరిశోధనలతో కొనసాగుతున్న అంబేద్కర్ చైర్ ప్రగతి ప్రస్థానం ఏయూ శతాబ్దోత్సవ వేడుకలు సందర్భంగా ప్రముఖులు ప్రస్తావించారు. దేశంలోని నూతనంగా ఏర్పాటు చేసిన మూడు అంబేద్కర్ చైర్ లతో పాటు మొత్తం 28 అంబేద్కర్ చైర్ లు ఉండగా వీటన్నిటికీ నోడల్ కేంద్రంగా ఏయూ అంబేద్కర్ చైర్ ను ఎంపిక చేయడం దీని అభివృద్ధికి ప్రత్యేక గుర్తింపుగా చెప్పుకోవచ్చు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆలోచన, విజన్, మానవ అభివృద్ధికి డిజిటల్ జర్నలిజం శక్తి అనే అంశం పై నిర్వహించిన సదస్సు లో అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ మేకా జేమ్స్ స్టీఫెన్ మాట్లాడుతూ 2016లో చైర్ స్థాపన జరిగిందన్నారు. 202122లో సవరణ పథకం కింద ఇది మరింత బలోపేతం చేయబడిందని, 22 ఏప్రిల్ 2022న డాక్టర్ అంబేద్కర్ పౌండేషన్ మరియు ఆంధ్ర విశ్వవిద్యాలయం మధ్య జాతీయ స్థాయి ఒప్పందం కుదిరిందని, అప్పటినుంచి వినూత్న కార్యక్రమాలతో మరింత విస్తరిస్తుస్తోందన్నారు. "డిజిటల్ ఇండియా, మానవ అభివృద్ధి, అంతరశాఖ ఆలోచనలు అంబేద్కర్" అనేది అంబేద్కర్ చైర్ లక్ష్యమన్నారు. ఇది సామాజిక న్యాయాన్ని ఆధునిక జ్ఞాన వ్యవస్థలతో కలపడం లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతోందన్నారు. తాను 24 నవంబర్ 2022న చైర్ ప్రొఫెసర్ గా బాధ్యతలు స్వీకరించి అకడమిక్ మరియు పరిపాలనా నాయకత్వాన్ని వహిస్తున్నట్లు చెప్పారు. పరిశోధన, సహకారాలు, అకడమిక్ కార్యక్రమాలు, వనరుల నిర్వహణ వంటి విభాగాల్లో చైర్ అభివృద్ధి చెందిందని, సంబంధిత వ్యవస్థలో ఎంతో నమ్మకాన్ని నింపిందన్నారు. ఈ చైర్ సామర్థ్యాన్ని డాక్టర్ అంబేద్కర్ ఫౌండేషన్ భారత ప్రభుత్వ సామాజిక న్యాయం మరియు సాధికారతను మంత్రిత్వ శాఖ గుర్తించిందని, ముఖ్యంగా, దేశవ్యాప్తంగా గల అన్ని డాక్టర్ అంబేద్కర్ చైర్ కోసం రూపొందించిన నేషనల్ పోర్టల్ కి ఈ




చైర్ జాతీయ నోడల్ కేంద్రంగా గుర్తించారని తెలిపారు. ఐదేళ్ల పాటు నోడల్ అధికారిగా తనను నియమించినట్లు చెప్పారు. పరిశోధన మరియు ఆవిష్కరణలు విషయానికొస్తే ఉద్దానం ప్రాంతంలో దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి (సీ కే డీ) పై క్షేత్ర పరిశోధనలు నిర్వహించామని, ముందస్తు గుర్తింపునకు కృత్రిమమేధ, ఎమ్ఎల్ మోడళ్లను అభివృద్ధి చేశామన్నారు. గ్రామీణ ప్రాంతాల కోసం కృత్రిమమేధ ఆధారిత డిజిటల్ లిటరసీ ప్లాట్ఫాం రూపొందించామని, అగ్రిఐఖి అనే స్మార్ట్ పెస్ట్ మేనేజ్మెంట్ పరికరాన్ని అభివృద్ధి చేసి ప్రారంభించామన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (ఎస్డిజి) స్థానికీకరణపై ఫీల్డ్ డేటాతో అధ్యయనాలు చేపట్టామన్నారు. ఐదు గ్రామాలను దీర్ఘకాలిక పరిశోధన కోసం దత్తత తీసుకున్నామన్నారు. 25కి పైగా పేటెంట్లు దాఖలు చేశామని, దక్షిణాఫ్రికా నుంచి రెండు అంతర్జాతీయ గ్రాంట్లు సాధించమని, భారత్ 8 డిజైన్ రిజిస్ట్రేషన్లు బ్రిటన్ 5ఇండియా 3 పొందామని చెప్పారు. 15కి పైగా స్కోపస్ జర్నల్స్ లో పరిశోధనా పత్రాలు ప్రచురించామన్నారు. ఐదు పుస్తకాలు రచించి, ఐదు సంపుటాలు ప్రచురించామన్నారు. 2022 నుంచి ఇప్పటివరకు 75 పైగా వివిధ కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. గ్లోబల్ రీసెర్చ్ ఎక్సలెన్స్ అవార్డు (పోలాండ్ 2025), యూనివర్సల్ ఐకాన్ అచీవర్ అవార్డు (2024), ప్రొఫైల్ ఇన్వెంటర్ అవార్డు (మొదటి బహుమతి 2024) తదితర ప్రతిష్టాత్మక అవార్డులు సొంతం చేసుకున్నట్టు చెప్పారు. ప్రముఖ ఫ్రీలాన్స్ జర్నలిస్టు క్షేత్రపాల్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞను, ముఖ్యంగా ఒక జర్నలిస్టుగా ఆయన సాగించిన పోరాటాన్ని చాలా లోతుగా విశ్లేషించారు. అంబేద్కర్ కేవలం రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదని, సామాజిక మార్పు కోసం జర్నలిజంను ఒక ఆయుధంగా మలచుకున్న మహనీయుడని కొనియాడారు. సమాజంలో అట్టడుగున ఉండి, మాట వినిపించని వర్గాల కోసం ఆయన మూక్ నాయక్, ఖిబహిష్కృత భారత్ జనత వంటి పత్రికలను ప్రారంభించారని గుర్తుచేశారు. ఈ పత్రికల ద్వారా సామాజిక సమానత్వం, కుల నిర్మూలన మరియు మానవ హక్కుల పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఆయన ఎంతో కృషి చేశారని వివరించారు. ముఖ్యంగా జర్నలిజంలో ఉండాల్సిన విలువలు, నిబద్ధత మరియు ప్రజాపక్షం వహించడం అనేవి అంబేద్కర్ పత్రికా నిర్వహణలో స్పష్టంగా కనిపిస్తాయని ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ ఖిస్టేట్ సోషలిజంఖి (రాజ్య సామ్యవాదం) గురించి ప్రస్తావిస్తూ, ప్రభుత్వం భూమిని మరియు కీలక పరిశ్రమలను తన ఆధీనంలో ఉంచుకుని, సంపదను అందరికీ సమానంగా పంపిణీ చేయడం ద్వారానే ఆర్థిక సమానత్వం సాధ్యమవుతుందని అంబేద్కర్ గట్టిగా నమ్మారని క్షేత్రపాలరెడ్డి చెప్పారు. అలాగే, మహిళల హక్కుల కోసం అంబేద్కర్ చేసిన పోరాటాన్ని వివరిస్తూ, స్త్రీలకు ఆస్తి హక్కు మరియు సమాన గౌరవం కల్పించే ఖిహిందూ కోడ్ బిల్లుఖి కోసం ఆయన తన మంత్రి పదవినే త్యాగం చేశారని గుర్తుచేశారు. ప్రస్తుత కాలంలో డిజిటల్ మీడియా విపరీతంగా పెరిగినప్పటికీ, నాటి అంబేద్కర్ జర్నలిజంలో ఉన్న సామాజిక బాధ్యత మరియు నిష్పాక్షికత నేటి తరం జర్నలిస్టులకు ఎంతో అవసరమని ఆయన ఉద్ఘాటించారు. చివరిగా, అంబేద్కర్ అందించిన ప్రజాస్వామ్య విలువలు మరియు సామాజిక న్యాయం అనేవి కేవలం ఒక వర్గానికి పరిమితం కాకుండా, యావత్ భారతదేశ పురోగతికి పునాదులని క్షేత్రపాలరెడ్డి తన మాటల ద్వారా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం లోని పలు విభాగాలకు చెందిన పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనగణనపై మూడవ బ్యాచ్‌కి పద్మనాభంలో శిక్షణ ప్రారంభం

**పద్మనాభం,ఏప్రిల్ 21,ప్రభాతవార్త**



భారత ప్రభుత్వం చేపట్టిన జనగణన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో మూడవ బ్యాచ్‌కి శిక్షణా కార్యక్రమంను ఇనచార్జి తహాశీల్దారు చంద్రశేఖర్ ప్రారంభించారు. అనంతరం జనగణనకి సంబందంచి సూపరవైజర్లకి, ఎన్యుమరేటర్లకు ఉపాధ్యాయులు అప్పారావు, గణేషలు రెండు దశలలో జరిగే జనగణన, ఇండ్ల గణనకి సంబందంచి పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ మరో రెండు రోజులు జరుగుతుందని చంద్రశేఖర్ చెప్పారు.

## కోనేరు,కళ్యాణ మండపం ఏర్పాటుకు సహకరించాలని వినతి అందజేత

**మాధవధార, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**



గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజును,ఎమ్మెల్యే అతిధి విజయలక్ష్మి గజపతి రాజు విశాఖ నార్త్ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు విజయనగరంలో గల వారి నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసారు.నార్త్ పరిధిలో గల వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయం గూర్చి ఆలయ ఈఓ ప్రసాద్ అర్చకులు శేషాచార్యుల స్వామితో కలిసి వివరించారు.ఆలయంకు కోనేరు,కళ్యాణవేదిక లేక పలు పూజ కార్యక్రమాలకు ఇబ్బందులు ఎదుర్కొంట్టునట్టు వివరించారు.ఏప్రిల్ 11వ తేదీన దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి,విశాఖ జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి,ఎమ్మెల్యే అతిధి విజయలక్ష్మి గజపతి రాజు ఆలయాన్ని సందర్శించిన్నప్పుడు నేరుగా పరిస్థితి చూపించినట్టు తెలిపారు.ఆలయం సమీపంలో ఉన్న సింహాచలం దేవస్థానం స్థలంలో కోనేరు,కళ్యాణ మండపం నిర్మాణ అవసరాన్ని వివరించి ఆ స్థలంలో కోనేరు,కళ్యాణ మండపం ఏర్పాటు చేసేలా సహకరించాలని వినతి అందజేశారు.దీనిపై అశోక్ గజపతి రాజు సానుకూలంగా స్పందించి,అవసరమైన స్థలం కేటాయించేందుకు ప్రయత్నం చేస్తామని తెలిపినట్టు ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు తెలిపారు.

## అనంతపద్మనాభస్వామి కొండపై ఎట్టకేలకు మరుగుదొడ్ల సౌకర్యం

**పద్మనాభం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**



పద్మనాభం గ్రామంలో వెంచేసియున్న అనంతపద్మనాభస్వామి కొండపై భక్తుల సౌకర్యార్థం పాలకులు ఎట్టకేలకు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించారు.అనంతుని కొండకి గత సంవత్సరం ఘాట్ రోడ్డు నిర్మాణం పూర్తి కావడంతో కొండపైన భక్తుల రద్దీ పెరిగింది.దీంతో కొండపైన మరుగుదొడ్లు లేకపోవడంతో ముఖ్యంగా మహిళలు చాలా ఇబ్బందులు పడేవారు. దీంతో మండల అధికారులు స్వచ్ఛభారత్ నిధులు ఆరు లక్షల రూపాయలతో మహిళలకి మూడు,పురుషులకి మూడు మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టారు.ఈనెలాఖరికి వీటి నిర్మాణం పూర్తవుతుందని ఆర్ డబ్ల్యు ఎస్.ఎఈ చెప్పారు. అలాగే కొండ దిగువన ఉన్న కుంతీమాధవస్వామి కళ్యాణ మండపం వద్దకూడా మూడు లక్షల రూపాయలతో రెండు మరుగుదొడ్లను నిర్మిస్తున్నట్లు ఆయన చెప్పారు.

## సింహాద్రి అప్పన్న చందనోత్సవంలో మోడేకుర్తి సేవలు

**గాజువాక,ఏప్రిల్ 21,ప్రభాతవార్త**




సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామి వారి చందనోత్సవ వేళ భక్తుల రద్దీని క్రమబద్ధీకరించడంలోనూ, వారికి దిశానిర్దేశం చేయడంలోనూ గాజువాకకు చెందిన ప్రముఖ రచయిత, రేడియో ఆర్టిస్ట్ మోడేకుర్తి వీరవేంకట సత్యనారాయణ అందించిన సేవలు ప్రశంసలందుకున్నాయి. ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం రాత్రి 9 గంటల వరకు నిరంతరాయంగా తన గళాన్ని వినిపించారు. సుమారు 19 గంటల పాటు ఏకధాటిగా భక్తులకు సూచనలు ఇస్తూ అండగా నిలిచారు. మైక్ ద్వారా భక్తులకు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు చెబుతూనే, తప్పిపోయిన వారి వివరాలను అనౌన్స్ చేస్తూ కుటుంబ సభ్యులను కలిపారు. స్వామివారి వైభవాన్ని, చందనోత్సవ విశిష్టతను తనదైన శైలిలో వివరిస్తూ భక్తుల్లో భక్తి భావాన్ని నింపారు. గత ఐదేళ్లుగా చందనోత్సవం, గిరిప్రదక్షిణ, వైకుంఠ ఏకాదశి వంటి ప్రధాన పర్వదినాల్లో ఆయన తన సేవలను ఉచితంగా అందిస్తున్నారు. సత్యనారాయణ నిబద్ధతను గుర్తించిన దేవస్థానం అధికారులు, పోలీస్ యంత్రాంగం ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

## తిరుపతిలో ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలు

**గాజువాక,ఏప్రిల్ 21,ప్రభాతవార్త**



తిరుపతిలో ఈ నెల 26 నుంచి 28 వరకు జరగనున్న ఏఐటీయూసీ 18వ రాష్ట్ర మహాసభల గోడపత్రికను మంగళవారం కాకరలోవ జంక్షన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాండ్రేగుల సత్యాంజనేయ మాట్లాడుతూ.. కాంట్రాక్టు కార్మికులకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని, లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కే.సత్యనారాయణ రెడ్డి, టీ.కామేశ్వరరావు, బి.వెంకట్ రామకృష్ణ, రాంబాబు పాల్గొన్నారు.

## పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి రాష్ట్ర పండుగను ఘనంగా నిర్వహించాలి

- ఉత్సవ, కమిటీ ఆలయ కమిటీ సభ్యుల సమీక్షలో జిల్లా కలెక్టర్ టి.నిశాంతి
- ఉత్సవ కమిటీ అధ్యక్షురాలుగా గిడ్డి ఈశ్వరి ఎన్నిక. గిడ్డి ఈశ్వరి రూ.ఒక లక్ష విరాళం
- జిల్లా కలెక్టర్ రూ. 50 వేలు, జాయింట్ కలెక్టర్ రూ.10 వేలు విరాళం. మే 17,18,19 తేదీల్లో అమ్మవారి జాతర:

**పాడేరు,ఏప్రిల్21, ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం.. మన్యప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అవ ్మవారి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో, ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించాలని ఉత్సవ, ఆలయ కమిటీ, వర్తక, ఉద్యోగ, ప్రజా సంఘ సభ్యులతో ఏర్పాట్లు పై జిల్లా కలెక్టర్ టి. నిశాంతి సమీక్షా సమావేశం నిర్వహించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అమ్మవారి ఆలయ కమిటీ మరియు ఉత్సవ కమిటీ సభ్యులతో రెండవ ఉత్సవ ఏర్పాట్ల కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణకు సంబంధించి పలు కీలక అంశాలను చర్చించారు. పాడేరు శ్రీ మోదకొండ అమ్మవారి పండుగను రాష్ట్ర పండుగగా నిర్వహించనున్నందున, అమ్మవారి పండుగను ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర స్థాయి వేడుకలకు అనుగుణంగా ఘనంగా ఉత్సవం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని అధికారులను, కమిటీ సభ్యులను కోరారు. ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లకై పది లక్షల రూపాయలు విడుదల చేసిందని, ఏర్పాట్లకి సంబంధించిన శాఖలకు విడుదల చేసామని ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు కలెక్టర్ తెలియజేశారు. ఉత్సవాల పర్యవేక్షణ కోసం ఈ సమావేశంలో నూత్ననగా కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఉత్సవ కమిటీ అధ్యక్షురాలుగా సభ్యులందరూ కలిసి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరిని ఆలయ, ఉత్సవ కమిటీ సమావేశంలో పాల్గొన్న వార్తక, వాణిజ్య, ఉద్యోగ సంఘాలు పాల్గోని జిల్లా కలెక్టర్ సమీక్షము సభ్యులందరు ఆకగ్రీవంగా ఎన్నుకొని అమోదించారు. అనంతరం ఉత్సవ కమిటి అధ్యక్షురాలు మాట్లాడుతూ ప్రతికమిటీ సభ్యుడు, అధికారులు, ఉద్యోగస్తులు,వివిధ సంఘాలు, మార్కెట్ వర్తక సంఘాల వారికి ధన్యవాదాలు తెలుపుతూ, మీరంతా బాధ్యతాయుతంగా పనిచేసి ఉత్సవాల విజయవంతానికి కృషి చేయాలని గిడ్డి ఈశ్వరి కోరారు. భక్తులకు సౌకర్యాలకు సంబంధించి సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కోసం తాగునీరు, క్యూ లైన్లు, ప్రసాదం మరియు ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయించారు. వివిధ శాఖల అధికారులు, కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేసి పండుగను సక్రమంగా, సజావుగా,ప్రశాంతంగా, వైభవంగా నిర్వహించాలని కోరారు. ఉత్సవ కమిటీతో ఏర్పాట్లపై నిర్లక్ష్యం లేకుండా అధికారులు,కమిటీ సభ్యులు సమన్వయంతో ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అలాగే ఆలయ కమిటీ సభ్యులకు అమ్మవారి అలంకరణతో పాటు, బైటనుండి వచ్చిన భర్తలకు ప్రసాదాలు పంపిణీ,క్యూ లైన్ ఏర్పాటు, వి వి ఐ పి లకుఅమ్మవారి దర్శనం, ప్రోటోకాల్ ఏర్పాట్లు భక్తులకు ఇబ్బందులు వి ఐ పి లకు దర్శన ఏర్పాటు సక్రమంగా చూసుకోవాలని కోరారు.

## మచ్చలేని మహనీయుడు సియం చంద్రబాబు

**ముంచంగిపుట్టు ఏప్రిల్ 21 (ప్రభాతవార్త)**



గతం లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ని గత ప్రభుత్వం లో అక్రమంగా అన్యాయం గా స్కిల్ డెవలప్మెంట్ కేష్ లో అరెస్ట్ చేసిన నేపథ్యంలో.. ముంచంగిపుట్టు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రబాబు నాయుడు నిర్దోషిగా తేలి మళ్లీ సీఎం అయితే ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కలు తీర్చుకుంటామని. అప్పట్లో ముంచంగిపుట్టు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మొక్కుకున్నారు. ఈయన పద్యంలో మంగళవారం కరీముక్కిపుట్ పంచాయతీ గ్రామం లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ మా భైరవ దేవత వద్ద మండల టిడిపి పార్టీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ సంధ్య,మాజీ అరకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పాంగి శాస్త్రి బాబు, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ రాణాసింగి నిలకంఠం పాత్రో ఆధ్వర్యంలో మండలంలో టిడిపి నాయకులంతా ప్రత్యేక పూజలు నిర్వహించి,మొక్కులు తీర్చుకొన్నారు,ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ. 201419 టీడీపీ ప్రభుత్వం హయాంలో నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన ఏపీ ఎస్ ఎస్ డి సి కేసులో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ ప్రేరేపిత ఆరోపణలు చేసి. రూ. 371 కోట్ల స్కాం జరిగిందని తప్పుడు ప్రచారం చేసి,చంద్రబాబు నాయుడు ని గత ప్రభుత్వం అన్యాయంగా అక్రమంగా 53 రోజులు అరెస్టు చేసారని. అయినా చంద్రబాబు నాయుడు మీద వచ్చిన ఆరోపణల్లో ఎలాంటి వాస్తవాలు లేవని ఏసీబీ కోర్టు తేల్చి చెప్పిందని. సిఐడి దర్యాప్తులో అవినీతి జరిగినట్లు ఆధారాలు లేవని, ఇది"మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్ (తప్పుడు అవగాహనతో పెట్టిన కేసు) అని పేర్కొంటూ కేసును మూసివేసిందని. ఈ కేసులో ఎలాంటి నిధుల దుర్వినియోగం జరగలేదని సీఐడీయే స్వయంగా ఒప్పుకుని కోర్టుకు నివేదిక ( క్లోజర్ నివేదిక) సమర్పించిందని. న్యాయస్థానం దానిని ఆమోదించిదని . న్యాయం గెలిచి మచ్చలేని చంద్రుడిగా, నారా చంద్రబాబు నాయుడు చరిత్ర లిఖించిన నాయకుడిగా మరోసారి ముఖ్యమంత్రి అయ్యారని పార్టీ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమం లో ముంచంగిపుట్టు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గడ్డంగి రామూర్తి, మాజీ అరకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పాంగి శాస్త్రి బాబు, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ రాణాసింగి నిలకంఠం పాత్రో, మాజీ మండల అధ్యక్షులు కిల్లో బలరాం, మాజీ వైస్ ఎంపీపీ రేయ్యాలా కొండలరావు, పిఏసిడైరెక్టర్ రోబ్బ గణపతి, పార్టీ నాయకుడు నాయకం శంకర్, గొల్లోరి రఘునాథ్,మట్టం రఘుపతి పడల్, కూడా సుబ్రహ్మణ్యం, పెనుమాలు చిరంజీవి, ఎన్ గోపాల్ రావు, ఎన్ అనిల్, మత్స్యరాజు, భగీరథ, కామేష్, రాజు, నాగేష్, త్రీనాథ్, ఎం పరుశురాం, వి జగదీష్, నాగేష్,జే గంగాధర్, మండి ప్రభాకర్, చెట్టి నవీన్ కుమార్, పాంగి హరీష్, మల్లి, బాలన్న, రూప, సింహాచలం, గురుమూర్తి, కృష్ణ పాత్రో, చంద్ర పాత్రో, ధనుర్జాయ్, సిద్ధ, మంగళన్న పరమేష్, అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## మాధవధార తోటలలో చెట్లకు నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

**మాధవధార, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**



జీవీఎంసీ 51వ వార్డు మాధవధార నుంచి కళింగ నగర్ కు లో వెళ్లే మార్గంలో దారిలో ఉన్న తోటలలో ఉన్న చెట్లకు, వ్యర్థాలకు మంగళవారం ఉదయం గుర్తు తెలియని కొందరు వ్యక్తులు నిప్పు పెట్టారు.దింతో దట్టమైన పొగ,పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి.మంటలు గమనించిన ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏఈ విద్యుత్ సరఫరా నిలిపివేశారు.వెంటనే స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలం చేరుకుని మంటలను అదుపులో తీసుకొని వచ్చారు. మంటలు అదుపులోకి రావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. సమయానికి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు అంటున్నారు. అయితే జలధార,మాధవధార,స్మశాన వాటిక వద్ద అల్లరి మూకలు మద్యం సేవించడం, అసాంఘిక కార్యకలాపాలు చేయడం జరుగుతుందని పోలీసులు బీట్ పెంచాలని స్థానికులు కోరుతున్నారు.ఒక పక్క వేసవి వేడితో పాటుగా మంటలు నుంచి వస్తున్న వేడికి చుట్టూ పక్కల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

## పోషకాహారంపై అవగాహన

**గాజువాక,ఏప్రిల్ 21,ప్రభాతవార్త**




చిన్నపిల్లలు, గర్భిణులు, బాలింతలు పోషకాహార లోపానికి గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఐసీడీఎస్ ప్రతినిధులు సూచించారు. "పోషణ్ పఖ్వాడ్లా"లో భాగంగా మంగళవారం 68వ వార్డు కాళికా నగర్ అంగన్వాడీ కేంద్రంలో "కళా జాతర్ల నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంట్లో దొరికే ఆహార పదార్థాలతో సమతుల్య ఆహారం తయారు చేసుకునే విధానంపై అవగాహన కల్పించారు. అలాగే బాల్య వివాహాలను నిరోధించాలని, పిల్లల కోసం"నో స్క్రీన్ అవర్ పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సిబ్బంది రుక్సానా బేగం, జయ, రేవతి, రోజా తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పైడిమాంబ ఉత్సవాలు

**గాజువాక,ఏప్రిల్ 21,ప్రభాతవార్త**



72వ వార్డు పాతకర్నవానిపాలెంలో గ్రామదేవత శ్రీ పైడిమాంబ అమ్మవారి పండుగను మంగళవారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా జరిగిన తొలి పూజలో బీజేపీ గాజువాక ఇంచార్జ్ డాక్టర్ కరణంరెడ్డి నరసింగరావు, జ్యోతి దంపతులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సనాతన ధర్మాన్ని అనుసరిస్తూ పూర్వీకుల నాటి సంప్రదాయాలను కాపాడుకోవడం అభినందనీయమని కేఎన్ఆర్ పేర్కొన్నారు. సాయంత్రం చిన్నారుల వేషధారణలు, సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సిరసపల్లి అప్పారావు, కరణం కనకారావు, గొంతిన దేముడు తదితరులు పాల్గొన్నారు.

## కోన తాతారావును పరామర్శించిన కరణంరెడ్డి నరసింగరావు

**గాజువాక,ఏప్రిల్ 21,ప్రభాతవార్త**



కాలు గాయంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డిసిసిబి) చైర్మన్, జనసేన గాజువాక నియోజకవర్గ ఇంచార్జ్ కోన తాతారావును బిజెపి రాష్ట్ర మీడియా ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు (కేఎన్ఆర్) మంగళవారం పరామర్శించారు. స్థానిక ఆర్.కే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తాతారావును కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ.. నిత్యం ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే తాతారావు గారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శలో బిజెపి జిల్లా కార్యదర్శి సోంబాబు, నాయకులు కృష్ణారెడ్డి, రాజశేఖర్, జనసేన నాయకులు సోమశేఖర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న,ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేక దళారుల బారినపడి నష్టపోతున్న రైతులు

**పద్మనాభం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**





మండలంలో పలు గ్రామాలలో ఇటీవల రబీసీజనులో వేసిన మొక్కజొన్న, వరి పంటలకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో పాలకులు, అధికారులు విఫలమయ్యారు. దీంతో రైతులు దళారుల బారిన పడి ఆర్థికంగా నష్టపోతున్నారు. కృష్ణాపురం, మద్ది, అయినాడ, బొత్స పేట, తాళ్లవలస, పాండ్రంగి, కోరాడ,పద్మనాభం, ఇసుకలపాలెం, పొట్నూరు, నర్సాపురం, గెద్దపేట, విలాసఖానపాలెం, పల్లి, గ్రామాలలో మొక్కజొన్న, వరిపంటలను అధిక విస్తీర్ణంలో సాగుచేసారు.ప్రస్తుతం ఈ పంటలు కోతలు, నూర్పులు ముమ్మరంగా అవుతున్నాయి.ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో గింజలను పంటపొలాల మధ్యన వేసి వ్యాపారుల కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. ఇదే అదునుగా రైతుల అవసరాన్ని ఆసరాగ చేసుకొని క్వింటా ధాన్యం 1600 కి, క్వింటా మొక్కజొన్నలను 1100 రూపాయలకు అడుగుతున్నారు. వేరేగతి లేక దళారులకి ఇవ్వవలసి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమపైన ఎందుకింత కక్ష అని రైతులు మండిపడుతున్నారు.

## విశాఖలో భారీగా వేసవి క్రీడా శిబిరాలు

- పశ్చిమ ఎమ్మెల్యే పి.జి.వి.ఆర్ నాయుడు - జీవీఎంసీ ఆధ్వర్యంలో 33 క్రీడల్లో శిక్షణ
- విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి దోహదం

**విశాఖపట్నం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**



నగరంలోని విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి జీవీఎంసీ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో వేసవి క్రీడా శిక్షణా శిబిరాలు నిర్వహించనున్నట్లు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ పి.జి.వి.ఆర్ నాయుడు తెలిపారు. ఈ శిబిరాలు విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ పల్లి నల్లనయ్య అధ్యక్షతన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో మంగళవారం జరిగిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఆర్. జూన్ గాల్యోట్ రోడ్రిగ్స్, పలు క్రీడా సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులకు క్రీడలు, యోగా, పెయింటింగ్, సాంస్కృతిక కార్యక్రమాల్లో శిక్షణ ఇవ్వాలని సూచించారు. నగరంలోని అన్ని వార్డుల నుంచి విద్యార్థులు పాల్గొనేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. అదనపు కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సహకారంతో నగరంలో 33 రకాల క్రీడల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, కబడ్డీ, చెస్, జూడో, కరాటే, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, యోగా వంటి విభాగాల్లో శిక్షణ అందించనున్నట్లు చెప్పారు. శిబిరాల నిర్వహణకు అవసరమైన క్రీడా మైదానాలు, శిక్షణ నిపుణుల వివరాలు, పాల్గొనే విద్యార్థుల సంఖ్యపై క్రీడా సంఘాలు సూచనలు ఇవ్వాలని కోరారు. అలాగే క్రీడాకారులకు తాగునీరు, నీడ వంటి కనీస సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ తరఫున డీఎస్‌డీఓ ఆర్. జూన్ గాల్యోట్ రోడ్రిగ్స్ మాట్లాడుతూ ఈ శిబిరాల నిర్వహణలో పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

## ఈదురుగాలులతో వర్ష బీభత్సం

**గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 21 (ప్రభాతవార్త)**



అల్లూరి సీతారాముల జిల్లా జీకేవీధి మండలంలో ఈదురుగాల వర్షం బీభత్సం సృష్టించింది. మంగళవారం మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రత అధికంగా ఉండి ఒక్కసారిగా వాతావరణం మారి మబ్బులు కమ్ముకుని వర్షం ప్రారంభమైంది. ఈదురు గాలులు తో సుమారు రెండు గంటలపాటు వర్షం కురిసింది.




## ఉన్నత పాఠశాలలో ఇంటర్నేషనల్ ఉమెన్స్ హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రాం

**పాయకరావుపేట ఏప్రిల్ 21 ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్, నర్సీపట్నం ఎస్ డి పి ఓ పి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఈరోజు పాయకరావుపేట పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ జి. అప్పన్న ఆధ్వర్యంలో ఎస్సై పురుషోత్తం ,స్టేషన్ సిబ్బంది పాయకరావుపేట బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు కొత్త క్రిమినల్ చట్టాలు , ఫోక్సో యాక్ట్, సైబర్ ఫ్రాడ్ కేసుల గురించి అవేర్నెస్ కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాడ నరసాపురంలో సార్డ్స్ సంస్థ మరియు శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**(రాంబిల్లి ఏప్రిల్ 21 ప్రభాతవార్త)**



రాంబిల్లి మండలం వాడ నరసాపురం గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు, సార్డ్స్ ఎన్జీవో మరియు శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ చింతకాయల ఎర్రయ్య సహకారంతో ఈ శిబిరాన్ని స్థానిక ఎంపీ యుపి పాఠశాలలో నిర్వహించారు, ఈ శిబిరానికి వచ్చిన 70 మంది రోగులకు డాక్టర్ సత్యవతి కంటి పరీక్షలు నిర్వహించారు, వీరిలో 15 మంది రోగులకు శస్త్ర చికిత్సలు నిమిత్తం విశాఖపట్నం లో ఉన్న శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రికి తీసుకెళ్లారన్నారు, ఈ సందర్భంగా సార్డ్స్ ఎన్జీవో జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి. మంగమ్మ మాట్లాడుతూ మత్స్యకార గ్రామాలలో ఉన్న ప్రజలు సముద్రంలో వేటకు వెళ్లడం వలన కంటి చూపు మందగిస్తుంది కావున ఈ ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ కారే రాముడు, శంకర్ ఫౌండేషన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సతీష్ పాఠశాల ప్రధానోపాధ్యాయని సావిత్రి, ఎస్ఎంసి చైర్మన్ వాసుపల్లి తేజ, ఆర్ వై డి ఎస్ సూరాడ నూకరాజు, చింతకాయల కోదండరావ్, బాల పరమేశ్వరరావు, చోడిపల్లి మంగరాజు, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు కారే నాని, టిడిపి గ్రామ అధ్యక్షులు వాసుపల్లి సూరి, కారే రాముడు, గగన్, మళ్లీ, మైలపల్లి నూకరాజు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లా సహకారంతో అగనంపూడి ఏరియా ఆసుపత్రి

**- టాటా హోమి బాబా క్యాన్సర్ ఆస్పత్రి వద్ద తృప్తి - క్యాంటీన్లు త్వరలో ఏర్పాటు**

**అగనంపూడి, ప్రభాతవార్త**



అగనంపూడి ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెంట్ డాక్టర్ పి గోపికృష్ణ ని తృప్తి క్యాంటీన్ కోఆర్డినేటర్ ఎస్ వెంకటేశ్వరరావు, ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ కలిసి జీవీఎంసీ యు సి డి ప్రాజెక్టర్ డైరెక్టర్ మంజూరు చేసిన ఏరియా ఆసుపత్రి తృప్తి క్యాంటీన్ ఏర్పాటు ఆర్డర్స్ అందజేయడం జరిగినది. డా పి గోపికృష్ణ మాట్లాడుతూ ఇటీవల గాజువాక ఎమ్మెల్యే, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ పల్లా శ్రీనివాసరావుని కలిసి ఆసుపత్రి లో ఉన్న రోగులు సహాయకులకు క్యాంటీన్ అవసరమని ఆయన దృష్టికి తీసుకొని వెళ్లడంతో పల్లా శ్రీనివాసరావు సానుకూలంగా స్పందించి తృప్తి క్యాంటీన్ ఏర్పాటు చేస్తామన్నారు ఇచ్చిన మాట ప్రకారం తృప్తి కాంటీన్ శాంక్షన్ చేయడం జరిగిందని, ఆయనకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. తృప్తి క్యాంటీన్ కోఆర్డినేటర్ ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జీవీఎంసీ ద్వారా తృప్తి క్యాంటీన్లో అగనంపూడి ఏరియా ఆసుపత్రి, హోమి బాబా క్యాన్సర్ ఆస్పత్రి వద్ద ఏర్పాటుకు మంజూరు అయిందని ఏరియా ఆసుపత్రి అగనంపూడి బస్ స్టాప్ ప్రక్కన జీవీఎంసీలు వారు త్వరగా స్థలము ఏర్పాటు చేస్తే తృప్తి క్యాంటీన్ ఏర్పాటు చేస్తామని అన్నారు. బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ పల్లా శ్రీనివాసరావుకి స్థానిక కూటమి నాయకులు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్లు స్థానిక ఆసుపత్రిలో రోజుకి 600 ఓపీలు నెలకు 170 మంది డెలివరీస, చుట్టుపక్కల వాహనలు ప్రమాదాలు జరిగిన క్షేత్రగాత్రులు ఆసుపత్రికి వస్తున్నారని రోగులు సహాయకులకు దగ్గర్లో క్యాంటీన్ లేక భోజనానికి చాలా ఇబ్బంది పడుతున్నారని కావున క్యాంటీన్ ఏర్పాటు చేయమని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్ళగా ఆగనంపూడి ఏరియా ఆసుపత్రికి,టాటా హోమి బాబా ఆస్పటల్ వద్ద తృప్తి క్యాంటీన్లో ఏర్పాటుకు చర్యలు తీసుకున్నందుకు స్థానిక పుర ప్రజల ప్రజలు తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని అన్నారు. జీవీఎంసీ వారు త్వరగా స్థలం కేటాయించాలని కోరారు. ఏరియా ఆసుపత్రి ఏవో డివి రవిరాజ్ స్థానిక టిడిపి నాయకులు వడ్డాది శ్రీనివాసరావు, బండారు చందు రమేష్, పలక అచ్యుత్ పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయ ప్రతిష్టా కార్యక్రమం

**(ఎస్ రాయవరం ఏప్రిల్ 21 ప్రభాతవార్త)**



గురజాడ జన్మస్థలం ఎస్ రాయవరం గ్రామంలో ఈనెల 26వ తేదీన జరగనున్న శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయ ప్రతిష్టా కార్యక్రమానికి శ్రీ పూర్ణపుష్కల అయ్యప్ప సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు, అఖిలభారత అయ్యప్ప చిన్ముద్ర ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్. పైల ఆదిమోహన్ రెడ్డి ని ఆహ్వానించారు. ఉత్తరాంధ్ర ఏకశిల పదునెట్టాంబడి అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ ప్రతినిధి సోమిరెడ్డి రాజు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పైల ఆది మోహన్ రెడ్డి తో ప్రారంభోత్సవంలో భాగంగా పూజా కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయ ప్రతిష్ట మహోత్సవానికి సంబంధించి పోస్టర్ ను ఆవిష్కరించారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే..

**ఎలమంచిలి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**




పట్టణంలోనే స్థానిక శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో ప్రైమరీ, ప్రీ ప్రైమరీ విద్యార్థులకు మంగళవారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూకేజీ నుండి ఒకటో తరగతి వచ్చిన విద్యార్థులకు ప్రైమరీలు ఐదో తరగతి నుండి ఆరో తరగతిలో ప్రవేశించిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ను పాఠశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ఇంచార్జ్ గోపీనాథ్, డీన్ దత్తు, అసిస్టెంట్ డీన్ శ్రీను, సి బ్యాచ్ ఇంచార్జ్ లోవేశ్వరరావు, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ భవాని, ప్రైమరీ ఇన్చార్జి శ్రీలక్ష్మి, ఏవో ప్రకాష్, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటనతో మేల్కొన్న అధికారులు

**: రహదారులపై గుంతలు పూడ్చివేత**

**(రాంబిల్లి ఏప్రిల్ 21 ప్రభాతవార్త)**



రాంబిల్లి మండలం జిరాయితి చింతువా పంచాయతీ లో ఈనెల 23 వ తేదీన రెన్యూ సోలార్ పరిశ్రమ భూమి పూజ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రానున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం రహదారులలో ఏర్పడ్డ గుంతలను పూడ్చుతున్నారు, గత కొన్నేళ్లుగా వెంకయ్యపాలెం,గజ రెడ్డిపాలెం, లోవపాలెం గ్రామాల రహదా రులు పచ్చికలు, గుంతలు, తుప్పలు,పేరుకుపోవడంతో వాహనదారులు నిత్యం ప్రమాదాల బారిన పడేవారు, సీఎం రాకతో ఇప్పుడు ఆ రహదారులకు మోక్షం లభించిందన్నారు, ప్రజలు ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న వినిపించుకోలేదని గ్రామస్తులు వాపోయారు, ఈ విధంగా అయినా గుంతల మయమైన రహదారులకు మరమ్మతులు జరగడం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## మధ్యాహ్న భోజన పథకం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సిఐటియు పిలుపు

**(అచ్చుతాపురం ఏప్రిల్ 21 ప్రభాతవార్త )**



మధ్యాహ్న భోజన పథకాన్ని స్మార్ట్ కిచెన్ల పేరుతో ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని సిఐటియు మండల కన్వీనర్ కూండ్రపు సోమునాయుడు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత 23 సంవత్సరాలుగా అతి తక్కువ గౌరవ వేతనాలతో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులు పేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో భోజనం వండి పెడుతున్నారని తెలిపారు. అలాంటి కార్మికుల ఉపాధిని ప్రమాదంలోకి నెట్టే విధంగా పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించడం అన్యాయమని అన్నారు.ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్మార్ట్ కిచెన్ విధానాన్ని ప్రవేశపెట్టి ఒకేచోట వండి పాఠశాలలకు సరఫరా చేసే యోచనలో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ చార్జీలు సరిపోకపోవడం, బిల్లులు ఆలస్యంగా రావడం వంటి సమస్యలున్నప్పటికీ కార్మికులు అప్పులు చేసి విద్యార్థులకు వేడివేడిగా ఆహారం అందిస్తున్నారని వివరించారు. అయినప్పటికీ వారి జీతాలు సంవత్సరాలుగా పెరగకపోవడం బాధాకరమని అన్నారు.మధ్యాహ్న భోజన పథకం వల్ల పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగడం, డ్రాప్అవుట్లు తగ్గడం, ముఖ్యంగా బాలికల విద్యాభ్యాసం మెరుగుపడుతున్నదని ప్రభుత్వం స్వయంగా అంగీకరించిందని గుర్తుచేశారు. అలాంటి పథకాన్ని ప్రైవేటీకరించడం ద్వారా పేద విద్యార్థులను విద్య నుంచి దూరం చేసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.స్మార్ట్ కిచెన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ చలో కలెక్టర్ కార్యాలయం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు జి. సత్యవతి, కె. రామలక్ష్మి, పి. సత్యవతి, జి. పోలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## డిసిసిబి చైర్మన్ కోన తాతరావును పరామర్శించిన పిఎసిఎస్ అధ్యక్షులు.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



ప్రమాదవశాత్తు కాలుకు గాయమై గాజువాక ఆర్కే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కోనతాతారావును పాయకరావుపేట నియోజకవర్గంలో ఉన్న పిఎసిఎస్ అధ్యక్షులు పరామర్శించారు. మంగళవారం ఆస్పత్రికి వెళ్లి చైర్మన్ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో నక్కపల్లి, ఎస్. రాయవరం మండలాల పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి, గుర్రం రామకృష్ణ, తుంపాల నాగేశ్వరరావు, పవన్ తదితరులు ఉన్నారు.

## డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ ఆరోగ్యం త్వరగా కోలుకోవాలి: జనసైనికులు

**(ఎస్ రాయవరం ఏప్రిల్ 21 ప్రభాతవార్త )**



మండలంలో అడ్డరోడ్డు తిమ్మాపురం గ్రామంలో జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని జనసేన పార్టీ నాయకులు మరియు జనసైనికుల ఆధ్వర్యంలో ప్రధాన కూడలి అడ్డురోడ్డులో గల శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో మంగళవారంప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సానాపతి బాబురావు మాస్టారు, అప్పికొండ లోవరాజు,గుర్రం ధన, యర్రా మాధవ, యర్రా శ్రీను, తోట రాజు,కోన దుర్గా ప్రసాద్, గుర్రం శ్రీను,అర్జిల్లి శ్రీనివాస్,శానాపతి సత్తిబాబు, బొండా కృష్ణ,గోళ్ళ సురేష్, దుర్గాప్రసాద్, బొడ్డా నవీన్,శానాపతి దొరబాబు,నాగేంద్ర, సరసా శేషు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపల్లిలో బడి పిలుస్తోంది కార్యక్రమం

**కశింకోట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**




బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా నేడు నర్సింబిల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం కార్మికులతో ఉపాధ్యాయులు సమావేశమై ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న ఉత్తమ విలువల విద్యను గూర్చి తెలియజేస్తూ బాలబాలికలు అందరిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించవలసిందిగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుజాత, అప్పారావు, శ్రీనివాసరావు, రమేష్, కాశి పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

**కశింకోట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**

మండలంలోని పరవాడ పాలెం ఎంపీ యూపీ స్కూల్లో, అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ బిమరశెట్టి రామకృష్ణ (రాంకీ) జన్మదిన పురస్క రించుకొని, జనసేన నాయకులు బలిజ ముసలి నాయుడు ఆధ్వర్యంలో విద్యార్థు లకు, పుస్తకాలు, పరీక్ష అట్టలు, పెన్నులు, పెన్సిల్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముసిలి నాయుడు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆశీస్సులతో పుట్టినరోజు జరుపుకుంటున్న అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బీమర శెట్టి రామకృష్ణ (రాంకీ) కి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరాధన ఆశ్రమంలో "రాంకీ" పుట్టినరోజు వేడుకలు

**అనకాపల్లి, ప్రభాతవార్త**



అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామకృష్ణ (రాంకీ) పుట్టినరోజు సందర్భంగా షీలానగర్ ఆరాధన ఆశ్రమంలో మంగళ వారం పిల్లలతో ముందుగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. అనంతరం కేక్ కటింగ్ చేయించి అందరికి స్వీట్స్ అందజేశారు.ఉదయం ఆల్పా హారం ఏర్పాటు చేసి పిల్లలకు కావలసిన స్టేషనరీ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సియ్యాధుల అచ్చుతకుమార్ చిన్నారులు, ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

## రెండు ఫోటోలు విధానం రద్దు చేసే వరకు పోరాడుతాము

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎంసత్యనారాయణ**

**(ఎస్ రాయవరం ఏప్రిల్ 21 ప్రభాతవార్త )**



వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి కూలీల సమస్యలపై బంగారం పాలెం పెదఉప్పలం,లింగరాజుపాలెం వెంకటాపురం, గ్రామాలలో మంగళవారం ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎంసత్యనారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చట్టం ప్రవేశపెట్టినప్పుడే వారం రోజుకు ప్లేసులు, 15 రోజులు పేమెంట్ చెల్లిస్తానన్నారు.చెల్లించన పక్షంలో వడ్డీతో కూడిన డబ్బులు ఇస్తామని చట్టంలో చెబుతున్న 12 వారాల నుంచి ఉపాది హామీ బకాయిలు పేరుకుపోయిఉపాధి కూలీలు ఆకలితో అర్థాకులతో జీవిస్తున్న కడుపుమంటతో పనికొస్తున్న సరే ప్రభుత్వం నిమ్మక నిరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని వడ్డీతో కూడిన బకాయిలను వెంటనే విడుదల చేసి ఉపాధి కూలీల ఆదుకోవాలని గతంలో వలె ఎండలు విస్తారంగా కాస్తున్నాయి కాబట్టి సమ్మరి అలవెన్స్,గుణపాంకి, తట్టకు డబ్బులు వచ్చేవని ఉపాధి కూలీలకు వడ దెబ్బ తగలకుండా టెంట్,పందిరి ఏర్పాటు చేయాలని పని ప్రదేశంలో మజ్జిగ లాంటిది ఏర్పాటు చేయాలని రెండు ఫోటోలు విధానం వల్ల సమయం వృధాఅవుతుందని, ప్రభుత్వాన్ని రెండు ఫోటోలు విధానం రద్దు చేసే వరకు పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## వైభవంగా జనసేన పార్టీ ఇంచార్జీ రాంకీ జన్మదిన వేడుకలు

**అనకాపల్లి ఏప్రిల్ 21 :(ప్రభాతవార్త)**



అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి భీమరశెట్టి రాంకీ జన్మదిన వేడుకలు మంగళవారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా గవరపాలెం పార్క్ సెంటర్ లో జనసేన పార్టీ నాయకులు కాండ్రేగుల జోగేంద్ర, భీశెట్టి సుధ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితం గా చీరలు పంపిణీ చేశారు. ముందుగా గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర పుట్టిన రోజు కేక్ కట్ చేసి రాంకీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరి హరి, గోపి కృష్ణ, పీవీ జగన్ మోహనరావు, కాండ్రేగుల సత్యనారాయణ, కాండ్రేగుల జగ్గారావు, భీమేశ్, కాండ్రేగుల గోవింద, కొణతాల సందీప్, పీలా వెంకట్ కూటమి నాయకులు పొలమరశెట్టి చందు, దాడి వాసు, వైభవ్ బుజ్జి, యల్లపు శ్రీను, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆరోగ్యంపై ప్రత్యేక పూజలు

**గొలుగొండ ఏప్రిల్ 21, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ మెరుగుపడాలని కోరుతూ జనసేన నాయకులు రాజాన సూర్యచంద్ర ఆధ్వర్యంలో లింగంపేట నూకాలమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనారోగ్యం కారణంగా శస్త్ర చికిత్స జరిగిన నేపథ్యంలో మండల పార్టీ అధ్యక్షుడు ముఖ్య నాయకులతో అమ్మవారికి పూజలు జరిపించారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ నిరంతరం ప్రజా సంక్షేమం కోసం శ్రమిస్తున్న పవన్ కళ్యాణ్ అనారోగ్యం పై యావత్ తెలుగు ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతిలో ఉన్నారని ఆయన ఆరోగ్యం మెరుగుపడాలని త్వరగా కోలుకొని ఇంటికి తిరిగి రావాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజలతో మమేకం అవ్వాలని కోరుతూ నియోజవర్గం అన్ని ప్రాంతాల్లో చెక్ పోస్టులు జరిపిస్తున్నామని ఆయన అన్నారు. పవన్ కళ్యాణికి జరిగిన శస్త్ర చికిత్స విజయవంతమైందని, అభిమానులు ఎవరూ ఆందోళనకు గురికావద్దన్నారు. సనాతన ధర్మ పరిరక్షకుడైన పవన్ కళ్యాణ్ ను ఆ ధర్మమే రక్షిస్తుందని సూర్యచంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల జనసేన అధ్యక్షులు గండెం దొరబాబు, చోద్యం పిఎసిఎస్ డైరెక్టర్ రేగుబళ్ళ సాంబశివ, నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సలాదుల ప్రసాద్ బాబు దేవి,సీనియర్ నాయకులు రేగుబళ్ల సాంబమూర్తి, గొలుగొండ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, గొలుగొండ యూత్ అధ్యక్షులు వాసం వెంకటేష్ మరిసా స్వామి నాయుడు, ఎలిశెట్టి సాయి కుమార్, పరవాడ ప్రసాద్.తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో బడి పిలుస్తుంది కార్యక్రమం

**గొలుగొండ ఏప్రిల్ 21 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిపిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ఎంఈఓ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గొలుగొండ మోడల్ ప్రైమరీ పాఠశాల, జోగంపేట ఉన్నత పాఠశాల సిబ్బంది సంయుక్తంగా మండల విద్యాశాఖధికారులు ఓ సత్యనారాయణ,కృష్ణ ప్రసాదు,జోగంపేట ప్రధానోపాధ్యాయులు నాగభూషణం ప్రచారంలో పాల్గొని బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించి విద్యను ఉచితంగా పొందాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యను అందిస్తూనే ప్రైవేటుకు దీటుగా అన్ని వసతులు కల్పిస్తుందని. అన్నారు. మీ పిల్లల భవిష్యత్తుకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్మణ్ అందుకు తగిన ఉత్తీర్ణత కలిగిన ఉపాధ్యాయులు అన్ని పాఠశాలలో ప్రభుత్వం నియమించిందని విద్యార్థులు తల్లిదండ్రులు వీటిని పిల్లలకు అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ ర్యాలీలో విద్యను కొనుక్కోవద్దని సాంకేతికతతో కూడిన విద్యను ప్రభుత్వమే అందిస్తుందని అంటూ నినాదాలతో ఊరంతా తిరుగుతూ ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు ,విద్యార్థులు మానవహారంగా ఏర్పడి ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాల ఒక్కొక్కటిగా తెలియజేశారు. కార్యక్రమానికి స్థానిక ఎస్ ఐ రామారావు, మోడల్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసు, బానోజీరావు, బాలకృష్ణ, ఉమ, జోగంపేట ఉన్నత పాఠశాల సిబ్బంది, ప్రజా ప్రతినిధులు కె లక్ష్మీనారాయణ, బి చిరంజీవి మరియు మండల వనరుల కేంద్రం సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## అగ్ని బాధితులకు ఆర్థిక సహాయం

**గొలుగొండ ఏప్రిల్ 21 ప్రభాతవార్త**



గతవారం ఏఎల్ పురం లో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబం పావడ కృష్ణ విజయ దంపతులకు జీడిగుమ్మల శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర ఆలయ కమిటీ వారు 5000 రూపాయలు నగదు 25 కేజీల బియ్యం జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు అందించారు. బాధిత కుటుంబానికి కొంత భరోసా కల్పించేందుకు ఈ సహాయాన్ని సమకూర్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ జడ్పిటిసి గిరిబాబు స్థానిక ఎంపీటీసీ చింతల బుల్లి ప్రసాద్, మాజీ పిఏసి ఎస్ అధ్యక్షులు కసిరెడ్డి సత్యనారాయణ,చుక్క,రాము, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అవ్వ...తాతల కాలం నాటి పోషకాలు నేటి పిల్లలకు అవసరం

**గొలుగొండ ఏప్రిల్ 21, ప్రభాతవార్త**



మన పూర్వీకులు మన అవ్వలు తాతలు కాలం నాటి పోషక విలువలు కలిగిన పౌష్టిక ఆహారం నేటి పిల్లలకు ఎంతైనా అవసరమని ఐసిడిఎస్ సూపర్వైజర్ పివి రాఘవ అన్నారు. పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా సిహెచ్ ఎర్రవరం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సూపర్వైజర్ పాల్గొని పిల్లల యొక్క పోషణ విధానం ఎదుగుదలలో వచ్చే మార్పులకు అనుగుణంగా అందించే పౌష్టికాహారం పై వివరించారు. పిల్లలు రెండేళ్లలోపే మెదడు 8 శాతం పెరుగుతుందని అందుకని పోషణ కలిగిన ఆహారం అందించాలన్నారు. ఎప్పుడు కలిసి మెలిసి ఉంటూ నిత్యం మాట్లాడించే విధంగా వారితో మమేకం అవ్వాలన్నారు. పూర్వకాలంలో పిల్లలలో ఆరోగ్యం రోగ నిరోధక శక్తి పెంచే విధంగా మన తాత తండ్రులు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తినిపించేవారని అన్నారు. భాషా పరమైన అంశాలు, కథలు భవిష్యత్తు బాటలు వేసే విధంగా తగిన సూచనలు సలహాలు పిల్లల్లో తెలిసేలా వారికి తెలియజేయాలన్నారు. ప్రస్తుతం కు తేలికపాటి ఆహారం జంక్ ఫుడ్ పై ఎక్కువ మక్కు పెరుగుతుందని వాటిని నివారించే విధంగా ఇంటి వద్ద పప్పు దినుసులతో తయారు చేసిన ఆహారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నాగేశ్వరరావు, ఏఎన్ఎంలు, ఎమ్ ఎల్ టి సి, అంగన్వాడి టీచర్ భ్రమరాంబ, పిల్లల తల్లిదండ్రులు పిల్లలు పాల్గొన్నారు.

## సమస్యల సత్వర పరిష్కారం కోరుతూ ఉపాధ్యాయు లనిరసన దీక్ష

**అనకాపల్లి ఏప్రిల్ 21 :(ప్రభాతవార్త)**



ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు డి గోపీనాథ్ ఆరోపించారు. మంగళవారం స్థానిక స్టేట్ బ్యాంక్ సమీపంలో పి ఆర్ టి యు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఉపాధ్యాయులు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా గోపీనాథ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నిక సమయంలో ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని తీసుకురావాలని కోరారు. ఇలా అనేక ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై పి ఆర్ టి యు దసలవారీగా ఉద్యమం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది నాయుడు, రాష్ట్ర అసోసియేషన్ కార్యదర్శి బుద్ధ కాశీ విశ్వేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బొజ్జ రామారావు జిల్లా నలుమూల నుండి ఉపాధ్యాయులు పాల్గొని పే కార్డులు చేతబట్టి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరసన నినాదాలు చేశారు..




## తిరుపతి మాస్టారు గృహం...!

# ఓ వ్యవసాయ క్షేత్రం... !! ఉద్యానవనం







ముంచంగిపుట్టు ఏప్రిల్ 21, (ప్రభాతవార్త): అది తిరుపతిరావు మాస్టారి స్వగృహం.ఆ ఇంటి ఆవరణంతా పచ్చదనంతో నిండి ఆహ్లాదాన్ని పంచుతోంది.వివిధరకాల పూదోటలతో గుబాలిస్తూ కళకళ లాడుతోంది.ఓ వైపు విధి నిర్వహణతోపాటు ఇంకోవైపు తమ నివాసమైన ఇంటిని చక్కని వ్యవసాయ క్షేత్రంగా మలిచి ఆదర్శంగా నిలుస్తున్న కుర్రాడి. తిరుపతిరావు మాస్టారుది అల్లూరి సీతారామరాజు (పాడేరు) జిల్లా ముంచంగిపుట్టు మండలం పెదగూడ స్వస్థలం. ఉద్యోగం రీత్యా కరిముక్కు పుట్టు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రం ముంచంగిపుట్టులో నివాసం ఉంటున్నారు.ప్రస్తుతం క్రిముఖిపుట్టు పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు.స్వతహాగా రైతు కుటుంబం నుంచి వచ్చిన ఈయన తీరిక దొరికినప్పుడల్లా తన సతీమణి తో కలసి పెరటి పనుల్లో నిమగ్నమైవుంటారు.ఇక్కడ లేని మొక్క అంటూ ఉండదు. కోళ్ల పెంపకం నుంచి కూరగాయలు,ఆపై పండ్ల తోటలు దాకా సాగు చేస్తూ వ్యవసాయ అనుబంధ క్షేత్రంగా మార్చారు.మిరప,నాటు టొమాటో(చిరు)( బెజాఫల్),వంగ ,కాకర, బెండ,బరబాటి, తోట,పాల,గొడ్డెం రకాలకు చెందిన ఆకుకూరలను పండిస్తున్నారు.ఔషదగుణాలున్న కొర్రలు,యాలికలు, అతిబల,వాము కాటుతోపాటు ఎర్రజామ, మామిడి,అరటి పండ్ల మొక్కలను పెంచుతున్నారు. క్యాన్సరు,నిద్రలేమికి సంబంధించిన చెర్రీ, బొడ్డ వంటి పండ్ల మొక్కలు సైతం ఈ క్షేత్రంలో సాగవుతుండం గమనార్హం. దొండ,బీర పాదులను వేసారు.గులాబి,మందారం,మల్లె వంటి పూల తోటలతో ఇల్లు చూడు ముచ్చట గొలుపుతోంది.బిరియాని ఆకు మొక్కతోపాటు, దాల్చిన చెక్క వంటివి ఇక్కడ ప్లాంటేషన్‌లో ఉన్నాయి. కోళ్ల పెంపకం కూడా ఈ అనుబంధ సేద్యంలో ఓ భాగమైంది.పుంజు,గుడ్లు పెట్టలు వంటి నాటు కోళ్లను పెంచుతున్నారు.ప్రస్తుతం వేసవి కారణంగా ఎండలు మండిపోతున్నాయి. స్పింకలర్లు ద్వారా నీటిని పంపింగ్ చేస్తూ మొక్కలను బతికించే ప్రయత్నం చేస్తున్నారు.ఎరువుగా పసువులు గెత్తాన్నే వాడుతు న్నారు.దిగుబడి కూడా ఆశించిన స్థాయిలోనే ఉంది. రసాయినిక ఎరువులను దరిచేరనివ్వరు. అరటి మామిడి సపోటా ఫ్యాషన్ ఫ్రూట్ జామ స్ట్రాబెరీ లిచ్చి డ్రాగన్ సీతాఫలం వాటర్ ఆపిల్ శరీరం చెర్రీ అంజీర ఔకాడతో పాటు ఔషధ గుణాలు కలిగే మొక్కలు గుండెకు సంబంధించిన మరియు క్యాన్సర్ మధుమేహం బిపి గ్యాస్ట్రిక్ మొదలగు వ్యాధులను నియంత్రించే ఔషధ గుణాల కలిగిన మొక్కల సైతం పెంచుతున్నారు, అదేవిధంగా కూరగాయల రకాల విషయానికి వస్తే బీరా చిక్కుడు దొండకాయ బరబట్టి కాకరకాయ దేశ వాలి టమాటి నేల చిక్కుళ్ళు బెండకాయ వంకాయ అల్లం పుదీనా, కొత్తిమీర వాము ఆకు పారిజాతం నిమ్మకాయ వంటి మొక్కలతో పాటు వివిధ రకాల పూల మొక్కలు సైతం గులాబీ కనకాంబరాలు మల్లెలు మందారం చామంతితో పాటు వివిధ రకాల పూల మొక్కల సైతం ఈ ఉద్యానవనంలో తిరుపతి మాస్టారు సేద్యం చేస్తున్నారు.ప్రస్తుతం పండుతున్న కూరగాయలతో ఇంటి అవసరాలు తీరుతున్నాయని తిరుపతి మాస్టారు ఆనందంగా చెప్పుకొచ్చారు.ఈ మాస్టారు కృషికి అందరూ ఫిదా అవుతున్నారు. సహచర ఉపాధ్యాయులు నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి...

## 'యువత మత్తుపదార్థాల జోలికి పోవద్దు'



పాడేరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త: జాతీయ సేవా పథకం యూనిట్స్ మరియు ఈగల్ టీం ఆధ్వర్యంలో పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ వద్దు బ్రో" అనే అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. దీనిలో భాగంగా ఈగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. దేముళ్ళ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు గంజాయి డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, గంజాయి డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కుంటే, వారికి పడే శిక్షలు గురించి, అలాగే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్: 1972 గురించి, సోషల్ మీడియాలో వచ్చే యాప్స్ సబ్స్క్రైబ్ గురించి , విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనం చిట్టి అబ్బాయి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు గంజాయికి బానిసలు కాకూడ దని, పరిచయం లేని వ్యక్తులు వీటిని రవాణా చేయమన్నా సున్నితంగా తిరస్కరించాలని ఆయన సూచించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఈగల్ క్లబ్ ఒలంటీర్స్ వారి గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులచే ఈగల్ టీం వారు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ ఆఫీసర్ జి.గౌరీ శంకర్రావు, ఈగల్ టీం సభ్యులు సిహెచ్ సురేష్ కుమార్, సిహెచ్ శేఖర్, ఎం. కోటేశ్వరరావు, వివి రమణ విద్యార్థులు పాల్గొన్నారు.

## పద్మ అవార్డులు 2026కు దరఖాస్తుల ఆహ్వానం

పాడేరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త: భారత ప్రభుత్వ ప్రదానం చేసే అత్యున్నత పౌర పురసాధాలలో ఒకటైన పద్మ అవార్డులు (పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీ) కోసం అర్హులైన వక్షుల నుండి దరఖా స్తులు ఆహానించబడుతునాయనీ జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఎ. జగన్ మోహన రావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.2026 సంవత్సరం క్రీడలు, కళలు, సాహితం, విద్యసామాజిక సేవ, వైద్య తదితర విభాగాలలో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులు ఈ అవార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆన్లైన్ ,వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుని సంబంధిత అధికారులకు దరఖాస్తులు సమర్పించాలన్నారు. మరిన్ని వివరాలకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ కారాలయాన్ని సంప్రదించాలని క్రీడా అభివృద్ధి అధికారి ఎ. జగన్ మోహనరావు కోరారు.

## ఫేషియల్స్ అటెండెన్స్ పడక ఉపాధి కూలీల అవస్థలు



అరకులోయ, ఏప్రిల్ 21, ప్రభాత వార్త : మండలం సిరిగాం పంచాయతీ దిబ్బవలసలో ముఖ చిత్ర హాజరు కోసం ఉపాధి హామీ రైతు కూలీలు అవస్థలు పడుతున్నారు. ముఖచిత్ర హాజరు వలన చాలా సమయం వృధా అవుతుందని రైతు కూలీలు వాపోతున్నారు. ఈ సందర్భంగా మంగళవారం గిరిజన సంఘం మండల నాయకులు ఎస్. ఐసుబాబు మాట్లాడుతూ ముఖచిత్ర హాజరును రద్దు చేయాలని కోరారు. దీనివలన చాలా ప్రాంతాల్లో సిగ్నల్ లేక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని చెప్పారు. యాప్ కూడా సరిగా పనిచేయడం లేదని, రైతు కూలీలకు వేతనాలు పెంచకుండా, పని దినాలు పెంచకుండా ఏమాత్రం కూడా ముఖ చిత్ర హాజరు పెట్టడం అనేది సరైన తీరు కాదన్నారు. ఈ సమస్యపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని, లేకపోతే భవిష్యత్తులో ధర్నాలు ఉద్యమాలు చేయా ల్సిందని హెచ్చరించారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు , గ్రామస్తులు బురిడి బుచ్చన్న, గెమ్మెలి సంతోష్ కుమార్, సోడపల్లి సత్తిబాబు, సోడపల్లి భాస్కరరావు రైతులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో హాస్పిటల్‌లో చేరిన

# ఏకలవ్య బాలిక పాఠశాల విద్యార్థినులు





పాడేరు,ఏప్రిల్21, ప్రభాతవార్త: పెదబయలు మండలం సీతగుంట పంచాయతీ లకే పుట్టు గ్రామ పరిధిలో గల ఏకలవ్య మోడల్ స్కూల్‌లో మంగళవారం 11 మంది విద్యార్థినిలు అనారోగ్యంతో హాస్పిటల్‌లో చేరారు. విద్యార్థినులు నర్మదా, ప్రియా 10 తరగతి, అప్పలమ్మ 10వ తరగతి, కనక మహాలక్ష్మి 10వ తరగతి వరహాలమ్మా 10వ తరగతి,జేసిక 9 తరగతులు చదువుతున్న విద్యార్థినులు వాంతులు వీరేచనాలతో అస్వస్థ తకు గురై బాధపడుతుండగా వాహనంలో హుటాహుటిన స్థానిక హాస్పిటల్‌కి తరలించగా డా నిఖిల్ ప్రధమమిక చికిత్స అందిందించి తిరిగి పాఠశాలకు పంపించారు మరో ఆరుగురు విద్యార్థు ల్లో లోహిత సోమవారం నుండి కడుపు నొప్పి నర్మదా ప్రియ జ్వరం విరోచనాలతో బాధపడుతున్నారు విద్యార్థులు జ్వరాలతో అల్లాడుతుం డటంతో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అల్లూరి జిల్లా కలెక్టర్ అమరావతి గురుకులం హెడ్ ఆఫీస్ నుండి ఫోన్ రావడంతో స్థానిక అధికారులను, సహాయ సంక్షేమ అధికారి జగత్ రాయ్ మండల విద్యాశాఖధికారి కొమ్ము కృష్ణ మూర్తి సాయంత్రం 4 గంటలకు విద్యార్థులను పర్యవేక్షణ చేసారు అప్పటికే డా. నిఖిల్ వైద్యసిబ్బంది చికిత్స అందిస్తున్నారు. ఏకలవ్య పాఠశాలలో మండల విద్యాశాఖ ధికారి ఏటి డబ్ల్యూ చేరుకోగానే విద్యార్థులు ఆరోగ్య సమస్యలపై ఏకరువు పెట్టారు. ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ అమిత్ కుమార్ ఆనంద్ ను వివరణ కోరగా నలుగురు విద్యార్థులు అనారోగ్యంతో ఉన్నారన్నారు సిక్ రూమ్‌లో వెళ్లి పరిశీలించగా 11 మంది విద్యార్థినిలు అనారోగ్యంతో బాధపడుతు న్నారనీ, విద్యార్థినిల అనారోగ్యం పై ఏంఈఓ, ఎటిడబ్ల్యు అరా తీశారు.విద్యార్థినుల అనారోగ్యంపై ఎందుకు సమాచారం ఇవ్వలేదని ప్రిన్సిపాల్ ను విద్యాశాఖధికారి ఏటి డబ్ల్యూ ఆగ్రహం వ్యక్తం చేసారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీఓ శ్యాం సుందర్, ఏఓ ఎల్ పూర్ణయ్య తహసీల్దార్ వి. త్రినాథ్ గురుకులం సెల్ నోడల్ ప్రిన్సిపాల్ మూర్తి పాఠశాలకు చేరుకొని విద్యార్థుల అనారోగ్యం మెనో అమలు తీరు తీరు పై అరా తీశారు నోడల్ ప్రిన్సిపాల్ మూర్తి మాట్లాడుతూ విద్యార్థినిల ఆరోగ్యం పట్ల అప్రమతంగా ఉండాలన్నారు. అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలుంటాయన్నారు. ఈ నివేదిక జిల్లా ఉన్నత అధికారులకు అందజేయనున్నారు.

## అత్యవసర సేవలు అందించండి : మంత్రి ఆదేశం



పాడేరు,ఏప్రిల్ 21, ప్రభాతవార్త: అల్లూరి సీతారామరాజు జిల్లాలో పెదబయలు ఏకలవ్య పాఠశాలలో విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని వచ్చిన సమాచారాన్ని వెంటనే తెలుసుకుని జిల్లా ఇంచార్జి మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్పందించి జిల్లా కలెక్టర్ నిశాంతితో మంత్రి ఫోన్ లో మాట్లాడారు. పిల్లలు అస్వస్థతకు గురవడం ఫుడ్‌పాయిజన్ కాదని, ప్రస్తుతం ఉన్న ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్లే అలసట, అస్వస్థత ఏర్పడిందని వైద్యులు ప్రాథమికంగా గుర్తించినట్లు మంత్రి సంధ్యారాణి తెలిపారు.ఈ ఘటనపై మంత్రి జిల్లా అధికారులతో పెదబయలు మెడికల్ ఆఫీసర్‌తో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అధికారులకు మంత్రి సూచించారు. అలాగే పిల్లలకు ఓఆర్ఎస్‌లు తాగించడంతో పాటు అవసరమైన వైద్య చికిత్స అందిస్తున్నామని తెలిపారు ప్రస్తుతం ఆస్పత్రికి తరలించిన సుమారు 10 మంది విద్యార్థులు చికిత్స అనంతరం కోలుకుని హాస్టల్‌లో ఆరోగ్యంగా ఉన్నారని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్థానిక విలేకరులకు తెలియజేశారు. హాస్టల్లోనే ఇంకొక 48 గంటలు డాక్టర్ల పర్యవేక్షణలో విద్యార్థులు ఉండాలని అధికారులకు మంత్రి ఆదేశించారు.

## కడుతులలో నీటి సమస్యను పరిష్కరిస్తాం : ఎంపీడీవో



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 21, (ప్రభాతవార్త): అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల పనసపుట్టు పంచాయితీ కడుతుల గ్రామంలో తీవ్ర నీటి సమస్యలు ఉన్న నేపథ్యంలో గ్రామంలో మండల అభివృద్ధి అధికారి కే. ధర్మారావు మంగళవారం నీటి వనరులను పరిశీలించారు. గ్రామంలో 110 కుటుంబాలుగా 352 మంది జనాభా కలిగి ఉన్నామని, తీవ్రమైన నీటి సమస్యతో గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నామని, నీటి సమస్య పరిష్కారానికి చొరవ చూపలని ఎంపీడీవో దృష్టికి గ్రామ మహిళలు తీసుకువచ్చారు. గ్రామంలో నీటి సరఫరాకు ప్రధాన వనరుగా ఉన్న గ్రావిటీ ఎండ తీవ్రత వల్ల ఇంకిపోవడంతో మంచినీటి కొరకు గ్రామస్తులు ఒక్క నుయ్యి మీద మాత్రమే నీటి సేకరణకు ఆధారపడవలసి వస్తుందని, అందులో కలుషితమైన నీటిని సేకరించి అనారోగ్యం పాలవుతున్నట్లు ఎంపీడీవో దృష్టికి తీసుకు వచ్చారు. దీంతో గ్రామంలో మంచి నీటి కల్పనకు కృషి చేస్తానని మహిళలకు ఎంపీడీవో హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో నిర్మించిన పైప్ లైన్, ట్యాంకుతో పాటు నూతనంగా వేసిన రెండు బోర్లను ఎంపీడీవో పరిశీలించారు. గ్రామంలో ప్రతి వీధికి పైప్ లైన్ వేసి టేపులు బిగించారని, బోరు బావిలో నుంచి గ్రామంలో నీటి సరఫరాకు లోవాల్టేజ్ విద్యుత్ సమస్య ఏర్పడుతుందని, నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేసి గ్రామంలో మంచినీటి సరఫరా చేయాలని గ్రామస్తులు ఎంపీడీవో దృష్టికి తీసుకువచ్చారు. ఎన్నో ఏళ్లుగా నీటి సమస్యతో సతమత మవుతున్న గ్రామస్తులకు ఎంపీడీవో పర్యటన నీటి సమస్య పరిష్కారం అవుతుందో లేదో వేచి చూడాలి.

## పాడేరులో కుండపోత వర్షం



పాడేరు,ఏప్రిల్ 21, ప్రభాతవార్త: పాడేరు ప్రాంతంలో మంగళవారం మధ్యాహ్నం ఈదురు గాలులతో కూడిన కుండపోత వర్షం కురిసింది.ఈ భారీ వర్షంతో రోడ్లు వర్షపు నీటితో నిండిపోయి జలమయంగా మారాయి. అలాగే డ్రైనేజీలు పొంగి ప్రవహించాయి. సుమారు గంట పాటు కురిసిన భారీ వర్షంతో పాడేరు పట్టణం అంతా చల్లటి వాతావరణంగా మారిపోయింది.ఈ వర్షం ఎండాకాలం కావడంతో పట్టణ ప్రజలకు ఉపశమనంగా మారింది.

## ముంచంగిపుట్టు సీహెచ్‌సీలో వైద్యులను నియమించాలి



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 21 (ప్రభాతవార్త): అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రంలో పూర్తిస్థాయి వైద్యులను నియమించాల ని సిపిఎం మండల కార్యదర్శి కొర్రా త్రినాథ్ డిమాండ్ చేశారు. ముంచంగిపుట్టు సామాజిక ఆరోగ్య కేంద్రంలో పూర్తిస్థాయి వైద్యులు లేకపో వడంతో ఉన్న ఒకరిద్దరూ వైద్యులతో వైద్యం కోసం వచ్చే రోగులు గంటలు కొద్ది క్యూ లైన్ లో వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కొర్రా త్రినాథ్ మాట్లాడుతూ వాతావరణంలో వచ్చిన మార్పు రీత్యా జ్వర బాధితులు రోజు,రోజుకు పెరుగుతున్నారని,వైద్యం కోసం ఉదయం 9 గంటల నుండి సుందూర ప్రాంతం నుండి పేసెంట్లు సిహెచ్సీ వచ్చి లైన్లో గంటల కొద్దీ పడిగాపులు కాస్తున్నారని,ఇద్దరు డాక్టర్లు లో ఒకరు సెలవులో ఉండగా ఒకే డాక్టర్ ఇన్‌పేషంట్లను చూసేందుకు రౌండ్స్‌కు వెళ్లడం చూడడం,ఇతర పేసెంట్లను చూడడం ఒక్క వైద్యుల వల్ల సాధ్యం కాదు అని ఆయన ఉన్నారు.అయిన పేసెంట్లు చాలా సేపు వేచి ఉండవలసి వస్తుందిని,ప్రతి వారం అధికారులు,ప్రజా ప్రతినిధులు సందర్శించిన సమస్య పరిష్కారం శూన్యం అన్నారు. అందుకు ప్రభుత్వం స్పందించి సరిపడ డాక్టర్లు,ఇతర ఇబ్బందిని నియమించాలని,అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు .,లేదంటే సమస్య పరిష్కారం కోసం సిహెచ్సీ ముందు టెంట్ వేయవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు.

## ఆధ్యాత్మిక భావతనతోనే మానసిక ప్రశాంతత

### సినీ నటుడు మహర్షి రమణకు ఘన సత్కారం



గూడెం కొత్తవీధి ఏప్రిల్ 21 ప్రభాతవార్త.ఆధ్యాత్మిక భావజాలం తోనే సామాజిక అభివృద్ధిని కూడా సాధించవచ్చునని కాకినాడ జిల్లా కోటనందూరుకి చెందిన సినీ, టీవీ నటుడు మహర్షి రమణ అన్నారు.. ఆయనను మండలంలోని గూడెం కాలనీకి చెందిన నాగ దేవత సేవా కమిటీ సభ్యులు మంగళవారం సత్కరిం చారు. ఈ సందర్భంగా ప్రకృతి సమతుల్యతను కాపాడ టం అందరి బాధ్యతగా భావించి ముందుకి వెళ్లాలని, ఏజెన్సీ గ్రామాల్లో ఇటువంటి ఆధ్యా త్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ గిరిజనుల్లో చైతన్యం తీసుకొస్తున్న నాగదేవతా సేవా సంఘం సేవలను ఆయన కొనియాడారు..మండల అభివృద్ధి అధికారి రమణబాబు, జిల్లా పరిషత్ ఉద్యోగుల సంఘ ప్రతినిధి రీమల నాగరాజు, దుమంతి సత్యనారాయణ,అల్లూరి సీతారామరాజు గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్యామలా వరలక్ష్మి, కోటనందూరు మండల ఐక్య ఉపాధ్యాయ పరిషత్( గీగినీ) అధ్యక్షులు దాడి గోవిందరావు, శ్రీ అల్లూరి సీతారామ రాజు సేవా కమిటీ అధ్యక్షుడు లక్కాకుల బాబ్జి,రీమల కుమారి, పరమేశ్వరరావు ,తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పీఎం సూర్యఘర్ ఉత్సవ్‌తో ఉచిత సౌర విద్యుత్



గూడెం కొత్తవీధి ఏప్రిల్ 21 (ప్రభాతవార్త) : గూడెం కొత్త వీధి మండలంలోని పీఎం సూర్య ఘర్ ఉత్సవ్ యూనిట్లు అందుబాటులోకి వస్తున్నాయి. ఈ పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా కోటి ఇళ్ళకు ఉచిత విద్యుత్ అందించడమే లక్ష్యంతో ఎస్సీ,ఎస్టీ లబ్ధిదారులకు 100 శాతం సబ్సిడీతో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తామనీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాటను మన్యం గిరిజన గ్రామాలలో ముమ్మరంగా సోలార్ ఉచిత విద్యుత్ ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రస్తుతం జీకే వీధి మండలంలోని పలు పంచాయతీలో ఈ సోలార్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఎస్సీ,ఎస్టీలకు 100 సబ్సిడీతో ఇతర రాష్ట్రాల్లో లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ కుటుంబాలకు వందశాతం సబ్సిడీతో ఉచితంగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తోంది. ఈ పథకంలో 2 నుండి 3 కిలోవాట్ల సామర్థంతో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయడం ద్వారా నెలకు సుమారు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందవచ్చు,దీనివల్ల విద్యుత్ బిల్లుల భారం తగ్గుతుంది.అదనపు ఆదాయం అవసరానికి మించిన మిగులు విద్యుత్‌ను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది,తద్వారా లబ్ధిదారులకు అదనపు ఆదాయం వస్తుంది.ఈ పథకం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపి,విద్యుత్ స్వయం సమృద్ధికి తోడ్పడుతుందని ఎస్సీ,ఎస్టీలకు వందశాతం సబ్సిడీతో సోలార్ ప్యానెల్స్ గిరిజన ప్రజల జీవితాల్లో గొప్ప మార్పు తీసుకురాగలిగే పీఎం సూర్య ఘర్ పథకం మన్యం గ్రామాలలో పనులు ప్రారంభం కావడం గిరిజనులలో ఆనందం వ్యక్తం అవుతుంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీఈపీడీసీఎల్ చింతపల్లి ఏఈఈ ప్రభాకర్ సూచించారు.

## భలే వాడివి బాసు.. ఇక పెంచాలి డోసు..!

### చింతపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడనుందన్న ఊహాగానాలతో ఆశల పల్లకిలో....



కొయ్యూరు. ఏప్రిల్ 21, ప్రభాతవార్త : రాష్ట్రంలో అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా అల్లూరి జిల్లాలో కొత్తగా మరలా చింతపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడనుం దన్న ఊహాగానాలతో ఎమ్మెల్యే టికెట్ ఆశావాహులను అనుచర వర్గం మరింత ఆశల పల్లకి ఎక్కిస్తున్నట్టు కనబడుతోంది. చిం తపల్లి నియోజకవర్గం ఏర్పడనుందన్న సమాచారంతో ఇప్పటికే టిడిపి, వైసిపి, కాంగ్రెస్, సిపిఐ, భారత్ ఆదివాసీ పార్టీ, తదితర రాజకీయ పార్టీలతో పాటు వివిధ గిరిజన సంఘాల నేతల్లో జోష్ పెరిగింది. ఇప్పటికే కొంత మంది రాజకీయ నాయకులు, గిరిజన సంఘాల ఉద్యోగ సం ఘాల నేతలు తమ కదలికలను మరింత పెంచి, ఉనికి చాటు కునే ప్రయత్నం చేస్తున్నారు. ఇంతకాలం స్తబ్దతగా ఉన్న కొంతమంది నేతలు ఇప్పుడు కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ తమ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇది ఆయా ఆశావహుల అనుచరులు తమ నేతలను మరింత ఆశల పల్లకి ఎక్కించే ప్రయత్నంలో భాగంగా తమ నేతలను కొనియాడుతూ బరిలో ముందుకు నడిపేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. మొత్తం మీద మరల చింతపల్లి అసెంబ్లీ నియోజకవర్గం కొత్తగా ఏర్పడడం ఉందన్న సమాచారం కొయ్యూరు, గూడెం కొత్త వీధి, చింతపల్లి మండలాల వివిధ రాజకీయ పార్టీలు, గిరిజన సంఘాలు, ఉద్యోగ సంఘాల నేతల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

## రింతాడలో విలేజ్ హెల్త్ శానిటేషన్ అండ్ న్యూట్రిషన్ కమిటీ సమావేశం



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 21 (ప్రభాతవార్త): రింతాడ గ్రామ పంచాయతీ1లో విలేజ్ హెల్త్ శానిటేషన్ అండ్ న్యూట్రిషన్ కమిటీ సమావేశం సోమవారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని ఆల్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఈక్విప్ ప్రాజెక్ట్ ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ వై.ఎస్.కుసుమ మార్గదర్శ కత్వంలో చేపట్టారు.సమావేశంలో గ్రామ పంచాయతీ స్థాయిలో ఉన్న ఆరోగ్య సమస్యలు,పారిశుధ్యం, పోషకా హార లోపాలపై సమగ్రంగా చర్చించారు. వీటిని ఎలా తగ్గించాలి, అధిగమించాలి అనే అంశాలపై విశ్లేషణ చేశారు.పన్నెండు సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో మలేరియా, డెంగ్యూ,క్షయ వ్యాధి వంటి వ్యాధు లను ముందుగానే గుర్తించి,బాధితులకు సకాలంలో వైద్యం అందించాల్సిన అవసరాన్ని సూచించారు. శిశు,మాతృ మరణాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.తీవ్రమైన పోషకాహార లోపం, మోస్తరు పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి,అవసరమైతే పోషకాహార పునరుద్ధరణ కేంద్రాలకు పంపించాలని సూచించారు. ఎయిమ్స్ బృందం ఆశ కార్యకర్తలకు ప్రత్యేక అవగాహన కల్పించింది.ప్రతి రోజు గ్రామ సందర్శనలు నిర్వహించి ప్రజల ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందిం చడంతో పాటు పరిశుభ్రత,పోషకాహారంపై చైతన్యం కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. డిప్యూటీ ఎంపీడీవో జగదీష్,గ్రామ కార్యదర్శి అరుణ్ కుమార్,ఎయిమ్స్ బృంద సభ్యులు రాజు,తేజ,మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ నిర్మల,హెల్త్ అసిస్టెంట్ ఎం.సత్యనారాయణ, ఏఎన్ఎంలు యోగిత, పద్మ,ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ ఆయా అభ్యర్థులకు 23 న సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ : ఎంపీడీవో



కొయ్యూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త : కొయ్యూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని వివిధ అంగన్వాడీ కేంద్రాలలో ఖాళీగా అం గనవాడి ఆయా పోస్టులకు నియామకం కొరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈనెల 23న కొయ్యూరు ఐసిడిఎస్ కార్యాలయంలో సర్టిఫికేట్స్ వెరిఫికేషన్ కై విధిగా హాజరుకావాలని కొయ్యూరు సిడిపి ఓ దేవమణి ఒక ప్రకటనలో తెలిపారు. 23 గురువారం ఉదయం 11 గంటలకు కొయ్యూరు ఐసిడిఎస్ కార్యాలయంలో నిర్వహించనున్న సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కార్యక్ర మానికి అభ్యర్థులు విధిగా తమ తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో హాజరుకావాలని ఆమె వివరించారు.

## పాత కృష్ణదేవి పేట - మునసల రోడ్డు నిర్మించాలి



కొయ్యూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త : గొలుగొండ మండలం పాత కృష్ణదేవిపేట నుండి మండలం లోని అంతాడ పంచాయతీ మునసల వరకు రోడ్డు నిర్మించాలని సిపిఐ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ డిమాండ్ చేశారు. ప్రస్తుతంఉన్న రహదారిని మరమ్మతులు చేయాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పరదేశి పాకల గ్రామంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారంపేట, అంతాడ పంచాయతీల పరిధిలో 18 గ్రామాలు ప్రజలు నిత్యం నరకయాతన పడుతున్నారని అన్నారు. దీనిపై కూటమి ప్రభుత్వం స్పందించి వెనువెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో వంటావార్పు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల సిపిఐ పార్టీ కార్యదర్శి ఉల్లి సూరిబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రవాడ దేముడు, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా రైతు సంఘం నాయకులు మేక సత్యనారాయణ, ఆడాకుల మాజీ సర్పంచ్ కుడుముల రాజు, కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వియ్యపు నానాజీ, మాజీ ఎంపీటీసీ పాంగి చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## కుంబీరపడలో ఐవీఆర్ఎస్‌పై అవగాహన




ముంచంగిపుట్టు, ఏప్రిల్ 21, (ప్రభాత వార్త): మం డలంలో గల మాకవరం పంచా యతీ కుంభీరి పడలో ఐవిఆర్ఎస్ కాల్స్ పై అవగాహన, ఇంటింటికి చెత్త సేకరణ పై ప్రజలకు అవగాహన కల్పించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే. ధర్మారావు తెలిపారు. ప్రభుత్వం నుంచి వస్తున్న సంభాషణాత్మక వాయిస్‌కు ప్రతిస్పందన ఉండాలని ప్రజలతో అన్నారు. ఐ విఆర్ఎస్ ద్వారా మనకు కావాల్సిన సేవలను పొందుటకు అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా చెత్త చదరం, వ్యర్థాలు సేకరణలో ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, ఇల్లు, కార్యా లయాల నుంచి చెత్తను సేకరించి గ్రామ సమీపాన డంపింగ్ యార్డులో తరలించలన్నారు. పర్యావరణ, పరిశుద్యంపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. పంచాయతీ అభివృద్ధి అధికారి బి రమేష్ నాయుడు, మాజీ సర్పంచ్ గంగాధర్, పీసా కమిటీ సభ్యులు, సీఆర్పీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని మహా మృత్యుంజయ హోమం చేసిన బోడపాటి శివదత్

**పాయకరావుపేట/పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**



అనారోగ్యానికి గురై, శస్త్ర చికిత్స చేయించుకున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, స్టేట్ సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్ మంగళవారం పాయకరావుపేటలోని శ్రీ పాండురంగ స్వామి ఆలయంలో రుద్రాభిషేకం, మహా మృత్యుంజయ హోమం చేశారు. ఈ సందర్భంగా సివదత్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... తమ అధినాయకుడు పవన్ కళ్యాణ్ పూర్తి స్థాయిలో కోలుకొని ప్రజాపాలనలో భాగ స్వామ్యం కావాలని ఆకాంక్షిస్తూ ఈ హోమం జరిపించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, జనసేన పార్టీ జిల్లా జాయింట్ సెక్రటరీ కురందాసు అప్పలరాజు, ఉప్మాక గ్రామ శాఖ అధ్యక్షులు పాము గణేష్, రాజయ్యపేట గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి స్వామి, పార్టీ సీనియర్ నాయకులు బత్తిన శ్రీనివాసరావు, గబ్బర్ సింగ్ నానీ, బత్తిన గోవిందు, సింగంపల్లి నరసింగరావు, బాలేపల్లి యేసు, బత్తుల బాబూరావు, వాసుపల్లి గోవిందు, అర్జెల్లి శ్రీను, యలమంచిలి చంద్రరావు, కొర్లయ్య పేట శివ, సూరాడ నూకరాజు, బెల్లాల రాజా, కొల్లు గోవిందు, కొర్ని బద్రి, పాల్మన్ పేట కొండబాబు, వాసంశెట్టి రమణ, మురళి, పెద్ద సంఖ్యలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏఐటియుసి రాష్ట్ర 18వ మహాసభలను జయప్రదం చేయండి: ఏఐటీయూసీ

**ఎలమంచిలి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తామని ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు గని శెట్టి ఏసుదాస్ అన్నారు, మంగళవారం స్థానిక రైల్వే స్టేషన్ రోడ్ లోని రైస్ మిల్లు వద్ద ఉమ్మడి విశాఖపట్నం రైస్ మిల్ అండ్ ముఠా కార్మిక సంఘం సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఈనెల 26 నుండి 28 వరకు తిరుపతిలో జరిగే 18వ రాష్ట్ర మహాసభల పోస్టర్ను కార్మికులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏసుదాసు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై, నాలుగు లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా సాగించాల్సిన పోరాటాలపై, 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై సాగించాల్సిన పోరాటాలకు, మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ మహాసభల్లో రూపకల్పన జరుగుతుందని, నూతన నాయకత్వాన్ని ఎన్నిక జరుగుతుందని, కావున ఈ మహాసభలకు జిల్లాలోని ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని, జయప్రదం చేయాలని ఏసుదాస్ విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా రైస్ మిల్ అండ్ ముఠా కార్మిక సంఘ నాయకులు వీసం వెంకటరమణ, రమణ గొల్లవిల్లి శ్రీను, తాతారావు, శ్రీను, పాల్గొన్నారు.

## భూములు రీ సర్వే వలన రైతులకు ఎంతో ప్రయోజనం

**మాకవరపాలెం ఏప్రిల్ 21 ప్రభాతవార్త**




ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతులకు చెందిన భూములు రీ సర్వే వలన ఎంతో మేలు జరుగుతుందని మండల సర్వే వెంకటేశ్వరరావు అన్నారు. ఈమేరకు మంగళవారం మండలంలోని రాచపల్లి, జి.కోడూరు రెవిన్యూ పరిధిలోని రీసర్వేకు సంబంధించి రైతులతో అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. రాచపల్లి జి.కోడూరు గ్రామాలలో జరిగిన రైతు అవగాహన సదస్సులో మండల సర్వే పలు సూచనలు ఇచ్చారు. రీసర్వే వలన సాగు చేస్తున్న ప్రతి రైతుకు తన భూములను సరిహద్దులతో సహా పూర్తిస్థాయిలో సరి చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. రీసర్వే కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు రైతులు పూర్తిస్థాయిలో తన సిబ్బందికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కోడూరు పెద్దలు మళ్ల జైబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వే కార్యక్రమం వలన రైతులకు ఎంతో ప్రయోజనకరం చేకూరు తుందన్నారు. గతంలో సాగులో ఉన్న రైతులకు సర్వే నంబర్లు విస్తీర్ణంలో తేడా సరిహద్దులు తప్పులు పలు సమస్యలు ఉన్నాయన్నారు. రెవిన్యూ సర్వే అధికారులు రీసర్వేలో క్షేత్రస్థాయిలో స్థాయిలో సర్వే నిర్వహించి, రైతుల సమక్షంలో న్యాయం చేసేలాగ అధికారులు సహకరించాలని జైబాబు కోరారు. రాచపల్లి అవగాహన సదస్సులో గ్రామ పెద్దలు రుత్తల జోగిపాత్రుడు, పెట్ల భద్రాచలం, వైస్.ఎంపీపీ రాజారావు, పాల్గొనగా కోడూరు గ్రామ పెద్దలు మాజీ ఎంపీటీసీ వెలగా వెంకటరమణ, సేనాపతుల శేషు, గ్రామ రెవెన్యూ అధికారులు సాంబశివరావు, సత్యనారాయణ, అధిక సంఖ్యలో రైతులు మహిళా రైతులు పాల్గొన్నారు.

## కోర్టు ఆదేశాలను కూడా ధిక్కరిస్తున్న కాంట్రాక్టర్

**ఎలమంచిలి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:**



పట్టణంలోని స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ పరిధిలోని గతంలో అధికారులు చేసిన తప్పిదానికి తన భూమిని మొత్తం కోల్పోయానని ఆ భూమి కోసం పోరాడుతూ రెండు రోజుల క్రితం కోర్టు ఆదేశాల మేరకు ఇంజక్షన్ ఆర్డర్ తో ఆ ప్రదేశానికి వెళ్ళిన



అక్కడ కాంట్రాక్టర్ గాని అధికారులు గానీ కనీసం స్పందన లేకుండా నిర్మాణ పనులు చేస్తున్నారంటూ ఆ భూ యజమానులు రాపేటి సావిత్రి, రాపేటి శివ, రాపేటి శ్రీనివాస్, దాడి వెంకట మహాలక్ష్మి వాపోయారు. మంగళవారం పనులు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చిందని పనులు నిలిపివేలని కోరగా తమకు అధికారులు చెబితే గాని పనులు నిలిపివేయమని ఆ కాంట్రాక్టర్ చెబుతున్నారని ఇంతకంటే దారుణం మరొకటి ఉండదని వాళ్ళు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కోర్టు ఆదేశాలను ప్రకారం నడుచుకోవాలని ఆ భూ యజమానులు కోరుతున్నారు..

## కార్పొరేట్ సంస్థల్లో మహిళల రక్షణ కల్పించాలి

**- ఉద్యోగ ప్రదేశాల్లో వేధింపులు నివారించాలి**

**అనకాపల్లి ఏప్రిల్ 21 :(ప్రభాతవార్త)**




మహారాష్ట్రలోని నాసిక్ నగరంలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) కార్యాలయంలో చోటుచేసుకున్నట్లు వెలువడిన లవ్ జిహాద్ ఆరోపణలకు సంబంధించిన అత్యంత కీలకమైన ప్రజా సమస్యపై మహారాష్ట్ర ప్రభుత్వం స్పందించి విచారణ చేపట్టి వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ విశ్వహిందూ పరిషత్ అనకాపల్లి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం అందజేశారు. అనకాపల్లి జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు డాక్టర్ డి డి నాయుడు మాట్లాడుతూ హిందూ మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న సహ ఉద్యోగులపై చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఉద్యోగ ప్రదేశాల భద్రతా ప్రమాణాలను పర్యవేక్షించే మరియు సంస్థల బాధ్యతను నిర్ధారించే జాతీయ స్థాయి పర్యవేక్షణ సంస్థను ఏర్పాటు చేయాలి. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు డాక్టర్ డిడి నాయుడు జిల్లా సహాయ కార్యదర్శి పీలా హేమ జగదీష్ నాయుడు అనకాపల్లి టౌన్ ప్రెసిడెంట్ సుదురుపాటి తాతాజీ , ప్రాంత ప్రతినిధి శ్రీకాళహస్తి , జిల్లా ప్రముఖులు జిఎల్ఎన్ శాస్త్రి, ఆదారి హరి, కూర్మనాద్, పిల్లి ఈశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మృతి.. యువకుడికి గ్రామం అండ

**బుచ్చయ్యపేట ఏప్రిల్ 21 ప్రభాతవార్త**



బుచ్చయ్యపేట మండలం సీతయ్యపేట గ్రామంలో మానవత్వానికి నిదర్శనంగా నిలిచే సంఘటన చోటుచేసుకుంది. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ముమ్మడి వరపు కుమారి కుటుంబాన్ని ఆదుకునేందుకు గ్రామ యువకులు ముందుకు వచ్చి తమ పెద్ద మనసును చాటుకున్నారు. మృతురాలి కుమారుడు కృష్ణకాంతకు తండ్రి లేకపోవడం, ప్రస్తుతం అమ్మమ్మ ఇంటి వద్ద నివసిస్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, యువకులు స్వచ్ఛందంగా నిధులు సేకరించారు. గ్రామంలో యువకులు చందాలు సేకరించి మొత్తంగా రూ.31,000లను సమీకరించారు. ఈ సేకరించిన మొత్తాన్ని కృష్ణకాంతకు అందజేసి, అతనికి ఆర్థికంగా కొంతమేర ఉపశమనం కలిగించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు యువకుల సేవా భావాన్ని ప్రశంసిస్తూ, ఇలాంటి సహాయాలు సమాజంలో మరింత మంది ముందుకు రావడానికి ప్రేరణగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు.

## లిక్విడ్ గంజాయితో పట్టుబడిన ఇద్దరు యువకులు

**గోల్కొండ ఏప్రిల్ 21, ప్రభాతవార్త**



పవర్ ఏ ఎల్ పురం ప్రభుత్వ ఆస్పటల్ సమీపంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ద్విచక్ర వాహనంపై ఇద్దరు యువకులు లిక్విడ్ గాంధిత లిస్టు పట్టుపడ్డారని కృష్ణాదేవిపేట ఎస్ ఐ రిషికేశ్వరరావు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో వాహన తనిఖీలు జరుగుతున్న సమయంలో కెటిఎమ్ బైక్ పై తరలివస్తున్న ఇద్దరు యువకుల్ని ఆపి తనిఖీ చేయగా ఒక కేజీ గంజాయి పట్టుబడింది అన్నారు. గుంటూరు జిల్లాకు చెందిన పెద్దిపాగ శ్రీకాంత్, కారుమూరి జోసఫ్ తంబిని తీసుకొని పట్టు పట్టిన గంజాయితోపాటు బైక్ను స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరు వద్ద నుండి రెండు సెల్ ఫోన్లు కూడా స్వాధీనం చేసుకున్నామని కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించామన్నారు.

## డ్రగ్స్ వాడకం పై దండి మార్చ్ 2.0 సైకిల్ యాత్ర

**అనకాపల్లి, ఏప్రిల్ 21:( ప్రభాతవార్త)**




డ్రగ్స్ వాడకం పై స్థానిక డైట్ కాలేజీ విద్యార్థులకు ఎడిషనల్ ఎస్పీ టి ప్రభాకర బాబు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆయ న మాట్లాడుతూ విద్యార్థి దశ అనేది చాలా ముఖ్యమని ఈ సమయంలో తీసుకునే నిర్ణయాలు తన జీవిత గమనాన్ని మార్చేస్తుందని, విద్యార్థులు డ్రగ్స్ దూరంగా ఉండాలంటూ పిలుపునిచ్చారు. విద్యార్థులు దేశంలో జరుగుతున్నటువంటి పరిస్థితుల గురించి తెలుసుకోవాలని, నార్కో టెర్రరిజం అంటే ఏమిటో వివరించారు. విశాఖపట్నం లీగల్ ఇన్స్పెక్టర్ కళ్యాణి మాట్లాడుతూ, యువకులు విద్యార్థులు క్షణిక ఆనందం కోసం వారు జీవితాలను అంధకారంలోకి నెట్టు కొ కుంటున్నారన్నారు. చిన్న వయస్సులో డ్రగ్స్ కి బానిస కావడం వలన భవిష్యత్తు నాశనం అవుతుందని , ఉద్యోగాలు రావు అని వివరించారు. గంజాయి తాగే, అమ్మేవారి పైన నిఘా పెట్టడం జరిగింది అని, డ్రగ్స్ కి టోల్ ఫ్రీ నంబర్ 1972 గురించి వివరించారు. అనకాపల్లి శ్రావణి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి సమాజ సమస్యలపై అవగాహనతో ఉండి వాటిపై ప్రజలకు డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి ఎవేర్నెస్ కల్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పట్టణ ప్రేమ్ కుమార్, రూరల్ అశోక్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ, అనకాపల్లి సి ఐ రమేష్, డైట్ కళాశాల ప్రిన్సిపాల్ .వైకుంఠ రావు బోధన, బోధనే తర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## భూములు రీ సర్వే ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- రీ సర్వే డీటీ సూరిబాబు**

**(ఎస్ రాయవరం ఏప్రిల్ 21 ప్రభాతవార్త )**



భూములు రీ సర్వే ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రీ సర్వే డీటీ సూరిబాబు అన్నారు. మండలంలో పెద ఉప్పలం. దార్లపూడి గ్రామాల్లో మంగళవారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతులకు చెందిన భూములు రీ సర్వే వలన ఎంతో మేలు జరుగుతుందన్నారు. రీ సర్వేకు సంబంధించి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. దార్లపూడి గ్రామంలో మండల సర్వేరు నరసింహమూర్తి రైతులకు అవగాహన సదస్సులో పలు సూచనలు సలహాలు తెలియజేశారు. రీసర్వే వలన సాగు చేస్తున్న ప్రతి రైతుకు తన భూములను సరిహద్దులతో సహా పూర్తిస్థాయిలో సరి చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పోలిశెట్టి పెద్ద ఈశ్వరరావు, పినపాత్రుని గణేష్, తాత బ్బాయి, శ్రీను, రైతులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనపై భద్రతా దృష్టి

**- ఐజీ, కలెక్టర్, ఎస్పీలతో ఏఎస్ఎల్ సమావేశం**

**(రాంబిల్లి ఏప్రిల్ 21 ప్రభాతవార్త)**





రాంబిల్లి మండలం జిరాయితీ చింతువా ఎ ం చా య ు తీ లో వెంకయ్యపాలెం, గజిరెడ్డిపాలెం గ్రామాల వద్ద ఈనెల 23వ తేదీన జరగనున్న రెన్యూ ఫోటో వాల్టాయిక్స్ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేయుచున్నారు, ఈ పర్యటనను పురస్కరించుకొని విశాఖ రేంజ్ ఐజి గోపీనాథ్ జట్టి ఐపీఎస్ మంగళవారం క్షేత్రస్థాయిలో పర్యటించి భద్రత ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్(ఐఏఎస్), జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా (ఐపీఎస్), మరియు అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) సంయుక్తంగా అధికారులకు దిశనిర్దేశం చేశారు, ముఖ్యమంత్రి హెలిప్యాడ్, సభా ప్రాంగణం మరియు కాన్వాయ్ వెళ్లే మార్గాల్లో ఎక్కడా చిన్నపాటి లోటుపాట్లు జరగకుండా పటిష్టమైన బందోబస్తు నిర్వహించాలని ఐజి ఆదేశించారు, విధుల్లో ఉండే ప్రతి అధికారి మరియు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని అనుమానిత వ్యక్తుల కదలికలపై దృష్టి సారించాలని సూచించారు, ముఖ్య మంత్రి బందోబస్తు విధులు ఆటంకం కలగకుండా అలాగే సామాన్య ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేయాలని స్పష్టం చేశారు, ప్రోటోకాల్ నిబంధనలను పాటిస్తూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పర్యటనను దిగ్విజయం చేయాలని కోరారు, అధికారుల బృందం హెలిప్యాడ్ ప్రాంగణాన్ని, సభా వేదికను మరియు వాహనాల పార్కింగ్ స్థలాలను నిశ్చితంగా పరిశీలించి అత్యవసర పరిస్థితుల్లో అనుసరించాల్సిన ప్రత్యామ్నాయ ప్రణాళికలపై చర్చించారు, ఈ సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్, అదనపు ఎస్పి ఎల్. మోహన్ రావు, చింతూరు ఏఎస్పి బి. హేమంత్, ఆర్డీవో వివి రమణ, ఎస్బి డిఎస్పి జి.ఆర్.ఆర్ మోహన్, పరవాడ ఇంచార్జ్ డిఎస్పి బి. మోహన్ రావు, రాంబిల్లి సిఐ సిహెచ్. నరసింగరావు మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**

మండలంలోని వేంపాడు సబ్ స్టేషన్ పరిధిలో నెల్లిపూడి పీడర్ నందు ఉన్న మూడు గ్రామాలకు బుధవారం విద్యుత్ సరఫరాకు కొంత అంతరాయం కలగనున్నదని ఈ ఈ రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లిపూడి ,గునుపూడి, డిఎల్ పురం గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఉపాధ్యాయ వృత్తిలో రమణ సేవలు మరువలేము

**- జిల్లా విద్యాశాఖ అధికారి పెన్నాడ అప్పారావు**

**(ఎస్ రాయవరం ఏప్రిల్ 21 ప్రభాతవార్త)**



ఎస్ రాయవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భీమవరంలో సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులుగా పని చేస్తున్న గోనిగింతలరమణ పదవి విరమణ సన్మానం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పొన్నాడ అప్పారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కేకేఎల్ ఎన్ ధర్మారావు, జిల్లా అధ్యక్షులు వై. శ్రీనివాసరావు స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సునీల్, కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## భూముల రిసర్వ్ వలన బహుళ ప్రయోజనం

**మాకవరపాలెం ఏప్రిల్ 21 ప్రభాతవార్త**



రైతులు సాగులో ఉన్న భూములకు రీ సర్వే చేయడం వల్ల బహుళ ప్రయోజనం చేకూరుతుందని మండల సర్వేర్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈమేరకు మంగళవారం మండలంలోని రాచపల్లి రెవెన్యూ పరిధిలోని భూములకు రీసర్వే భూములకు సంబంధించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా కార్యక్రమాలు ఉద్దేశించి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు చెందిన భూములకు పూర్తిస్థాయిల భద్రత కల్పిస్తూ సర్వే చేసే విధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మక కార్యక్రమం చేపట్టిందన్నారు. భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే కార్యక్రమాన్ని ప్రతి సాగు రైతు ఉపయోగించుకోవాలని వెంకటేశ్వరరావు కోరారు. కార్యక్రమంలో రాచపల్లి గ్రామ రెవెన్యూ అధికారి సాంబశివరావు గ్రామ పెద్దలు రుత్తల జోగుపాత్రుడు, వైస్ ఎంపీపీ రాజారావు గ్రామ పెద్దలు పెట్ల భద్రాచలంహాజరయ్యారు.

## కష్టపడి పార్టీ కోసం పని చేద్దాం: రాష్ట్ర వైకాపా నేత "వీసం"

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



ఐక్యమత్యంగా ప్రతి ఒక్కరం పనిచేసి పార్టీ కోసం కష్టపడదామని రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి దక్షిణ నియోజకవర్గ ఇంచార్జ్ వీసం రామకృష్ణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండలంలోని రాజయ్యపేట గ్రామంలో మంగళవారం వైస్సార్సీపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు ముందుగా గ్రామానికి వచ్చిన రామకృష్ణకు జడ్పీటీసీ గోసల కాసులమ్మ, మాజీ సర్పంచ్ పీక్కి రాంబాబు, మాజీ ఎంపీటీసీ పీక్కితాతిలు, మైలపల్లి బాబ్జి, మైలపల్లి సూరిబాబు, యెజ్జల అప్పలరాజు, పైడి తల్లమ్మ లఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఇటీవల మండల పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన గొర్ల గోవిందను పరిచయం చేశారు. అనంతరం పీక్కి నూకరాజు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ మాట్లాడుతూ పార్టీ కి కస్టపడి పనిచేసి అందరు ఐకమత్యంతో కలిసి ఉండి పార్టీని బలోపేతం చేయాలనీ అన్నారు. గ్రామానికి చెందిన కారే రాజుబాబుని రామకృష్ణ పార్టీకండువా కప్పి ఆహ్వానించారు. మండల పార్టీ అధ్యక్షులు గొర్ల గోవిందరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెలగ ఈశ్వరరావు, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకర వెంకటరావు, ప్రచార కమిటీ అధ్యక్షులు కొప్పిశెట్టి హరి, స్టూడెంట్ విభాగం అధ్యక్షులు యలమంచిలి చందు, మహిళా విభాగం అధ్యక్షురాలు రోహిణి రాణి తదితరులు పాల్గొన్న కార్యక్రమంలో రాజయ్యపేట వైస్సార్సీపీ నాయకులు, జడ్పీటీసీ ఆధ్వర్యంలో వీసం రామకృష్ణ సమీక్షంలో నూతనంగా నియమించబడిన మండల పార్టీ అధ్యక్షులు గోవిందరావును ఘనంగా సత్కరించారు.



## న్యూ సోలార్ భూమి పూజ ఏర్పాట్లపై స్థానిక ఎమ్మెల్యే సమీక్ష

**(రాంబిల్లి ఏప్రిల్ 21 ప్రభాతవార్త)**



రాంబిల్లి మండలం జిరాయితీ చింతువా పంచాయతీలో రెన్యూ ఫోటో వాల్టాయిక్స్ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు విచ్చేయుచున్న సందర్భముగా కూటమి నాయకులు సమీక్ష నిర్వహించారు, ఈ సందర్భంగా ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యుడు సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రానున్న నేపథ్యంలో కూటమి నాయకులు మరియు కార్యకర్తలు అందరూ పాల్గొని ఈ భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు, అలాగే జిల్లా యంత్రాంగం చేపట్టిన ఏర్పాట్లకు సహకరించాలని ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడకుండా అందరూ కలిసికట్టుగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, జిల్లా జాయింట్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్, వివిధ శాఖల అధికారులు, కార్పొరేషన్ల చైర్మన్లు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రెండు కేజీలు గంజాయితో వ్యక్తి అరెస్టు

**అనకాపల్లి రూరల్ ఏప్రిల్ 21 :(ప్రభాతవార్త)**



రెండు కేజీల గంజాయిని బైక్ పై తరలిస్తున్న వ్యక్తిని రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం సాయంత్రం అనకాపల్లి మండలం సంపతిపురం జంక్షన్ వద్ద రూరల్ పోలీసులు వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ నేపథ్యంలో బుచ్చి పేట నుండి అనకాపల్లి వైపు వస్తున్న ద్విచక్ర వాహనదారుడు వాహనాల తనిఖీ చేస్తున్న పోలీసులు చూసి పారిపోవడానికి ప్రయత్నించుగా అతనిని గమనించిన పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. అనుమానం వచ్చి ఆరా తీయగా కడప ప్రాంతం కమలాపురం చెందిన ప్రతాప్ రెడ్డి (37) తన బైక్ పై రెండు కేజీల గంజాయి అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. దీంతో బైక్ తో పాటు ప్రతాప్ రెడ్డి ని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై రవికుమార్ తెలిపారు.

## ఆధునిక పద్ధతిలో గేదెకు అరుదైన శస్త్రచిక్సి..

**- మండల పశు వైద్యాధికారి ప్రదీప్ కుమార్ లావేటి.**

**ముంచంగిపుట్టు, ఏప్రిల్ 21 (ప్రభాతవార్త)**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల కించాయిపుట్టు పంచాయతీ, కుమిడిపుట్టు గ్రామం, పెట్టియా సీతారం అనే రైతుకు చెందిన ఓ పాడి గేదే కాలువలో పడి తలభాగాన బలంగా గాయమైంది. దీంతో సమాచారం అందుకున్న మండల పశు వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్ కుమార్ లావేటి కుమిడిపుట్టు గ్రామం చేరుకొని సోమవారం గేదెను గాయపడిన తల భాగాన శస్త్ర చికిత్స చేసి గేదెను రక్షించారు. పశు వైద్య సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. గేదె తల అంతర్భాగాన 10 కుట్లు, పై భాగాన 12 కుట్లు వేసి గేదెను రక్షించారు. గేదె తల భాగంలోని (వెంట్రల్ ప్రాంతం)లో తీవ్రమైన లోతైన లేసరేటెడ్ గాయం అయిందని, క్లినికల్ పరీక్షలో గాయం లోతుగా ఉండి, అసమాన అంచులతో ఉండటం వల్ల ఇది ట్రామాటిక్ మూలం అని సూచిస్తుందని వైద్యాధికారి తెలిపారు. కఠినమైన అసెప్టిక్ పరిస్థితుల్లో పూర్తిగా శుభ్రపరిచి డెబ్రైడ్ చేసి అన్ని మలినాలు మరియు మృత కణజాలాన్ని జాగ్రత్తగా తొలగించమన్నారు. శస్త్రచికిత్స అనంతరం సంరక్షణలో విస్తృత స్పెక్ట్రమ్ యాంటీబయాటిక్స్, యాంటీ ఇన్ఫ్లమేటరీ ఔషధాలు మరియు సహాయక చికిత్స అందించమని పశువైద్య సిబ్బంది తెలిపారు.

## జేఈఈ లో అద్భుత ప్రతిభ చూపిన జీ.కే వీధి యువకుడు

**- ఆలిండియా స్థాయిలో 1205 ర్యాంకు సాధించిన అవగడ్డి కృష్ణ**

**గూడెం కొత్తవీధి, ఏప్రిల్ 21(ప్రభాతవార్త):**

జేఈఈ పరీక్షల్లో అల్లూరి జిల్లా జి.కేవీధి మండల కేంద్రానికి చెందిన యువకుడు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఆల్ ఇండియా స్థాయిలో 1205 ర్యాంక్ సాధించిన అవగడ్డి కృష్ణ ను పలువురు అభినందిస్తున్నారు. గూడెం కొత్త వీధి గ్రామానికి చెందిన ఆవగడ్డి బుజ్జి స్థానికంగా నూడిల్స్ విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆయన కుమారుడు ఆవగడ్డి కృష్ణ విశాఖపట్నంలోని ఆదిత్య కళాశాలలో ఇంటర్ విద్యను అభ్యసిస్తున్నారు. ఇటీవల నిర్వహించిన జేఈఈ పరీక్షలకు హాజరయ్యారు. ఈ పరీక్షల్లో ఆల్ ఇండియా స్థాయిలో కృష్ణ 1205 ర్యాంక్ సాధించినట్లు కళాశాల యాజమాన్యం మంగళవారం తెలిపింది. పేదింట పుట్టిన బుజ్జి నూడుల్స్ విక్రయిస్తూ కొడుకుని మంచి చదువులు చదివించాలన్న లక్ష్యంతో ఆదిత్య కళాశాలలో చదివిస్తున్నారు. తండ్రి కష్టం తెలిసిన కృష్ణ కష్టపడి చదివి జాతీయస్థాయిలో మంచి ర్యాంకు సాధించడం తల్లిదండ్రులు బుజ్జి , రత్నం సంతోషిస్తున్నారు. జాతీయస్థాయిలో ప్రతిభ చూపిన కృష్ణను పలువురు అభినందిస్తున్నారు.

## కర్తలిలో ఉపాధి పనులు ప్రారంభం



కంచిలి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : కంచిలి మండలం కొల్లూరు పంచాయతీ కర్తలి గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ పనులు ప్రారంభించారు. రాకాసి గెడ్డ చెరువులో తొమ్మిది లక్షల రూపాయలతో పనులను కంచిలి మండల ఐటీడీపీ అధ్యక్షులు వాసాల రమేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ పైల సూర్యనారాయణ రెడ్డి, టీడీపీ ప్రధాన కార్యదర్శి పైల రామారావు చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో పైల భగీరథి, కామేష్, కృష్ణ, భరతుడు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలి : తహసీల్దార్



కంచిలి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : మండలంలో రేషన్ డీలర్లు అందరూ రేషన్ లబ్దిదారులకు సరుకులు పంపిణీలో అవకతవకలు చేయకుండా సక్రమంగా పంపిణీ చేయాలని తాసిల్దార్ ఎన్. రమేష్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో నెలవారి సమావేశం జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అందజేస్తున్న సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలని తూకంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా, ఎటువంటి ఫిర్యాదులు లేకుండా సరుకులు పంపిణీ చేయాలని అన్నారు. కార్యక్రమంలో డిటి కూర్మారావు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## చంద్రన్న వేడుకను మరిచిన తెలుగు తమ్ముళ్లు




కొత్తూరు, ఏప్రిల్ 21 (ప్రభాతవార్త): ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో క్రమశిక్షణకు, కార్యకర్తల ఉత్సాహానికి మారుపేరైన తెలుగుదేశం పార్టీలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను పాతపట్నం నియోజకవర్గంలోని కొత్తూరు మండల నాయకులు, కార్యకర్తలు పూర్తిగా విస్మరించడం ఇప్పుడు జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా చంద్రబాబు పుట్టినరోజు అంటే కొత్తూరు మండలంలో పండుగ వాతావరణం కనిపిస్తుంది. ఊరూరా బ్యానర్లు, ఫ్లెక్సీలతో నిండిపోవాలి. ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు, రొట్టెల పంపిణీతో సేవా కార్యక్రమాలు హోరెత్తాలి. కానీ, ఈ ఏడాది సీన్ పూర్తిగా రివర్స్ అయ్యింది. కొత్తూరు మేజర్ పంచాయతీ పరిధిలో కనీసం ఒక్కచోట కూడా కేక్ కట్ చేసిన పాపాన పోలేదు. ఈ నిశ్శబ్దం వెనుక అసలు కారణం ఏంటన్నది ఇప్పుడు చర్చనీయాంశమైంది.

### గ్రూపు రాజకీయాల దెబ్బేనా?

పాతపట్నం నియోజకవర్గంలోనే అత్యధిక ఓటు బ్యాంకు ఉన్న కీలకమైన కొత్తూరు మండలంలో ఈ పరిస్థితి రావడం వెనుక 'కూటమి'లో నెలకొన్న అంతర్గత విభేదాలే ప్రధాన కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. కూటమి నేతల మధ్య సమన్వయం లేకపోవడం,పాతపట్నం నాయకత్వంలో నెలకొన్న వర్గపోరుతో కేడర్ అయోమయంలో పడిపోవడం. అధికారంలో ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో నాయకుల మధ్య సఖ్యత లేకపోవడంతో కార్యకర్తలు ఉత్సాహం కోల్పోయినట్లు కనిపిస్తోంది. అయితే జన్మదిన వేడుకలను నిర్వహించకపోవడంపై అధికార పార్టీలోని కొందరు నాయకులే పెదవి విరుస్తున్నారు. 'నాయకత్వ లోపం స్పష్టంగా కనిపిస్తోంది, గ్రూపు తగాదాలతో తలలు పట్టుకుంటున్న నేతలకు ఇదొక హెచ్చరిక లాంటిది'అని అంతర్గత చర్చల్లో అభిప్రాయపడుతున్నారు.చంద్రబాబు వంటి అగ్రనేత పుట్టినరోజునే విస్మరించడం అంటే, అది కేవలం మతిమరుపు కాదు. పాతపట్నం టీడీపీలో ముదురుతున్న సంక్షోభానికి నిదర్శనమని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. మరి ఈ 'నిశ్శబ్ద విప్లవం'పై అధిష్టానం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

## పది విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ సర్టిఫికెట్లు



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు సమగ్ర శిక్ష ఆదేశాల మేరకు ఐటి ఎలక్ట్రానిక్ ఫుడ్ ప్రాసెసింగ్ ఒకేషనల్ ట్రేడ్స్‌లో ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాంను విజయవంతంగా పూర్తి చేసారు. దీనికి గాను పాఠశాల హెచ్ఎం, ఇచ్ఛాపురం మండల ఇన్‌చార్జ్ ఎంఈవో సూర్యారావు, ఎంఈవో 2 విశ్వనాథంలు ముఖ్య అతిథులుగా పాల్గొని వారికి ఇంటర్న్‌షిప్ సర్టిఫికెట్లు టూల్ కిట్‌లను ప్రదానం చేసారు. భవిష్యత్‌లో వృత్తి విద్య కోర్స్ యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేసారు. పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ఆశి లతారెడ్డి, ఆశీ గౌరీ శంకర్ రెడ్డి ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్లు మల్లేష్, ప్రశాంత్ సాహు, జ్యోతి పాల్గొన్నారు.

## విద్యార్థులకు మజ్జిగ పంపిణీ




ఇచ్ఛాపురం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త: జ్ఞానభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో వేసవి తీవ్రత దృష్ట్యా విద్యార్థులకు ఉచితంగా చల్లని మజ్జిగ పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల కార్యదర్శి ముఖ్య కార్యనిర్వహణాధికారి జోహార్‌ఖాన్, ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వజ్రపు రమణమూర్తి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఐబి పండ, ప్రధానోపాధ్యాయురాలు రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్ కుమార్, అదనపు పరిపాలన అధికారిని సయ్యదా సుల్తానా, ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రకృతి వ్యవసాయంతో రైతులు ఆర్థికాభివృద్ధి'



సీతంపేట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : ప్రకృతి వ్యవసాయం సాగుతోనే రైతులు ఆర్థికాభివృద్ధి చెందుతారని రాష్ట్ర రైతు సాధికారత సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ బాబురావు నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం సీతంపేట మండలంలోని దిబ్బగూడ గ్రామంలో రెండు రోజులపాటు నిర్వహించే ప్రకృతి వ్యవసాయం వ్యవసాయ శాఖ కన్వర్జెన్సీ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 2030-31 నాటికి రాష్ట్రంలో 50 లక్షల ఎకరాల్లో 40 లక్షల మంది రైతులు సహజ సాగు చేపట్టాలనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆ దిశగా గ్రామీణ స్థాయిలో ప్రకృతి వ్యవసాయం పెంపొందించడానికి రైతులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం ప్రపంచంలో ఆర్గానిక్ సాగుకు మంచి డిమాండ్ ఉందని ఎటువంటి రసాయనాలు ఎరువులు వాడకుండా పంటలు పండించాలన్నారు. వీటికి అవసరమైన జీవామృతం, పంచగవ్య వంటి వాటితో భూసారాన్ని పెంచుతూ, పెట్టుబడి ఖర్చులను తగ్గించి, ఆరోగ్యకరమైన ఆహారాన్ని పండించడంపై దృష్టి సారించాల న్నారు. ప్రకృతి వ్యవసాయం డీపీఎం స్వర్ణలత. బాలు శివ నరేష్ అంబోజి, తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు




వీరఘట్టం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త: మండలంలో రేగులపాడులోని కేజీబీవిలో విద్యార్థినులకు మంగళవారం వీరఘట్టం ఎస్సై షణ్ముఖరావు ఆధ్వర్యంలో వారి సిబ్బందితో కలిసి ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఆపద సమయంలో అప్రమత్తంగా ఎలా ఉండాలి, చట్టపరమైన రక్షణ గురించి వివరించారు. అలాగే సమాజంలో మహిళలపై జరుగుతున్న వివిధ రకాల దాడులు, వేధింపుల పట్ల అవగాహన కల్పించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు మరియు వాటిని అడ్డుకోవడంలో విద్యార్థుల పాత్ర గురించి చర్చించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే తమను తాము ఎలా కాపాడుకోవాలో సూచనలు ఇచ్చారు. మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తతపై అవగాహన కల్పించారు. డ్రగ్స్‌కు బానిస కాకుండా ఉండాలని, మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం మరియు ప్రయాణాల్లో క్షేమంగా ఉండే పద్ధతులను నేర్పించారు. ముఖ్యంగా విద్యార్థినులు ధైర్యంగా, చైతన్యవం తంగా ఉంటూ తమ హక్కులను కాపాడుకోవాలని మరియు నేర రహిత సమాజ స్థాపనలో భాగస్వాములు కావాలని ఎస్సై షణ్ముఖరావు పిలుపునిచ్చారు.

## అందరికీ ఉపాధి పనులు కల్పించండి




సంతబొమ్మాళి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పించాలని జడ్పీటీసీ పాల వసంత రెడ్డి, ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మండలంలో 34 పంచాయతీల్లో ఏప్రిల్ 1, 2024 నుంచి మార్చి 31, 2025 వరకు జరిగిన ఉపాధి పనులపై సోషల్ ఆడిట్ ప్రజా వేదికను మంగళవారం నిర్వహించారు. మండలంలో ఉపాధి హామీ పథకం, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, సర్వ శిక్ష అభియాన్ కింద రూ.35 కోట్ల 91లక్షల 35వేల 302 రూపాయల పనులను చేపట్టారు. పంచాయతీల వారీగా జరిగిన పనులను వివరించారు. మండలంలో జరిగిన ఉపాధి పనుల్లో కొలతల్లో వ్యత్యాసం ఉన్నట్టు సోషల్ ఆడిట్ బృందం గుర్తించారు. కార్యక్రమంలో ప్రొసిడింగ్ ఆఫీసర్ సిహెచ్ శ్రీనివాస్‌రెడ్డి, డ్వామ ఏపిడి రాధా, పి.శైలజ, ఎంపీడీవో పి.జయంత్ ప్రసాద్, ఎస్ఆర్‌పి మాధవరావు, ఏపీఓ పి.నరసింహమూర్తి ఉన్నారు.

## జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో సత్తా చాటిన శ్రీఆదిత్య జూనియర్ కళాశాల



శ్రీకాకుళం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : సోమవారం ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో శ్రీకాకుళం కాకినాడ శ్రీ ఆదిత్య కాలేజీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి తమ సత్తా చాటారు. పొదుగు సాయికృష్ణ (96.17 శాతం) 8892వ ర్యాంక్, కోరడా నవనీత్ (95.43 శాతం) 11185వ ర్యాంక్, వాకాడ గాయిత్రి (92.38శాతం) 18551వ ర్యాంక్, వడ్డి రుచిత (90.68వ శాతం) 22090వ ర్యాంకులు సధించారు. అలాగే 85 శాతం పైబడి 21 మంది విద్యార్థులు సాధించారని విద్యా సంస్థల సెక్రటరీ ఎన్.కె.దీపక్‌రెడ్డి అభినందనలు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అధ్యాపకులను, తల్లిదండ్రులను కళాశాల సీఈఓ పి.రామారావు, కళాశాల డైరెక్టర్ బి.ఎస్.చక్రవర్తి మరియు ప్రిన్సిపాల్ ఎం.ఢిల్లేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ పి.అసిరినాయుడు అభినందించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం : పిన్నింటి



రణస్థలం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : రణస్థలం మండలం రణస్థలం పంచాయతీ చిన్న లంకపేట గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పనులు చేయడం జరుగుతుందని అన్నారు, కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకట రమణ, జనసేన నాయకులు రామారావు, కెల్ల హేమంత్ కుమార్, పిన్నింటి సురేష్ గురువులు, మహేష్, వార్డు మెంబర్లు పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన



ఆముదాలవలస, ఏప్రిల్ 21 (ప్రభాతవార్త): రాష్ట్రంలోని మహిళలకు ఆర్థిక అభివృద్ధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆముదాలవలస ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవి కుమార్ అన్నారు. మంగళవారం ఆముదాలవలస మున్సిపల్ కార్యాలయంలో వెలుగు మహిళా సంఘా ల సహాయకులకు సెర్ప్ ఆధ్వర్యంలో సెల్‌ఫోన్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళలు సంఘంలోని వివిధ పనుల కోసం స్మార్ట్ ఫోన్లు అవసరమని గుర్తించి మహిళలకు ఉచితంగా అందించడానికి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని వీటిని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థిక పరిపుష్టి గల మహిళలుగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఇప్పటికైనా పని చేస్తున్న కూటమి ప్రభుత్వానికి తమ సంపూర్ణ మద్దతు మహిళలు అందివ్వాలని కోరారు. ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, టిడిపి నాయకులు ఏ. రాంబాబు, ఎస్. మురళి, కడగల కృష్ణ, కే గోవిందరావు, ఏపిఎం గురుగుబెల్లి నారాయణరావు, నియోజకవర్గం పరిధిలోని మహిళా సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌లో రాత్రిపూట భోజనం అందించాలి



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్‌లో అన్నా క్యాంటిన్ అడ్వైజరీ కమిటీ సమావేశం జరిగింది. ఇచ్ఛాపురం అన్నా క్యాంటీన్ ఆవరణలో ఎండాకాలం వేడి నిమిత్తం ప్రజలు లైన్‌లో నిలబడినప్పుడు ఇబ్బందులకు గురవుతున్నందున రేకు షెడ్ ఏర్పాటు చెయ్యవలసినదిగా మరియు రాత్రి వేళల్లో కూడా భోజన సదుపాయంను కల్పించాలని అన్నా క్యాంటీన్ చైర్మన్ ఆశి లీలారాణి కోరారు. సమావేశంలో రాష్ట్ర అన్నా క్యాంటీన్ సిఈవో వంశీధర్‌ను కోరారు. కార్యక్రమంలో కొయిల రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతో రైతులకు మిగిలింది కన్నీరేనా ? : ఎమ్మెల్యే



పాతపట్నం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని రైతు సంక్షేమాన్ని గాలి కొదిలేసిందని, మొక్కజొన్న పండించిన రైతులను తీవ్రంగా నష్టపరుస్తోందని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి మండిపడ్డారు. మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. పాతపట్నం నియోజకవర్గంతో పాటు జిల్లా వ్యాప్తంగా మొక్కజొన్న రైతులు పడుతు న్న ఇబ్బందులపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పంట చేతికి వచ్చి రోజులు గడుస్తున్నా ప్రభుత్వం ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం అత్యంత దుర్మార్గమని, పాతపట్నం నియోజకవర్గంలో సుమారు 6 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేయగా, గిట్టుబాటు ధర లేక రైతులు కుదేలవుతున్నారని తెలిపారు. మొక్కజొన్న రైతులకు కనీస మద్దతు ధర కల్పించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో రైతులకు అండగా నిలిచిన వ్యవస్థలన్నీ నేడు నిర్వీర్యమయ్యాయని, పండిన పంటను అమ్ముకోలేక, ఇంట్లో దాచుకునే స్థలం లేక రైతులు రోడ్ల పక్కనే ఆరబెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టిన పెట్టుబడులు కూడా రాక రైతులు అప్పుల పాలవుతున్నారని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో రైతులకు అండగా ఉండి ఆర్బీకేల ద్వారా మద్దతు ధర కల్పించామని, కానీ నేడు కూటమి ప్రభుత్వం దళారులకు కొమ్ముకాస్తూ రైతుల పొట్ట కొడుతోందని, ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దునిద్ర వీడి తక్షణమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, మద్దతు ధరకు మొక్కజొన్నను దళారుల ప్రమేయం లేకుండా ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడ్ని కలిసిన సిరిపురం దంపతులు



పాతపట్నం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : పాతపట్నం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ బిఎల్ఏ1 గా నియమితులైన సిరిపురం త్రివేణి, తన భర్త బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావుతో కలిసి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా నియోజకవర్గ స్థాయిలో ఎన్నికల సంఘం అధికారులతో సమన్వయం చేసుకోవడం, ప్రతి బూత్‌లో పార్టీ ఏజెంట్లను నియమించే కీలక బాధ్యతలను తనకు అప్పగించినందుకు త్రివేణి ఈ సందర్భంగా మాధవ్‌కు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అధిష్టానం తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని, పాతపట్నం నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగిరేలా, పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆమె తెలిపారు. సిరిపురం తేజేశ్వరరావు, త్రివేణి దంపతులను పీవీఎన్ మాధవ్ అభినందించి పాతపట్నంలో బీజేపీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను రాష్ట్ర పార్టీ తరపున అందిస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.

## వైద్య, ఆరోగ్య రంగంలో శాంతికుమారి సేవలు అమోఘం



వీరఘట్టం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : వీరఘట్టం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్.విగా ఓ.శాంత కుమారి చేసిన సేవలు అమోఘమని, ఈమెను ఆదర్శంగా తీసుకోవాలని పి.హెచ్.సి వైద్యాధికారి డా. బి.ప్రదీప్ కుమార్ కొనియాడారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పి.హెచ్.ఎన్‌గా పదోన్నతి పొంది విజయనగరం జిల్లా తెర్లాం పిహెచ్‌సికి బదిలీపై వెళ్లిన సందర్భంగా శాంతకుమారిని ఘనంగా సత్కరించిన సందర్భంగా మాట్లాడారు. వీరఘట్టంలో పనిచేసిన కాలంలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి, వైద్య రంగానికే వన్నె తెచ్చారని, ఉన్నతాధికారులు ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ సకాలంలో తన పనులను నిర్వర్తించే వారని ఆయన కొనియాడారు. ఈమెను తోటి సిబ్బంది ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన హితవు పలికారు. బదిలీ పై వెళ్లిన తెర్లాం పిహెచ్‌సిలో కూడా తన సేవలను రెట్టింపు చేసి, అక్కడ కూడా ప్రజా మన్ననలు అందుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా శాంత కుమారిని పిహెచ్‌సి సిబ్బంది దుశ్శాలువతో సత్కరించి, మెమొంటోను అందజేసి తాను చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో డా. ఎం.సాయి కుమార్, ఎంపీ హెచ్ ఈ ఓ కె.వి.రమణమూర్తి, హెచ్ వి ఒ. సుభద్రామణి, హెల్త్ ఎడ్యుకేట ర్ ఆదిలక్ష్మితో పాటు ఎం ఎల్ హెచ్ పి, ఏ ఎన్ ఎం లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



కంచిలి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం చేశారు. కంచిలి మండలం కర్తలి గ్రామంలో ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు కృష్ణవేణి చాందినీలను ఎంఈఓ సప్పటి శివరాం ప్రసాద్, చిట్టిబాబులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి కంచిలి మండలం అధ్యక్షులు వాసాల రమేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ పైల సూర్యనారాయణ రెడ్డి, చైర్మన్ రాముడు, మోహన్‌రావు, లక్ష్మీనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## ఘనంగా ఆంజనూయ స్వామి 19వ వార్షికోత్సవం



కోటబొమ్మాళి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : మండలంలోని కురుడు పంచాయతీ పరిధి చౌదరి కొత్తూరులో శ్రీ ప్రసన్న అంజనేయస్వామి వారి 19వ వార్షికోత్సం నాళ్ళ ఆదినారాయణ (చిన్న) ఆద్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పెద్దఎత్తున చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని అన్ని విదుల్లో స్వామివారి తీరువీధి నిర్వహించారు. పరిసర గ్రామాలైన కురుడు, దంత, రామయ్యపేట తదితర గ్రామాలకు చెందిన భక్తులు స్వామి వారి పూజల్లో పాల్గొన్నారు. అలాగే సుమారు 2వేలు మందికి అన్నసమరాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో పీఏసీఎస్ అద్యక్షురాలు వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, చింతల సింహాచలం, బోర అప్పారావు, గ్రామస్థులు పాల్గొన్నారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు 76 జన్మదినం సందర్భంగా నాళ్ళ ఆదినారాయణ ఆద్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించి మోక్ష బ్లడ్ సెంటర్‌కు అందజేశారు.

## ప్రతి ఇంటికీ పీయూసి కమిటీ చైర్మన్

ఆమదాలవలస, ఏప్రిల్ 21 (ప్రభాతవార్త) : ఌన్సిపాలిటీలో ప్రతి వార్డుకు తాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. మంగళవారం పురుషోత్తపురం పంచాయతీలో అలమాజీపేట పంపు హౌస్ వద్ద రూ.84 కోట్ల ఏఐబి అమృత్ 2.0 నిధులతో మంచినీటి పథకానికి ఎమ్మెల్యే రవికుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు శుద్ధమైన త్రాగునీటిని అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే పట్టణంలో ఉన్న ప్రజలకు నీటి సమస్యలు తగ్గి ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల్లో ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని పట్టణ ప్రజలకు నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. మున్సిపాలిటీలో చివర వార్డులు కూడా త్రాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, మాజీ వైస్ చైర్మన్ కె.వి. రాజ్యలక్ష్మి, పట్టణ పార్టీ అధ్యక్షులు సంపదరావు మురళీధర్, కిల్లి లక్ష్మణరావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు బోయిన సునీత, కూన ఆంజనేయులు, నాగళ్ళ మురళీధర్, పేడాడ వెంకటరమణ, కిల్లి ప్రసాదరావు, పీవీకే రాజు, మున్సిపల్ సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సంతృప్తిలో రాష్ట్ర సగటున దాటాలి : కలెక్టర్




శ్రీకాకుళం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : ప్రభుత్వ సేవలకు సంబంధించి ప్రజల్లో ఉండే సానుకూల దృక్పథం జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాష్ట్ర సగటు కంటే తక్కువ ఉండకూడదని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ యంత్రాంగం పనితీరు మెరుగు పడటంతో పాటు, ప్రజలకు అందుతున్న సేవలపై స్పష్టమైన వ్యూహంతో ముందుకు సాగాలని ఆయన దిశానిర్దేశం చేశారు.మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి మండలం, జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంతృప్తి స్థాయిని పెంచేందుకు అధికారులు నిరంతరం శ్రమించాలని సూచించారు. ముఖ్యంగా 'సారథి', 'వాహన్' సేవలతో పాటు ఆర్టీసీ బస్సు సర్వీసులు, బస్సు స్టేషన్ల నిర్వహణపై ప్రజల నుంచి వస్తున్న స్పందనను ఎప్పటికప్పుడు విశ్లేషించుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద పని దినాల కల్పనను పెంచాలని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఉపాధి కల్పించడంలో అలసత్వం వహించకూడదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. మండల కేంద్రాల నుంచి ప్రత్యేక అధికారులు, ఆర్డీఓలు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

## నీట ఎద్దడి నివారణకు పైపులైను కోసం పరిశీలన

కవిటి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : ఇద్దివానిపాలేం గ్రామానికి నీటి సంబంధిత అధికారులు రావడం జరిగింది. ఇటీవల గ్రామసభలో ప్రజల నీటి ఎద్దడి సమస్యలు తెలుసుకున్న స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి జిల్లా డిఈ గోపాలకృష్ణ సమక్షంలో గ్రామంలో నీరు ఎక్కడ ఎక్కువ ఇబ్బంది ఉందో తెలుసుకుని ఆయా వీధుల్లో పైపు లైన్ కోసం పరిశీలించడం జరిగింది. త్వరలో పైపు లైన్‌లు వేయడం జరుగుతుందని చెప్పారు. ఉద్దానం ఏఈ చైతన్య, కవిటి ఏఈ వంశీతో పాటు గ్రామ పెద్దలు, కూటమి నాయకులు ఉప్పాడ నెహ్రు, వారధి పురుషోత్తం, గణగళ్ల తారకేష్, పాండురాజు పాల్గొన్నారు.

## చలివేంద్రంలో మజ్జిగ ప్రారంభం



రణస్థలం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : మండల కేంద్రం జే ఆర్ పురం వారు నిర్వహిస్తున్న చలివేంద్రంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మండలం స్పెషల్ ఆఫీసర్ మరియు మండల ఎంపీడీవో ఈశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్, ఇంజనీరింగ్ ఏఈఈ ఎల్.అప్పన్న చేతుల మీదుగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది. బాలి రాంనాయుడు, రిటైర్డ్ హైస్కూల్ మాస్టర్ స్వర్గీయ బాలి రమణమూర్తి మాస్టర్ జ్ఞాపకార్థం మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సహాయకులు. విజయేంద్ర కుమార్, సచివాలయం సిబ్బంది, సిస్టం ఆపరేటర్ రామకృష్ణారెడ్డి, ప్రజలు, పారిశుద్ధ్య కార్మికులు, శానిటేషన్ మేస్త్రి పాణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, **NARAMSETTY SRAVANI**, W/O NARAMSETTY VENKATA KRISHNA R/O MAIN ROAD GARABANDHA GAJAPATI PIN 761215. ODISHA. Have changed my name from **NARAMSETTI SRAVANI** (Old name) to **NARAMSETTY SRAVANI** (New name). Hence I will be called as **NARAMSETTY SRAVANI** (New name) for all purpose.

కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం : విశాఖపట్నం-I
#9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం-530003.

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:
1) శ్రీమతి కిల్లి కృపారాణి, భర్త: కె. రామమోహన రావు, డోర్ నెం.2-227/228, రోటరీ నగర్, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్.
2) శ్రీ కిల్లి రామమోహన రావు, డోర్ నెం.2-227/228, రోటరీ నగర్, టెక్కలి.
3) శ్రీ కిల్లి విక్రాంత్, తండ్రి: కె. రామమోహన రావు, డోర్ నెం.2-227/228, రోటరీ నగర్.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, విశాఖపట్నం కంచరపాలెం బ్రాంచ్ నుండి శ్రీమతి కిల్లి కృపారాణి, శ్రీ కిల్లి రామమోహన రావు, మరియు శ్రీ కిల్లి విక్రాంత్ వారు పొందిన ఋణసౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | ప్రస్తుత తేదీ నాటికి బకాయి మొత్తం వడ్డీతో | వడ్డీ రేటు |
|---|---|---|---|
| Canara Mortgage A/c No.2434605000004 | 11-12-2015 తేదీన రూ.1,00,00,000/- | రూ. 10,61,836.26/- | 12.75% |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని 11-04-2026 తేదీన నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.10,61,836.26/- (అక్షరాల పది లక్షల అరవై ఒక్క వేల ఎనిమిది వందల ముప్పై ఆరు రూపాయల ఇరవై ఆరు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

**తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి**

ASSET ID : 200011907813 : విశాఖపట్నం జిల్లా,గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, ద్వారకానగర్ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, మాధవధార గ్రామం, మాధవధార ఉడా లే-అవుట్, సర్వే నెం.8/2, ప్లాట్ నెం.హెచ్.ఐ.జి-96, డోరు నెం. 39-33-2/3 నందు మొత్తం 433 చ॥గ॥ స్థలంతో అందులోని క్రింది అంతస్తు 1855 చ॥అ॥, మొదటి అంతస్తు 1855 చ॥అ॥ మరియు రెండవ అంతస్తు 1855 చ॥అ॥ కలిగిన ఆర్‌సిసి బిల్డింగ్ యావత్తు. **హద్దులు: తూర్పు:** 40 అ॥ వెడల్పు రోడ్డు, **పడమర:** డి.నెం. 39-33-14 గల ఆర్.సి.సి. ఇల్లు, **దక్షిణం:** ప్లాట్ నెం.HIG-97 లోని ఎమ్. కుమారస్వామికు చెందిన డోర్ నెం. 39-33-2 గల ఇల్లు, **ఉత్తరం:** ప్లాట్ నెం. HIG-95 లోని డోర్ నెం.39-33-3 గల ఇల్లు. **కొలతలు:** తూర్పువైపు: 60 అ॥ లేదా 18.30 మీ॥, పడమర వైపు: 60 అ॥ లేదా 18.30 మీ॥, ఉత్తరం వైపు: 65 అ॥ లేదా 19.82 మీ॥, దక్షిణం వైపు: 65 అ॥ లేదా 19.82 మీ॥. **టైటిల్ హోల్డర్: శ్రీమతి కిల్లి కృపారాణి.**

తేది: 15.04.2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

22-4Pg9cheli.qxd:22-4Pg9cheli.qxd 1/1/02 6:09 AM Page 1



## సమ్మర్ కిడ్స్ జలకాలాటలలో..

వేసవి వచ్చిందంటే చాలు.. పాఠశాలల గడియారాలు మౌనంగా మారిపోతాయి, పుస్తకాల సువాసన కాస్త తగ్గిపోతుంది, కానీ వీధుల్లో నవ్వుల శబ్దం రెట్టింపు అవుతుంది. ఈ కాలం అసలైన యజమానులు 'సమ్మర్ బాయ్స్' తమ చిన్న చిన్న ప్రపంచాల్లో పెద్ద పెద్ద ఆనందాలను వెతుక్కుంటూ తిరిగే కుర్రాళ్లు.

ఉదయం సూర్యుడు కాస్త మెల్లగా పైకి ఎగసి వస్తుండగానే, వీరు ఇప్పటికే బయట ఉంటారు. ఎవరి చేతిలోనో బ్యాట్, ఇంకొకరి దగ్గర పాడైపోయిన టెన్నిస్ బాల్.. అంతే, వారి క్రికెట్ స్టేడియం రెడీ. రోడ్డు మధ్యలో స్టంప్స్ వేసి, ఒక సిక్స్ కొట్టగానే "అవుట్" అనే రూల్స్తో ఆడే ఆ ఆటల్లో ఓ ప్రత్యేక మజా ఉంటుంది. అక్కడ అంతర్జాతీయ నియమాలు అవసరం లేదు స్నేహమే ఒక్కటే నియమం.

మధ్యాహ్నం వేడి పెరిగినప్పుడు, చెట్టు నీడలే వీరి ఏసీ గదులు. మామిడి చెట్టు కింద కూర్చొని పచ్చి మామిడికాయలు తింటూ, ఉప్పు మిర్చి పొడి చల్లి ఆస్వాదించే ఆ రుచిని ఏ ఫైవ్ స్టార్ హోటల్ కూడా ఇవ్వలేదు. కొందరు చెరువుల దగ్గరకి వెళ్లి ఈత కొడతారు, మరికొందరు ఇంటి మేడపై కూర్చొని గాలిపటాలు ఎగరేస్తారు.



సాయంత్రం సమయం అయితే మరింత సందడి. గిల్లీదండా, కబడ్డీ, లగోరి.. ఒక్కో ఆట ఒక్కో జ్ఞాపకం. ఈ కుర్రాళ్లకు మొబైల్ ఫోన్లు



అవసరం లేదు. వారి ఆటలే వారి ఎంటర్టైన్మెంట్. చీకటి పడే వరకు నవ్వులు, అరుపులు ఆగవు.

కానీ "సమ్మర్ బాయ్స్" అంటే కేవలం ఆటలే కాదు. ఈ కాలంలోనే వాళ్లు జీవితాన్ని కూడా నేర్చుకుంటారు . ఓటమిని అంగీకరించడం, గెలుపును పంచుకోవడం, స్నేహాన్ని నిలబెట్టుకోవడం. చిన్న చిన్న గొడవలు పడతారు, వెంటనే మళ్ళీ కలిసిపోతారు. అదే వారి నిజమైన బలం.

ఇప్పటి డిజిటల్ యుగంలో ఈ దృశ్యాలు కొంచెం తగ్గుతున్నా, ఇంకా కొన్ని ఊళ్లలో, కొన్ని వీధుల్లో ఈ సమ్మర్ బాయ్స్ జీవిస్తున్నారు. వారి నవ్వుల్లో వేసవి అసలు అర్థం దాగి ఉంది. వేసవి ముగిసిన తర్వాత పాఠశాలలు మళ్లీ మొదలవుతాయి. కానీ ఈ కుర్రాళ్ల జ్ఞాపకాలలో ఈ సెలవులు ఎప్పటికీ నిలిచిపోతాయి. ఎందుకంటే వేసవి వారి బాల్యానికి ఉన్న అత్యంత అందమైన అధ్యాయం.

## ఐఏఎస్ అన్న రాజం తొలి మజిలీ

భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన 1951లో ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఏఎస్)లో చేరిన మొట్టమొదటి మహిళ అన్న రాజం మల్హోత్రా (వివాహపూర్వం జార్జ్). ఆమె 1950లో పరీక్షలో ఉత్తీర్ణత సాధించి భారతదేశపు మొట్టమొదటి మహిళా ఐఏఎస్ అధికారిణిగా గుర్తింపు పొందారు. ఆమె తన మొదటి నియామకంగా తిరుపత్తూరు సబ్ కలెక్టర్‌గా నియమితులయ్యారు. ఆ పదవిని చేపట్టిన మొదటి మహిళగా నిలిచారు. తనను తాను మహిళా సాధికారతకు ప్రతీకగా ఎప్పుడూ భావించుకోలేదు. తాను కేవలం తన పనిని చక్కగా చేయాలనుకుంటున్నానని ఆమె తరచుగా చెప్పేవారు. అయినప్పటికీ, అలా చేయడం ద్వారా, ఆమె వ్యవస్థనే మార్చారు. లెక్కలేనంత మంది మహిళా అధికారులు ఆమెను అనుసరించడానికి మార్గం సుగమం చేశారు. ఆ తర్వాత, ఆమె మద్రాసు ప్రభుత్వంలోని వివిధ శాఖలలో అండర్ సెక్రటరీ , డిప్యూటీ సెక్రటరీ పదవులను నిర్వహించారు. భారతప్రభుత్వంలో, ఆమె ఆర్థిక మంత్రిత్వ శాఖ, వ్యవసాయ మంత్రిత్వ శాఖ, విద్యా , సాంస్కృతిక మంత్రిత్వ శాఖ మొదలైన ముఖ్యమైన మంత్రిత్వ శాఖలలో పనిచేశారు. తన సర్వీసు కాలంలో ఏడుగురు ముఖ్య మంత్రులు, ఎనిమిది మంది ప్రధానమంత్రులతో కలిసి పనిచేసిన ఘనత ఆమెకు ఉంది. నవశేవా పోర్ట్ ట్రస్ట్ ఛైర్‌పర్సన్‌గా ఆమె పదవీకాలంలో, దానిని భారతదేశపు మొట్టమొదటి కంప్యూటరీకరించిన ఓడరేవు (పోర్టు)గా మార్చడంలో మల్హోత్రా కీలక పాత్ర పోషించారు. ముంబాయిలోని పశ్చిమ తీర ప్రాంతంలో గల నవశేవా పోర్ట్ (జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్, జేఎన్‌పీపీ) భారత దేశంలోనే అతిపెద్ద కంటైనర్ పోర్ట్. మహిళలకు వృత్తిపరమైన అవకాశాలు చాలా తక్కువగా ఉండే ఆ కాలంలో, అన్నా చెన్నైలోని అకౌంటెంట్ జనరల్ కార్యాలయంలో"అప్పర్ డివిజన్ క్లర్క్ (యుడిసి)"గా తన ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. కాగా 1950లో, ఇంజనీరైన ఆమె బంధువు ఒకరు సివిల్ సర్వీసెస్ పరీక్ష దరఖాస్తు పత్రాన్ని ఇంటికి తీసుకువచ్చేంత వరకు, సివిల్ సర్వీసుల్లో చేరాలనే ఆలోచన ఆమెకు ఏమాత్రం లేదు. సివిల్స్ పరీక్ష దరఖాస్తు కోసం చెల్లించాల్సిన రు.140 కూడా ఆ రోజుల్లో ఒక సాధారణ కుటుంబమైన వారికి, భారీ మొత్తంగా అనిపించడంతో ఆమె స్నేహితురాలి తల్లి ఒకరు సాయమందించారు. యూపీఎస్సీ ఛైర్మన్ నేతృత్వంలో, నలుగురు ఐసిఎస్ అధికారులతో కూడిన ఇంటర్వ్యూ బోర్డు కూడా ఆమెను పరిపాలనా సేవలో చేరవద్దని నిరుత్సాహపరిచింది. మహిళలకు మరింత అనువైనవిగా వారు భావించే ఫారిన్ సర్వీస్ లేదా ఇతర సెంట్రల్ సర్వీసెస్‌లో చేరేందుకు ఆమెకు సూచించారు. అయితే కష్టపడి సాధించిన దానిని అంత సులభంగా వదులుకునే నైజం లేని అన్నా రాజం మాత్రం 'పురుషులు పరిపాలనా విధులు నిర్వహించగలిగినప్పుడు, స్త్రీలు ఎందుకు నిర్వహించలేరు?' అని ఆమె ఎదురు ప్రశ్నించారు. ఆమె ముందు నిలిచిన ప్రతి అడ్డంకి కూడా ఆమె ప్రగతిని నిలిపే అడ్డు గోడగా కాకుండా, అధిరోహించే నిచ్చెన మెట్లుగా మారాయి. అప్పటి మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రి చక్రవర్తుల రాజగోపాలాచారి సహా ప్రభుత్వ ఉన్నతాధికారులు ఒక మహిళను క్షేత్రస్థాయి పదవికి ప్రత్యేకించి జిల్లా సబ్‌కలెక్టర్ బాధ్యతలు అప్పగించడం పట్ల సందేహం వెలిబుచ్చినట్లు పలు నివేదికలు సూచిస్తున్నాయి. అయితే, గుర్రపు స్వారీ, రైఫిల్, రివాల్వర్ షూటింగ్ , మేజిస్ట్రేట్ అధికారాల వినియోగంలో శిక్షణ పొందిన ఆమె మాత్రం దీనిని అంగీకరించడానికి నిరాకరించారు. అప్పుడు హోం మంత్రిగా, ఉప ప్రధానమంత్రిగా ఉన్న సర్దార్ పటేల్ ఆమెకు అండగా నిలిచి ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్‌లో చేరడానికి తన సంపూర్ణ మద్దతు ఇచ్చారు. మహిళల ప్రవేశానికి వీలు కల్పించేలా సివిల్ సర్వీసెస్‌ను సంస్కరించిన ఘనత పటేల్‌కే దక్కుతుంది. చివరికి ఆమె పంతం నెగ్గి మద్రాసు రాష్ట్రంలోని తిరుపత్తూరు సబ్‌కలెక్టర్‌గా నియమితులయ్యారు. ఎట్టకేలకు, వివాహం చేసుకుంటే సేవలను రద్దు చేస్తామన్న షరతుతో కూడిన ఉత్తర్వుతో ఆమె నియామకం జరిగింది. ఆమె దానిని సవాలు చేయనప్పటికీ, ఆ వివక్షాపూరిత నిబంధనను అధిగమించి, చివరికి తన బ్యాచ్‌మేట్ అయిన ఆర్.ఎన్. మల్హోత్రాను 1975లో ఆయన అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) లో బాధ్యతలు నిర్వహిస్తున్నప్పుడు వివాహం చేసుకున్నారు. సివిల్ సర్వెంట్‌గా ఆమె సుదీర్ఘ ప్రయాణంలో, ఆమె అధిగమించిన అనేక అడ్డంకులలో ఆ బోర్డు మొట్టమొదటి మజిలీ మాత్రమే. అత్యంత బాధ్యతాయుతమైన అధికార హోదాలను సమర్థవంతంగా నిర్వహించడంలో అన్నా రాజం మల్హోత్రా తన తర్వాతి తరాల మహిళలకు మార్గాలను సుగమం చేశారు. భారతదేశపు మొట్టమొదటి మహిళా ఐఏఎస్



అధికారిణి అయిన అన్నాకు తన ఉద్యోగం పట్ల అచంచలమైన అంకితభావం ఉండేది. పురుషాధిక్య వ్యవస్థలో ఆమె ప్రశాంతమైన సంకల్పం, కఠోర శ్రమ ప్రత్యేకంగా నిలిచాయి. శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత, అప్పటి మద్రాసు రాష్ట్రానికి కేటాయించబడిన ఆమెకు మొదటి నియామకంగా రాష్ట్ర సచివాలయంలో ఒకపదవిని ప్రతిపాదించారు. పురుషాధిక్యం కొనసాగుతున్న ఆ రోజులలో ఆమె తరచుగా ఏకైక మహిళా అధికారిణిగా ఉండేవారు. మరింత ఆశ్చర్యకరంగా ఆ రోజులలో మహిళా అధికారులకు వసతి కల్పించడానికి అదనపు మౌలిక సదుపాయాలు లేదా ప్రోటోకాల్‌లు ఏవీ ఉండేవి కావు. మూడు దశాబ్దాలకు పైగా ఆమె రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాలలో అనేక కీలక పదవులను నిర్వహించారు. భారత ప్రభుత్వానికి కార్యదర్శిగా పనిచేసిన మొట్టమొదటి మహిళగా కూడా ఆమె ఘనత సాధించారు. ఆమె చేసిన సేవలకు గుర్తింపుగా, భారత ప్రభుత్వం 1989లో ఆమెను దేశంలోని అత్యున్నత పౌరపురస్కారాలలో ఒకటైన పద్మభూషణ్ తో సత్కరించింది. 1996లో పదవీ విరమణ చేసిన ఆమె 2018లో 91 ఏళ్ల వయసులో కన్నుమూశారు.

* యేచన్ చంద్ర శేఖర్

## చక్కెర వ్యాధికి మధుర ఫలంతో చెక్!

మేలిమి బంగారు ఛాయల మిసిమి పండ్లంటే ఏమిటో తెలుసా! అదేనండి మామిడి పళ్లు. అవి ఇప్పుడు మధురఫల రసాలే అయినా మధురానుభూతిని ఇచ్చే రసఫలాలు కూడా. ఎండ తీవ్రత తట్టుకోలేక గ్రీష్మతాపాన్ని భరించలేని కాలంలో 'మామిడి' మధుర సంతర్పణ చేస్తుంది. కానీ ఇలాంటివి ఇప్పుడు అందరికి తినే యోగ్యత ఉండదు. అదేనండి ఊబకాయులకు నిషిద్ధమన్నమాట. మామిడి తినీ తినగానే ఊబకాయుల్లో చక్కెర స్థాయిలు ఇట్టే పెరిగిపోతాయట. ఇదొక అధ్యయనం ద్వారా తెలిసిన విషయాలు. రోజూ మామిడిని తింటేనే ఈ తిప్పలు. ఎప్పుడైనా తింటే పర్వాలేదన్నమాట. కానీ దీని ప్రభావంపై ఓక్లహమా యూనివర్సిటీ పరిశోధకులు చేసిన పరిశోధనల్లో మామిడితో గ్లూకోజు అదుపులో ఉంటుందని తేల్చారు. అలా అని 'పండ్ల బుట్టలు లాగించేస్తే ఏమవుతుందో మరికొన్ని అధ్యయనాలు కాస్త భిన్నంగానే చెప్పాయి. ప్రతి పది గ్రాముల మామిడి తాండ్రను కొంతమంది చేత తినిపించి పన్నెండు వారాల తర్వాత పరిశీలిస్తే గ్లూకోజు మోతాదులో గణనీయంగా తగ్గాయట. మామిడిలోని పాలీఫెనాల్స్ రొమ్ము కేన్సర్, కేన్సర్ రహిత కణాల్లో వాపులను అదుపు చేస్తున్నట్లు కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి.



## వేసవిలో సిలిండర్‌తో జాగ్రత్త

వేసవిలో గ్యాస్ సిలిండర్ను సురక్షితంగా ఉపయోగించడానికి కొన్ని జాగ్రత్తలు..

సిలిండర్ను నేరుగా ఎండలో పెట్టకండి. చల్లని, గాలి తిరిగే ప్రదేశంలో ఉంచండి.

స్టవ్ దగ్గర వేడి ఎక్కువగా ఉండే ప్రదేశంలో సిలిండర్ను పెట్టవద్దు. సిలిండర్ దగ్గర దహన పదార్థాలు (పేపర్, ప్లాస్టిక్, ఆయిల్ మొదలైనవి) పెట్టకండి. రెగ్యులేటర్, పైప్ లీక్ అవుతుందేమో తరచుగా చెక్ చేయండి. గ్యాస్ వాసన వస్తే వెంటనే రెగ్యులేటర్ ఆఫ్ చేసి, కిటికీలు తలుపులు తెరచి గాలి వెళ్లేలా చేయండి. ఎలక్ట్రిక్ స్విచ్లు ఆన్/ఆఫ్ చేయకండి, అగ్గి వెలిగించకండి. సిలిండర్ను ఎప్పుడూ నిలువుగా ఉంచాలి. పిల్లలు సిలిండర్



దగ్గర ఆడకుండా జాగ్రత్త పడండి. ఈ జాగ్రత్తలు పాటిస్తే వేసవిలో గ్యాస్ సిలిండర్ను సురక్షితంగా ఉపయోగించవచ్చు.

## వామ్మో.. 69



అసాధ్యమో! సుసాధ్యమో.. ఆ తర్వాత ఒక్క బిడ్డకే జన్మనివ్వాలంటే ఎగాదిగా చూస్తున్న తల్లిదండ్రులున్న ఈ లోకంలో ఓ మాతృమూర్తి 60 మంది పిల్లల్ని కని రికార్డులెక్కిందంటే నమ్మాలి మరి. ఆ రికార్డుల్లో కెక్కడమంటే ఆషామాషీ కాదు. 18వ శతాబ్దంలో పుట్టిన వాలంటీనా ఆమె భర్త ఫీడర్ వస్సిల్ యేల్‌లు 69 మంది పిల్లలకు జన్మనిచ్చారు. వాలెంటీనా వస్సిస్‌యేవా రష్యాలోని శుయా నగరంలో ఒక వ్యవసాయ కుటుంబంలో జన్మించింది. ఒక్కో ప్రసవానికి గర్భస్థ సమయం 9 నెలలు కదా! అంతమంది పిల్లలు ఎలా? ఆశ్చర్యమే. విశేషమేమిటంటే అనుమానాలకు జవాబు దొరికింది. ఆమెకు ఒక్కోసారి కవలలు, ఒక్కో కాన్పుకు నలుగురు పిల్లల్ని ప్రసవించిన లెక్కలున్నాయి. ఊరికే రికార్డుల్లో కొస్తుందా!

## ధర్మజ్యోతి



మహాభారతం కథల్లో శ్రీకృష్ణుని ముఖ్య పాత్రధారి అక్రూరుడు. ఆయన యాదవ వంశానికి చెందినవాడు శ్రీకృష్ణునికి బంధువుగా ప్రసిద్ధి పొందాడు. అక్రూరుడు భక్తి, ధర్మనిష్ఠలతో ప్రసిద్ధి గాంచినవాడు. కంసుడు శ్రీకృష్ణుడు, బలరాముడిని మథురకు తీసుకురమ్మని పంపినప్పుడు, అక్రూరుడు ఆ బాధ్యతను నిర్వర్తించాడు. మార్గమధ్యంలో ఆయన శ్రీకృష్ణుని దివ్యరూపాన్ని దర్శించి పరమానందాన్ని పొందాడు. ఈ సంఘటన ఆయన గొప్ప భక్తుడిగా నిలిచేలా చేసింది. అక్రూరుడు ధర్మబద్ధత, విశ్వాసం, భక్తి లక్షణాలకు ప్రతీకగా భావించబడుతాడు.

## తండ్రి విలువను చాటిచెప్పే కథ

కుటుంబం కోసం తండ్రి పడే ఆరాటాన్ని, ఆయన త్యాగాలను వెండితెరపై ఆవిష్కరిస్తూ రూపొందిన చిత్రం ఓ తండ్రి కథ. నంది వెంకట్ రెడ్డి దర్శకత్వంలో, ఎల్వి క్రియేషన్స్



ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌పై అశోక్ రెడ్డి లెంకల నిర్మించిన ఈ భావోద్వేగ భరిత చిత్రం మే 1న థియేటర్లలో విడుదలకు సిద్ధమైంది. తాజాగా హైదరాబాద్‌లోని తెలుగు ఫిలిం ఛాంబర్‌లో ఈ చిత్ర ఆడియో, ట్రైలర్ లాంచ్ కార్యక్రమం సినీ ప్రముఖుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖ దర్శకులు వి. సముద్ర, సంజీవ్ కుమార్ మేగోటి చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తరం మారినా తల్లిదండ్రులుపిల్లల మధ్య ఉండే అనుబంధం మారదు. తండ్రి విలువను వివరిస్తూ ఇలాంటి సందేశాత్మక చిత్రం తీయడం సాహసోపేతమైన నిర్ణయం. నేటి తరం యువత తప్పక చూడాల్సిన సినిమా ఇది.. అని చిత్ర బృందాన్ని అభినందించారు. నిర్మాత అశోక్ రెడ్డి లెంకల మాట్లాడుతూ.. తండ్రి బాధ్యతలను, పిల్లలతో ఆయనకు ఉండే అనుబంధాన్ని అత్యంత సహజంగా ఈ కథలో చూపించాం. ప్రతి ఇంట్లో ఉండే నాన్న పాత్రను ఈ సినిమాలో ప్రతిబింబించాం. కచ్చితంగా ఈ సినిమా కుటుంబ ప్రేక్షకులందరినీ కదిలిస్తుంది అని తెలిపారు. ఈ చిత్రంలో అశోక్ రెడ్డి లెంకల తండ్రి పాత్రలో నటించడం విశేషం. డ్రమ్స్ రాము సంగీతం అందించగా, అన్విక ఆడియోస్ ద్వారా పాటలు విడుదలయ్యాయి. వైఎస్‌కె, నిహారిక చౌదరి, వరేణ్య ఆగ్రా, విజయలక్ష్మి తదితరులు నటించిన ఈ చిత్రానికి యాదగిరి ఛాయాగ్రహణం, శ్రీశైలం ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఘర్షణ శ్రీనివాస్, దొరరాజు, కళా రాజేష్ తదితరులు పాల్గొని చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## మనుషులే దెయ్యాలను భయపెడితే..

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో వైవిధ్యమైన కథాంశాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు మహి వి. రాఘవ్. పాఠశాల, యాత్ర వంటి సీరియస్ సినిమాలతో పాటు ఆనందో బ్రహ్మ వంటి హారర్ కామెడీతో ప్రేక్షకులను మెప్పించిన ఆయన, ఇప్పుడు మరో వినూత్న కాన్సెప్ట్‌తో ముందుకు వస్తున్నారు. మహి వి. రాఘవ్ షో రన్నర్‌గా వ్యవహరిస్తున్న తాజా చిత్రం ఓం శాంతి డిస్కో శాంతి టైటిల్, మోషన్ పోస్టర్‌ను చిత్ర యూనిట్ తాజాగా విడుదల చేసింది. సాధారణంగా హారర్ సినిమాల్లో దెయ్యాలు మనుషులను భయపెట్టడం మనం చూస్తుంటాం. కానీ ఓం శాంతి డిస్కో శాంతిలో కథ దీనికి పూర్తి భిన్నంగా ఉండబోతోంది. అసలు భయం అంటే ఏమిటో తెలియని కొందరు పిచ్చివాళ్లు ఒక దెయ్యం ఉన్న చోటికి వెళ్తే.. అక్కడ ఆ దెయ్యం పడే పాట్లు, జరిగే గందరగోళమే ఈ సినిమా కథాంశం. దెయ్యాలు మనుషులను భయపెట్టడం పాత పద్ధతి.. ఇప్పుడు మనుషులే దెయ్యాలను భయపెడితే ఎలా ఉంటుంది? అనే క్రేజీ పాయింట్‌తో ఈ స్పూకీ ఫన్ జర్నీ సాగనుంది. ఈ సినిమాకు"ఆల్ రెడీ కాషన్ కియా.. ఆల్ రెడీ అనే ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్‌ను జత చేశారు. ఈ వెరైటీ క్యాప్షన్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యింది. సేవ్ ది టైగర్స్ వంటి సూపర్ హిట్ వెబ్ సిరీస్‌తో ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇచ్చిన మహి వి. రాఘవ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. గోగు ఆర్.ఆర్. దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి మహి వి. రాఘవ్ కథ, స్క్రీన్ ప్లే, మాటలు అందించారు. త్రీ ఆటమ్ లీవ్స్ బ్యానర్‌పై శివ మేక, సాహితి చింతలపూడి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. కృష్ణ కుమార్ సంగీతం అందిస్తుండగా, జ్ఞానశేఖర్ వి.ఎస్. సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపట్టారు. రిలీజ్ డేట్‌జంప్ స్కేర్లు, ఫన్నీ డైలాగులు, ఊహించని ట్విస్టులతో నిండిన ఈ హారర్ కామెడీ ఎంటర్‌టైనర్ సెప్టెంబర్ 4, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రాబోతోంది.



## మళ్లీ అదే హిట్ సెంటిమెంట్‌తో..

నందమూరి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఎన్‌బికె 111 ప్రాజెక్ట్ ఎట్టకేలకు పట్టాలెక్కింది. వీరసింహా రెడ్డి వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత నందమూరి బాలకృష్ణ, దర్శకుడు గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వస్తున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్టైనర్ షూటింగ్ సోమవారం అధికారికంగా ప్రారంభమైంది. ఈ సినిమా షూటింగ్ వాస్తవానికి కొంతకాలం క్రితమే ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ, స్క్రిప్ట్ విషయంలో గోపీచంద్ మలినేని పక్కాగా కసరత్తు చేయడం వల్ల కొంత జాప్యం జరిగింది. బాలయ్య ఇమేజ్‌కు తగ్గట్టుగా, మాస్ ఎలిమెంట్స్‌తో పాటు పవర్‌ఫుల్ ఎమోషన్స్ కలగలిపిన కథను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. అవుట్‌పుట్ విషయంలో ఎక్కడా రాజీ పడకూడదనే ఉద్దేశంతో చిత్ర బృందం పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగింది. ఈ సినిమాలో బాలకృష్ణ సరసన లేడీ సూపర్ స్టార్ నయనతార కథానాయికగా నటిస్తోంది. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన సింహా, శ్రీరామరాజ్యం, జై సింహా చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఘనవిజయం సాధించాయి. సుదీర్ఘ విరామం తర్వాత మళ్ళీ ఈ క్రేజీ పెయిర్ కలిసి నటిస్తుండటంతో సినిమాపై హైప్ రెట్టింపు అయ్యింది. థమన్ మ్యూజిక్ మ్యాజిక్..అఖండ, వీరసింహా రెడ్డి, భగవంత్ కేసరి వంటి సినిమాలకు తన నేపథ్య సంగీతంతో థియేటర్లను దడదడలాడించిన ఎస్.ఎస్. థమన్, ఈ సినిమాకు కూడా సంగీతాన్ని అందిస్తున్నారు. బాలయ్య ఎలివేషన్ సీన్లకు థమన్ ఇచ్చే స్కోర్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మేకింగ్ విషయంలో అత్యున్నత సాంకేతిక విలువలతో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ షూటింగ్ షెడ్యూల్ నిరంతరాయంగా సాగనున్నట్లు సమాచారం. నందమూరి అభిమానులకు మరో మాస్ ట్రీట్ ఖాయమని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.





## తెర

### సమగ్ర కుటుంబ కథా చిత్రం పిఠాపురంలో .. అలా మొదలైంది..

"పిఠాపురంలో .. అలా మొదలైంది" కుటుంబ కథా చిత్రం.. ఈ సినిమాలో తండ్రీకూతుళ్ల బంధాన్ని అద్భుతంగా చూపించాం.. నిర్మాతలు దుండిగల్ల బాలకృష్ణ, ఆకుల సురేష్ పటేల్, ఎఫ్. ఎం. మురళి (గోదావరి కిట్టయ్య) మహేష్ చంద్ర సినిమా టీం బ్యానర్ పై దుండిగల్ల బాలకృష్ణ, ఆకుల సురేష్ పటేల్, ఎఫ్. ఎం. మురళి (గోదావరి కిట్టయ్య) "పిఠాపురంలో .. అలా మొదలైంది" చిత్రాన్ని నిర్మించారు. సీనియర్ దర్శకులు మహేష్ చంద్ర దర్శకత్వంలో ఈ మూవీ రూపుదిద్దుకుంది. డాక్టర్ రాజేంద్రప్రసాద్, పృథ్వీరాజ్, కేదార్ శంకర్, మణిచందన, అన్నపూర్ణమ్మ, సన్నీ అఖిల్, విరాట్, సాయి ప్రణీత్, శ్రీలు, ప్రత్యూష, రెహానా ఇందులో ప్రధాన పాత్రలను పోషించారు. ఈ సినిమాని మే 1న గ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నారు. ఈ క్రమంలో నిర్మాతలు దుండిగల్ల బాలకృష్ణ, ఆకుల సురేష్ పటేల్, ఎఫ్. ఎం. మురళి (గోదావరి కిట్టయ్య) మీడియాతో మాట్లాడుతూ చిత్ర విశేషాల్ని పంచుకున్నారు. ఈ క్రమంలో.. నిర్మాత దుండిగల్ల బాలకృష్ణ మాట్లాడుతూ.. దాదాపు 75 శాతం షూటింగ్ పిఠాపురంలోనే చేశాం. హైదరాబాద్, గోవాల్లోనూ కొంత పార్ట్ షూట్ చేశాం. మహేష్ చంద్ర గారితో మాకు ఎన్నో ఏళ్ల నుంచి బంధం ఉంది. ఆకుల సురేష్ గారితో మహేష్ చంద్ర గారు ఓ సినిమా చేయాలని అనుకున్నారు. ఆ తరువాత మేం జాయిన్ అయ్యాం. భారీ తారాగణంతో కేవలం 45 రోజుల్లోనే షూటింగ్ కంప్లీట్ చేశారు. ఇది పూర్తిగా కుటుంబ కథా చిత్రం.



## 'కాస్ట్' మూవీ కీలక పాత్రలో.. నాగబాబు

'కాస్ట్' మూవీ నుంచి రంగరాజన్‌గా నాగబాబు పవర్ ఫుల్ ఫస్ట్ లుక్ రిలీజ్. వరుణ్‌సందేశ్, గగన్, సత్యం రాజేష్, రవి ప్రధాన పాత్రల్లో ఎకె జంపన్న రచన, దర్శకత్వంలో గోల్డెన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తోట లక్ష్మీ కోటేశ్వరరావు నిర్మిస్తున్న చిత్రం కాస్ట్. ఈ సినిమా ఫస్ట్ లుక్, గ్లింప్స్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రంలో నాగబాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆయన పాత్రని రంగరాజన్‌గా పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. నల్లదుస్తుల్లో, మెడలో రుద్రాక్షమాల, నుదుటిపై తిలకం ధరించి, ఇంటెన్స్‌గా చూస్తున్న నాగబాబు లుక్ పవర్ ఫుల్‌గా ఉంది. ఈ గెటప్ ఆయన పాత్రలోని కమాండ్, అథారిటీ చూపిస్తోంది. ఇందులో ఆయన పాత్ర నిర్భయంగా, కులాలకు అతీతమైన మానవత్వంతో ఉండబోతుంది. ఈ చిత్రంలో కశికా కపూర్, దివి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి అనూప్ రూబెన్స్ మ్యూజిక్ అందిస్తున్నారు. మేకర్స్ త్వరలోనే రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేయనున్నారు.



## టిఎఫ్‌డిఏ కోసం రూ.30 కోట్లతో పది సినిమాలు



టీఎఫ్‌డీఏ కోసం ముప్పై కోట్లతో పది సినిమాలు నిర్మిస్తున్న చదలవాడ శ్రీనివాసరావు గారికి శతసహస్ర కృతజ్ఞతాభివందనాలు తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి.ఎన్. ఆదిత్య ప్రముఖ నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్ (గినీదీతి) ఆధ్వర్యంలో ముప్పై కోట్ల బడ్జెట్‌తో పది సినిమాల్ని నిర్మించనున్నారు. ఈ మేరకు టీఎఫ్‌డీఏ సోమవారం నాడు మీడియా సమావేశాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి చదలవాడ శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షులు వి.ఎన్. ఆదిత్య, ట్రెజరర్ సాయి రాజేష్, వైస్ ప్రెసిడెంట్ సముద్ర, ప్రముఖ దర్శకులు నవీన్ మేడారం, అజయ్ కుమార్, ప్రసన్న కుమార్ తదితరలు హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో.. వి.ఎన్. ఆదిత్య మాట్లాడుతూ.. "మా కమిటీ కొత్తగా ఎన్నికైంది. మేం విద్య, వైద్యం, ఉపాధి అనే అంశాల మీదే ఫోకస్ పెట్టాం. చదలవాడ శ్రీనివాసరావు గారు ఉగాది నాడు ఓ గొప్ప ఆలోచనను మాతో పంచుకున్నారు. సాయి రాజేష్ మాట్లాడుతూ.. "టీఎఫ్‌డీఏకి ట్రెజరర్‌గా ఉండటం గర్వంగా ఉంది. విద్య, వైద్యం, ఉపాధి అనే నినాదంతో మేం ఎన్నికల్లో గెలిచాం. ఉపాధి ఎలా కల్పించాలనే మథనం మా అందరిలో ఉండేది. అయితే ఉగాది నాడు చదలవాడ శ్రీనివాసరావు గారు దేవుడి రూపంలో మాకు వరమిచ్చారు. చదలవాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మీడియా నాకు ఎన్నోఏళ్ల నుంచి సపోర్ట్‌గా ఉంది.

22vzm15:22vzm15.qxd 22-04-2026 00:05 Page 1



## బడిఈడు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలి



గరివిడి,ఏప్రిల్21,ప్రభాతవార్త:ప్రభుత్వ బడిలో బడి ఈడు పిల్లలను చేర్పించాలని కోరుతూ మండలం లోని కోడూరు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఇంటి ఇంటికి వెళ్లి చిన్నారుల తల్లిదండ్రులకి చైతన్య పరిచారు. ప్రభుత్వ బడే విద్యార్థుల విద్యావికాసానికి వేదికగా నిలుస్తుందని గ్రామస్థులకు ఉపాధ్యాయులు తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు,అర్హత కలిగిన టీచర్లుతో ప్రభుత్వ పాఠశాలలో మేలైన మెరుగైన విద్యాబోధన సాగుతుందన్నారు. చిన్నారుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని వారు అభ్యర్థించారు. గడప గడపకు అయ్యవార్లు వెళ్లి ప్రభుత్వ బడి ప్రాముఖ్యత, ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో కోడూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మైలపల్లి సూర్యనారాయణ, ఉపాధ్యాయులు అల్లం కనకేశ్వర రావు, జివి రమణ, రేవతి, తదితరులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ వ్యాపారిపై చర్యలు తీసుకోవాలి : సీపీఎం



పాచిపెంట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త : మండలం పోతులగెడ్డ సమీపంలో ఇటీవల వెంచరు పనులు చేపడుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారి పింద్రంగి వలస బీటీ రహదారిపై ఉన్న సూచిక బోర్డులను తొలగించి రహదారి ఆక్రమణ పాల్పడటానికి ప్రయత్నించిన రియల్ ఎస్టేట్ వ్యాపారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా సిపిఎం నాయకులు కే. ఈశ్వర్‌రెడ్డి చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే పోరాటాలు తప్పవని ఆయన అన్నారు. ఇంత జరిగినా నిర్లక్ష్యంగా వ్యవహరించిన పంచాయతీరాజ్ ఆర్‌అండ్‌బి, అధికారులు చూసి చూడనట్టు ఎందుకు ఉన్నారని ఇటువంటి నిర్లక్ష్య ధోరణి భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావతం అవకుండాచూడాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు జన్ని రామయ్య అన్నారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమణ పాల్పడినవారిని కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## వర్షంతో చల్లబడిన వాతావరణం... ఊపిరి పీల్చుకున్న ప్రజలు



పాచిపెంట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త : గత 20 రోజుల నుండి ఉష్ణోగ్రతలు పెరగడంతో ఆపతాపాలు పడుతున్న ప్రధానిగానికి మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఉరుములు మెరుపులతో కూడిన చిన్నపాటి వర్షం కొరియడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. అధిక ఉష్ణోగ్రతల వల్ల ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రజలు ఎవరు ఇంటిలో వారు తలుపులు మూసుకొని ఇళ్లకే పరిమితమయ్యారు. మంగళవారం రీఛార్జ్ వర్షానికి కొంత ఉపశమనం అయిందని పలువురు తెలిపారు. ఇలాగే ఇలాగే ఉష్ణోగ్రతలు ఈ రెండేళ్లలో ఉన్నట్లయితే ఎంతోమంది వృద్ధులు అనారోగ్యంతో బాధపడిన వారు చంటి పిల్లలు ఇబ్బందుల తప్పవని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఏడాదిలేని విధంగా మార్చి నెల నుండి ఉష్ణోగ్రతలు రోజురోజుకీ పెరగడంతో చాలా ఇబ్బందులు గురైనట్లు తెలిపారు.

## ఉపాధి హామీ పథకంపై నీలినీడలు : వైసీపీ



నెల్లిమర్ల, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనాలోచిత నిర్ణయాల వల్ల పేద కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వైసిపి కార్మిక విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి ధావాలా లక్ష్మణరావు విమర్శించారు. నెల్లిమర్లలో ఆయన విలేకరులతో మాట్లాడారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను మార్పులు చేసి జీరామ్‌జీ" పేరుతో కొత్త విధానాన్ని తీసుకురావడంపై దేశ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. 202526 ఆర్థిక సంవత్సరానికి పనిదినాలు 57.6 శాతం వరకు తగ్గించడం కార్మికుల జీవనాధారంపై తీవ్రమైన ప్రభావం చూపుతోందన్నారు. చట్టప్రకారం ప్రతి కార్మికుడికి 100 రోజుల పని కల్పించాల్సి ఉన్నప్పటికీ, పనిదినాల్లో భారీ కోతలు విధిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయని ఆయన పేర్కొన్నారు. 2024 25 సంవత్సరంలో 40.67 లక్షల మందికి ఉపాధి లభించగా, 202526లో అది 23.4 లక్షలకు పడిపోయిందని. దీంతో సుమారు 17.37 లక్షల మంది కార్మికులు ఉపాధి కోల్పోయిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అదే విధంగా పనిదినాలు 24.52 కోట్ల నుంచి 18.59 కోట్లకు తగ్గించబడ్డాయని ఆయన వివరించారు. గతంలో సగటున రూ.11,000 పైగా సంపాదించిన కార్మికులు, ప్రస్తుతం కనీస వేతనం పొందడానికే ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులపై లిబ్ టెక్ ఇండియా సంస్థ వివరాలు వెల్లడించిందని ఆయన తెలిపారు . ప్రభుత్వాల మొండి వైఖరి కారణంగా సుమారు 12.33 లక్షల మంది శ్రామికులు ఉపాధి కోల్పోయినట్లు విమర్శలు వినిపిస్తున్నాయని అన్నారు. లేబర్ బడ్జెట్‌ను పెంచాలని, హాజరు పట్టికల్లో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలని కార్మిక వర్గాలు డిమాండ్ చేస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి సంబంధించి సుమారు రూ.1,200 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని ఆయన విమర్శించారు. నిజమైన కార్మికులకు పని కల్పించకుండా, అధికార పార్టీ అనుకూలులకు మాత్రమే చెల్లింపులు చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయన్నారు. గతంలో వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో 80 వేల మంది వికలాంగ కార్మికులకు లబ్ధి చేకూరగా, ప్రస్తుత నా రా. చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఆ సంఖ్య 66 వేలకు తగ్గినట్లు వెల్లడైందన్నారు. అలాగే, జగన్ హయాంలో 25.55 కోట్ల పనిదినాలు ఉండగా, ప్రస్తుత కాలంలో అవి 18.59 కోట్లకు పడిపోయాయని. 2023లో 75.43 లక్షల మందికి ఉపాధి లభించగా, ప్రస్తుతం అది 67.62 లక్షలకు పరిమితమైందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో మున్సిపల్ కార్మికుల జీతాలను రూ.9,000 నుంచి రూ.22,000 వరకు పెంచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో సరైన ఉపాధి లేక కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ, ఆత్మహత్యల దిశగా వెళ్లే పరిస్థితి ఏర్పడిందని అన్నారు . కేంద్ర ప్రభుత్వాన్ని ఒత్తిడి చేసి బకాయిలను తీసుకురావడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వం భారీ అప్పులు చేస్తూ, ప్రజలపై భారం మోపుతోందని, సామాన్యులు ఆకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిమాండ్లు కార్మికులకు వెంటనే పెండింగ్ బకాయిలు చెల్లించాలని, ప్రతి కార్మికుడికి 100 రోజుల పని హామీ ఇవ్వాలని హాజరు పట్టికల్లో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని అవినీతికి పాల్పడుతున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు చేస్తే సహించబోమని, కార్మికుల తరపున అన్ని సంఘాలు ఏకమై పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని లక్ష్మణరావు హెచ్చరించారు.

## దళితులపై దాడులు తగవు : వైసీపీ నేత రేగాన



నెల్లిమర్ల, ఏప్రిల్ 21, ప్రధాతవార్త: కూటమి ప్రభుత్వ హయాంలో దళితులపై దాడులు అధికమయ్యాయని వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్బులో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కడప జిల్లా ఒంటిమిట్ట గ్రామంలో హర్షవర్ధన్ అనే దళిత యువకుడిపై టీడీపీ నాయకులు తాజాగా దాడి చేశారన్నారు. కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించడం వల్లనే దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. యువకుడిపై దాడిచేసిన వారిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ రేగాన డిమాండ్ చేశారు. అలాగే టీడీపీ నాయకుడు గోరంట్ల బుచ్చయ్య చౌదరి వైసీపీ నాయకులపై చేసిన వ్యాఖ్యలు రెచ్చగొట్టే విధంగా ఉన్నాయన్నారు. మాజీ మంత్రి అంబటి రాంబాబును చంపేస్తామని, నరికేస్తామని బెదిరించడం గోరంట్ల రౌడీయిజానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తోందని ఆరోపించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ నాయకుల దాష్టీకాలను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. ఇప్పటికైనా దళితులపై దాడులు ఆపకుంటే తమ సత్తా చూపిస్తామని రేగాన హెచ్చరించారు. ఈ సమావేశం లో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సూరప్పడు పాల్గొన్నారు.

## విద్యతోనే అభివృద్ధి సాధ్యం : కృష్ణాజీ



నెల్లిమర్ల, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : విద్యతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని, పేదరికాన్ని జయించాలంటే విద్య ఒక్కటే మార్గమని జనవిజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎంవిఆర్ కృష్ణాజి అన్నారు. నెల్లిమర్ల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం విద్యార్థులువిద్య ఆవశ్యకత అంశంపై జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణాజి మాట్లాడుతూ విద్యతోపాటు నైతిక విలువలను అలవర్చుకుంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. విద్యతో విజ్ఞానం వస్తుందని, విజ్ఞానం ద్వారా ఆ కుటుంబం అభివృద్ధి పథంలో నడుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దబడాలని ఆయన ఆకాంక్షించారు జన విజ్ఞాన వేదిక నాయకులు జానీ, లంక రామకృష్ణ, పాఠశాల ప్రిన్సిపల్ ఉషారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## వృత్తి విద్యా కోర్సు విద్యార్థులకు ప్రశంసాపత్రాలు



కురుపాం, ఏప్రిల్ 21 , ప్రభాతవార్త : వృత్తి విద్య విద్యార్థులతో ప్రశంసా పత్రాలను అందజేసినట్లే కురుపాం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ వి రామలక్ష్మి తెలియజేశారు. మంగళవారం ఆదర్శ పాఠశాల కురుపాం లో 2025 26 విద్యా సంవత్సరంలో వృత్తి విద్యా కోర్సులు ఐ టి, అప్పారెల్ ట్రేడ్స్‌లో ఇంటర్న్ షిప్ పూర్తి చేసినటువంటి విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటుగా ప్రభుత్వం అందించినటువంటి టూల్ కిట్స్, టీ షర్ట్స్ విద్యార్థులకు అందించినట్లు ఆమే తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు వృత్తి విద్యా కోర్సు నిపుణులు శుభాభినందనలు తెలియజేశారు.

## 'బడి పిలుస్తోంది'లో 18 మంది విద్యార్థుల ప్రవేశాలు



భోగాపురం: ఏప్రిల్ 21, (ప్రభాతవార్త): భోగాపురం మండలం చిన కొండ్రాజుపాలెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి నిర్వహిస్తున్న బడి పిలుస్తోంది" ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను వివరించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి, ఇంటింటికి వెళ్లి సర్వే చేసి, ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలు, డిజిటల్ బోధన, మధ్యాహ్న భోజన పథకం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫార్ములు వంటి సౌకర్యాల గురించి అవగాహన కల్పించారు.ఈ కృషి ఫలితంగా ఒకటవ తరగతిలో మొత్తం 18 మంది విద్యార్థులను విజయవంతంగా చేర్పించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. గౌరీ శంకర రావు, ఉపాధ్యాయులు ఆళ్ళ వెంకటేష్, ఎస్. శ్రీనివాసరావు, బి. పవన్ కుమార్, ఎం. నూకాలమ్మ పాల్గొన్నారు. అలాగే అంగన్వాడీ టీచర్లు దేవి, కొండమ్మలు కూడా కార్యక్రమంలో భాగస్వామ్యమై తమ సహకారం అందించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం వ్యక్తం చేస్తూ, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ముందుకు రావడం సంతోషకరమని ఉపాధ్యాయులు తెలిపారు.

## ప్రభుత్వ సేవల్లో పారదర్శకత, వేగం ఉండాలి : కలెక్టర్



తెర్లాం, ఏప్రిల్ 21(ప్రభాత వార్త) : విజయనగరం జిల్లా కలెక్టర్ ఎస్. రామ సుందర్ రెడ్డి మంగళవారం తెర్లాం లో సుడిగాలి పర్యటన చేశారు. పలు ప్రభుత్వ కార్యాలయాలను కార్యక్రమాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు అధికారులకు దిశానిర్దేశం చేశారు. సబ రిజిస్టర్ కార్యాలయం తనిఖీ స్థానిక సబ్‌రిజిస్టర్ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. అక్కడ రికార్డులను, కార్యాలయ పనితీరును సమీక్షించారు కార్యాలయ పరిధిలో రెవెన్యూ తక్కువగా ఉండడం పై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆదాయం పెరిగేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు .కార్యాలయానికి వచ్చిన వినియోగదారులతో నేరుగా మాట్లాడి వారికి అందిస్తున్న సేవలు నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. సేవలలో ఉన్న లోపాలను వెంటనే సరిదిద్దాలని ప్రజలకు వేగవం తమైన పారదర్శక సేవలో అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.జనగణన శిక్షణ కార్యక్రమాల్లో దిశా నిర్దేశం: అనంతరం మండల సమాఖ్య భవనంలో జరుగుతున్న సెన్సెస్ (జనగణన) శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ రామసుందర్ రెడ్డి పాల్గొన్నారు. ఎన్యుమరేటర్లు సూపర్వైజర్లు ప్రతి వివరాన్నే అత్యంత ఖచ్చితత్వంతో నమోదు చేయాలని సూచించారు. సమగ్ర గణాంకాలు భవిష్యత్తులో ప్రభుత్వ ప్రణాళికల రూపకల్పనకు మూలాధారమని గుర్తు చేశారు. ప్రజల తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే సెల్ఫ్ ఎన్యూమరేషన్ విధానంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని డిజిటల్ సదుపాయాలను ప్రోత్సహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎంఎల్ఎస్ పాయింట్ తనిఖీ: స్వయంగా తూకాన్ని పరిశీలించిన కలెక్టర్ .... ఈ సందర్భంగా స్థానిక ఎంఎల్ఎస్ పాయింట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

## ప్రభుత్వ స్థలాన్ని వెంటనే స్వాధీనపర్చుకోవాలి



మక్కువ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త: మండల కేంద్రంలో మంగళవారం ఉదయం మక్కువ బస్టాండ్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ చేసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మక్కువ రోడ్డు వెడల్పు కార్యక్రమంలో పారదర్శకత లోపించిందని అధికార పార్టీ కార్యకర్తలు, నాయకులు వారి ఇష్టం వచ్చినట్టు వెడల్పు కార్యక్రమం చేస్తున్నారని ఇది సరైనది కాదని అన్నారు. కొన్ని ప్రలోభాలకు లోబడి కొన్ని దగ్గర్ల ఒకవైపు కొన్ని దగ్గర్ల ఒకవైపు రోడ్డు వెడల్పు కార్యక్రమం చేస్తున్నారని రెవిన్యూ సిబ్బంది ఉన్నా ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. కాబట్టి రోడ్డు వెడల్పు మొత్తం పారదర్శకంగా సమన్యాయంతో చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మక్కువ , చెముడు రోడ్ సెంటర్ నుండి సువర్ణముఖి నది వరకు ఉన్న ప్రభుత్వ స్థలం మొత్తాన్ని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. రహదారి వెడల్పు కార్యక్రమం లో 200 మంది చిరు వ్యాపారులకు వ్యాపారాలు పోయి నడి రోడ్డు మీద పడ్డారని ఈ ప్రభుత్వ స్థలాల్లో చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపాలని, మండల కేంద్రం లో సుమారు 150 ఆటో వర్కర్స్ ఉన్నారని ఆటో వర్కర్స్‌కు ఆటో స్టాండ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలని, బస్సు షెల్టర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మక్కువ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మావుడి ప్రసాద్ నాయుడు, ప్రజాసంఘాల నాయకులు కొల్లి గంగునాయుడు,ఎన్ వై నాయుడు తాడంగ ప్రభాకర్ చిరు వ్యాపారులు ఆటో వర్కర్లు పాల్గొన్నారు.

## అకాల వర్షం .. తడిసిపోయిన మొక్కజొన్న



పాచిపెంట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : అరుగాలం శ్రమించి చేతికొచ్చిన పంట తడిసి ముద్దడంతో మొక్కజొన్న రైతులు ఆందోళన పడుతున్నారు. వాణిజ్య పంటల్లో ఒకటైన మొక్కజొన్న పంట మండలంలో సుమారుగా 5000 ఎకరాలలో రైతు సాగు చేస్తున్నారు. వీటిలో కమర్షియల్ 3000 ఎకరాలు మరియు సీడ్ మొక్కజొన్న రెండు వేల ఎకరాలు రైతులు సాగు చేస్తున్నారు. అధిక విస్తీర్ణంలో మండలంలో కేసలి కోటికి పెంట, మాతుమూరు జిఎన్‌పేట, కర్రివలస, తదితర గ్రామాల్లో రైతులు మొక్కజొన్న పంటలు సాగు చేస్తున్నారు. మంగళవారం కురిసిన వర్షం వలన మొక్క జొన్న కంకీలు నుండి గింజలను తీసి అమ్మకానికి సిద్ధం చేయడానికి మొక్కజొన్న గింజలు ఎండబెట్టిన కేసలి కోటికి పెంట మాతుమూరు, జిఎన్‌పేట, రైతులు నూతనంగా నిర్మించిన సిక్స్ లైన్ రహదారిలో ఎండబెట్టడంతో ఈ వర్షానికి తడిసి ముద్దయి అయినట్లు పలు రైతులు వాపోయారు. ఎన్నో వ్యయ ప్రయాసలకు గురై వేసవినీ లెక్కచేయకుండా పండించిన పంటకు చేతుకొచ్చిన సమయంలో ఈ రోజు కురిసిన వర్షం వలన తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు తెలిపారు. సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి తడిచిన మొక్కజొన్న కు నష్ట పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరారు. గత ఏడాది కంటే ఈ ఏడాది మొక్కజొన్న ధర తగ్గడంతో కష్టం తగ్గ ఫలితం లేకుండా పోతుందని రైతులు వాపోయారు.

## వాటర్ ట్యాంకు నిర్మాణ పనులకు భూమిపూజ



దత్తిరాజేరు, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : మండలంలోని పెదమానాపురం ఎస్సీ కాలనీలో 17 లక్షల రూపాయలు వ్యయంతో 12 వేల లీటర్లు కెపాసిటీ ఉన్న వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు గేదెల మంగ వేణి ఏఎంసి డైరెక్టర్ గంట వెంకటలక్ష్మి మంగళవారం కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు గత కొన్ని నెలల క్రితం రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పింఛన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా గ్రామానికి విచ్చేసినప్పుడు ఎస్సీ కాలనీ వాసులు నీటి సమ స్యను ఆయన దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించి ఎస్సీ కాలలకి వాటర్ ట్యాంక్ మంజూరు చేయాలని అధికారులు ఆదేశించడంతో నేడు పనులను ప్రారంభించారు. కాలనీ ప్రజలు మంత్రికి హర్షం వ్యక్తం చేశారు. గేదెల రామసత్యం గంట తులసి నాయుడు శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సాధికారతే కూటమి లక్ష్యం : ప్రభుత్వ విప్



కురుపాం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త : మహిళల అభివృద్ధి, సాధికారతకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. మంగళవారం కురుపాం నియోజకవర్గ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాల యం ఆవరణలో ఉన్న వెలుగు కార్యాలయం వద్ద గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో గ్రామ సంఘాల సహాయకులు (వీఓఏ)లకు 5జీ స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘాల సహాయకులకు స్మార్ట్ ఫోన్లు అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి మహిళ స్వయం శక్తితో ఆదాయాన్ని సమకూర్చుకునే స్థాయికి చేరుకోవాలని సూచించారు. మహిళలకు ఎల్లప్పుడూ అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకోవాలని, స్మార్ట్ ఫోన్లను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించుకోవాలని మహిళలకు సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని తెలిపారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి తమ కుటుంబాలను అభివృద్ధి దిశగా నడిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంకాడ రామకృష్ణ, కురుపాం వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్పర్సన్ కద్రక కళావతి, రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదన్ రావు, రాష్ట్ర కార్యదర్శి బిడ్డిక పద్మావతి, రాష్ట్ర నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి రాంబాబు, కురుపాం, గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మవలస మండల కన్వీనర్లు కె.వి.కొండయ్య, అడ్డాకుల నరేష్, జోగి భుంజగరావు, బిజెపి మండల కన్వీనర్ కద్రక అప్పలస్వామి, ఎంపిడిఓ ఉమా మహేశ్వరీ, టిడిపి నాయకులు, కార్యకర్తలు, వెలుగు సిబ్బంది మరియు మహిళలు పాల్గొన్నారు.

## అనుమానాస్పదస్థితిలో ఒకరి మృతి

సంతకవిటి, ప్రభాతవార్త : మండలంలో గుళ్ల సీతారాంపురం సమీపం మామిడి తోటలో భాస్కర రావు వయసు 44 అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు మంగళవారం వెలుగులోకి వచ్చింది స్థానికులు మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించడం జరిగింది రూరల్ ఎస్సై ఉపేంద్ర ఆధ్వర్యంలో ప్యూర్ ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించడం జరిగింది మృతదేహంపై విద్యుత్ షాక్ ఘాట్లు కనబడడం జరిగింది . పోస్టార్టం నిమిత్తం రాజాం గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకెళ్లడం జరిగింది మృతునికి భార్య నాగమణి ఇద్దరు పిల్లలు కలరు ఏ విధంగా చనిపోయాడు అన్నది పూర్తి వివరాలు ఇంకా పోలీస్ దర్యాప్తులో తెలియవలసి ఉంది.

# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## మండల పాస్ట్ ఫెలోషిప్ అందజేత

వంగర, ఏప్రిల్ 21, ప్రభాతవార్త: కొత్తవలస గ్రామంలో పాస్టర్ చార్లెస్ వారి ఎరుషలేం ప్రార్థన మందిరములో పాస్టర్ వండాన భాస్కరరావు (యేసు రత్నం) ఆధ్వర్యంలో మండల పాస్ట్ ఫెలోషిప్ దేవుని నామమునకు మహిమ కరముగా జరిగింది. కార్యక్రమంలో దైవ సేవకులు కొత్తవలస పురవీధులలో సువార్తను ప్రకటించారు. నశించకపోతున్న మానవులకి రక్షించడానికి లోకరక్షకుడు అయిన యెసుక్రీస్తు ప్రభువు ఈ లోకమునకు2026 సంవత్సరముల క్రితం మానవుడిగా వచ్చారని, ఏసుక్రీస్తు ప్రభువుని నమ్ముకొని ఈ మానవ జీవిత అనంతరం.... పరలోక రాజ్యానికి చేరుకోవచ్చని గ్రామ ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో ఫెలోషిప్ ప్రెసిడెంట్ పాస్టర్ ఎలీషా, వైస్ ప్రెసిడెంట్ టి ప్రసాదు, జాయింట్ సెక్రెటరీ ఎం. సుందర్రావు, ట్రెజరర్ ఎం రమేష్, పాస్టర్ దుర్గా పాల్, పాస్టర్ డి. అప్పల్ నాయుడు కృపారావు కాలేభూ, దానియేలు పెద్ద సంఖ్యలో సేవకులు, సేవకు రౌండులు పాల్గొన్నారు.

## అరసాడలో కంటి వైద్యపరీక్షలు



వంగర, ఏప్రిల్ 21, ప్రభాతవార్త: మండలంలోని అరసాడలో ఆదివారం శ్రీ వెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ విజయనగరం వారి ఆధ్వర్యంలో ఏఎంసి వైస్ చైర్మన్,రాజాం మాజీ సర్పంచ్ లచ్చుభుక్త ధనలక్ష్మి కృష్ణమూర్తి పర్యవేక్షణలో 38 మందికి కంటి రోగులకు వైద్య పరీక్షలు చేయగా, 15 మందికి ఆపరేషన్ రిఫర్ చేయగా, మిగతా పదిమందికి కళ్లద్దాలు పంపిణీ చేసారు. మిగిలిన వారికి మందులు ఇవ్వడం పంపిణి చేసారు. లచ్చుభుక్త ధనలక్ష్మి కృష్ణమూర్తి ఏఎంసి వైస్ చైర్మన్, రాజాం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు. వైద్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో చిరు వ్యాపారి దాడి



మక్కువ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త: మండల కేంద్రంలో రహదారి విస్తరణ పనులలో భాగంగా ప్రధాన రహదారి కూడలిలో పండ్ల దుకాణం నిర్వహిస్తున్న చిరు వ్యాపారి గొర్లె నారాయణరావు అక్కడే రహదారి పనులను పర్యవేక్షించడానికి వచ్చిన టిడిపి సీనియర్ నాయకులు మల్లేశ్వరరావు ఎడమ చేతిపై కత్తితో గాయపరిచారు. రోడ్డు విస్తరణ పనులు అధికారులు చేపట్టకుండా స్థానిక నాయకులు పర్యవేక్షించడంతో తన దుకాణానికి ఎదురుగా ఉన్న కొబ్బరి బొండాలు దుకాణం నుండి కత్తి తీసుకువచ్చి గాయపరిచాడు.గాయపడ్డ డాక్టర్ మల్లేశ్వర రావు ప్రథమ చికిత్స చేయించుకుని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న వ్యక్తిని పోలీసుస్టేషన్‌లో అదుపులో ఉంచారు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

## మత్తు పదార్థాలకు నో... మంచి జీవనానికి ఎస్ చెప్పండి : ఎస్ఐ



వేపాడ,ఏప్రిల్21, ప్రభాతవార్త: మత్తు పదార్థాలకు నో మంచి జీవనానికి ఎస్ చెప్పాలంటూ వల్లంపూడి ఎస్సై ఎస్. సుదర్శన్ విద్యార్థులను కోరారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనపై మంగళవారం వల్లంపూడి పోలీసులు బక్కునాయుడుపేట గురుకుల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత భవిష్యత్తును రక్షిస్తూ డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించుటలో అందరు తమవంతు బాధ్యతగా ముందుగు రావాలని పిలుపునిచ్చారు. గంజాయి అమ్మినా, కలిగివున్న, తరలించినా నేరమేనని తెలిపారు. ప్రజలు గంజాయి, ఇతర అసాంఘిక కార్యక్రమాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే 1972కు, 100,112కు , స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## రైతులకు భూ సమస్యలు లేకుండా పరిష్కరిస్తాం



దత్తిరాజేరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త : రైతులకు భూ సమస్యలు లేకుండా పరిష్కారం చేస్తామని తాసిల్దార్ హరి కిరణ్ తెలిపారు మంగళవారం మానాపురం సచివాలయం వద్ద భూములు రీ సర్వే గ్రామ సభ నిర్వహించారుఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తాసిల్దార్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బంది రాకుండా రీ సర్వేను రెవెన్యూ సిబ్బంది చేస్తారన్నారు. అధికారులకు రైతులు సహకరించాలన్నారు. రికార్డులలో ఎటువంటి తప్పులు ఉన్న రైతులకు సరి చేస్తామన్నారు. భూమి పాస్పుక్కులులో ఎటువంటి తప్పులు ఉన్న సరి చేస్తామన్నారు సాగులో రైతు ఉండి వేరొకరి పేరు రికార్డులో ఉంటే రైతు పేరు మీద ఎక్కిస్తామన్నారు ప్రభుత్వ భూమి తప్ప జిరాయితి భూములన్ని రైతులు పేరునిఎక్కిస్తామన్నారు భూములన్ని సరిచేసిన తర్వాతరాజముద్రతో తయారైన పాసుబుక్కులు రైతులకు అందజేస్తామన్నారు. జడ్పిటిసి సభ్యురాలు రౌతు రాజేశ్వరి మండల సర్వేయర్ అప్పలస్వామి విఆర్ఓ కార్తికేయ రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లో చేర్పించండి : కూన



సరుబుజ్జిలి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా నియోజకవర్గంలో అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు ఆముదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. రొట్టవలసలో మంగళవారం ఆయన విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి వీధుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందని, ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ బోధన, ఇంగ్లీష్ మీడియం ఆధునిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను తల్లిదండ్రులు గమనించి, తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని ఆయన కోరారు. ప్రభుత్వ విద్యపై ప్రజల్లో నమ్మకం కలిగించేందుకు నిర్వహించిన ఈ ర్యాలీలో కూటమి నాయ కులు, విద్యాశాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడి విద్యార్థుల భద్రతకు నాంది



సీతంపేట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిస్తే పూర్తి భద్రత ఉంటుందని ఐటిడిఏ ఉపవిద్యాశాఖాధికారి పాలక నారాయుడు స్పష్టం చేశారు. మంగళవారం బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా సీతంపేట బాలుర ఆశ్రమ పాఠశాల నుండి బస్టాండ్ కుడలి వరకు విద్యార్థులు ఉపాధ్యాయులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య ప్రాముఖ్యతపై తల్లిదండ్రులకు ప్రజల్లో అవగాహన కల్పించారు. ఐదు సంవత్సరాలు పూర్తయిన ప్రతి బాలుడు, బాలికను తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించాలని ప్రతి చిన్నారి విద్య హక్కు దాన్ని కాపాడడం సమాజ బాధ్యతఅన్నారు. డ్రాప్ అవుట్స్ పూర్తిగా నివారించాలని బాల కార్మికత్వాన్ని నిర్మూలించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో బిబి మిశ్రా, ప్రధానోపాధ్యాయులు టి.వసంతలక్ష్మి, టి.చంద్రరావు. జిసిడిఓ రాములమ్మ. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కృష్ణారావు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఆర్‌సీపురంలో పాఠశాల వార్షికోత్సవం



కంచిలి, ఏప్రిల్ 21 ప్రభాత వార్త : ఎస్ఆర్‌సి పురం మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో జరిగిన వార్షికోత్సవంలో ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు చప్పటి శివరాం ప్రసాద్ మరియు చిట్టిబాబు అలాగే జడ్పీహెచ్ఎస్ కంచిలి ప్రధానోపాధ్యాయులు చాణిక్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మ్యాథ్స్ ఒలింపియాడ్ సర్టిఫికెట్స్‌ను మరియు 11 మందికి మెడల్స్‌ను ప్రధానం చేశారు. మండలంలో అద్భుతంగా రాణిస్తున్న పాఠశాలలో ఎస్ఆర్‌సి పురం ఉంటుందని, అంకిత భావం కలిగిన ఉపాధ్యాయ బృందం ఉండడం ఈ గ్రామ అదృష్టమని కొనియాడారు. ఎస్ఆర్‌సి పురం గ్రామం నుంచి ఒక్కరు కూడా ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా విద్యార్థులందరూ ప్రభుత్వ బడిలో చదవడం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సూచికగా అభివర్ణించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దీవెనరాణి, ఎస్ఎంసి చైర్పర్సన్ కొల్లి కుమారి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

22-04pg10.qxd:22-04pg10.qxd 1/1/02 6:43 AM Page 1



# అభి పరుగుల ఉప్పెన

# షేక్

## ఐపిఎల్‌లో మరో సెంచరీ నమోదు

## ఉప్పల్‌లో శతక్కొట్టిన ఆరెంజ్ ఆర్మీ





68 బంతుల్లో 135 నాటౌట్
25 బంతుల్లో 50 రన్స్
47 బంతుల్లో 47 రన్స్
10 ఫోర్లు, 10 సిక్సులు
ఐపిఎల్‌లో రెండో సెంచరీ
ఉప్పల్‌లోనే 2 శతకాలు

*గుజరాత్ టైటాన్స్‌పై తిలక్ వర్మ శతక్కొడితే... 24 గంటల్లోనే ఆ వంతు అభిషేక్ తీసుకున్నాడు. ఢిల్లీని షేక్ చేశాడు. ఉప్పల్‌లో పరుగుల ఉప్పెన సృష్టించాడు. దీంతో ఐపీఎల్‌ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌లో పరుగుల వరద, సెంచరీల మోత మోగుతోంది. సరికొత్త రికార్డులను నెలకొల్పుతోంది. తొలి సెంచరీకి కాస్త ఆలస్యమైనా ఆ వెంటవెంటనే నాలుగు శతకాలు నమోదయ్యాయి. జస్ట్ పది రోజుల వ్యవధిలోనే. అందులో 24 గంటల వ్యవధిలో రెండు సెంచరీలు. ఎపుడు ఎవరూ సెంచరీ సాధిస్తారో చెప్పలేని విధంగా ఐపీఎల్ మారింది. ఒకే మ్యాచ్‌లో ఇద్దరూ సెంచరీలు చేసే ఊపులో కనిపించారు. అలాగే పలువురు సెంచరీలకు దరిదాపుల్లోకి వచ్చారు. బ్యాటర్లు విరుచుకు పడుతుండడంతో 200 ప్లస్ స్కోర్లు సర్వసాధారణంగా మారాయి.*

**హైదరాబాద్, ఏప్రిల్ 21(వార్త క్రీడా ప్రతినిధి)**

క్రికెట్‌లో సెంచరీది ప్రత్యేకమైన స్థానం. శతక్కోట్టేవారికి ఉండే క్రేజ్ అంతా ఇంతా కాదు. బ్యాట్ పట్టిన ప్రతి ఒక్కరూ కుదిరితే సెంచరీ చేయాలన్నదే కల. సెంచరీ సాధించడం సిక్స్‌లు కొట్టినంత తేలికకాదు. బ్యాట్ ఝుళిపిస్తే సెంచరీలు రాలవు. ఇది కేవలం పరుగుల వేట మాత్రమే కాదు, మానసిక స్థైర్యానికి సంబంధించిన పరీక్ష. శతకం సాధించాలంటే ఉండాల్సిన ముఖ్యమైన గుణం ఓపిక. క్రీజులో ఎక్కువ సమయం ఉండాలి. బంతికి బంతికి పరుగులు తీయాలనే తొందరపాటు కాకుండా, మంచి బంతులను గౌరవిస్తూ, చెడ్డ బంతులను బౌండరీలకు తరలించాలి. ఇక 90లలోకి వచ్చినపుడు పెరిగే ఒత్తిడిని అధిగ మించాలి. ఆ సమయంలో తొందరపడి వికెట్ పారేసుకోకుండా, ఓపిగ్గా ఆడి సెంచరీ పూర్తి చేసుకోవాలి. వికెట్ ఎలా ఉంది, బౌలర్లు ఎలా వేస్తున్నారు అని గమనించి, ఆటతీరును మార్చుకోవాలి. సమయం రావాలి, వచ్చేవరకు ఓపిగ్గా ఎదురు చూడాలి అనే కాన్సెప్ట్ వల్లనే సంజూ శాంమ్సన్, క్వింటాన్ డికాక్, తిలక్ వర్మ, ఇపుడు అభిషేక్ వర్మ సెంచరీ హీరోలు కాగలిగారు.

**అభిషేకింగ్:** అభి అంటే మొదటి బంతికే సిక్స్. కానీ ఈసారి డబుల్‌తో పరుగుల ఖాతా తెరిచాడు. దూకుడుకు పోకుండా ఆచితూచి ఆడాడు. ఎదుర్కొన్న 7 బంతికే ఫోర్, 11వ బంతికి మరో ఫోర్ బాదాడు. ఎండిగి ఓవర్లో రెండు ఫోర్లు, నితిష్ రాణా ఓవర్లో రెండు సిక్స్‌లతో 25 బంతుల్లో హాఫ్ సెంచరీ కంప్లీట్ చేశాడు. అక్షర్, కుల్దీప్ బంతులను సిక్స్‌లుగా మలిచిన అభిషేక్... నితీష్‌రాణా ఓవర్లో బ్యాక్ టు బ్యాక్ సిక్స్‌లతో మరో 22 బంతులకు ఐపీఎల్‌లో రెండో సెంచరీ సాధించాడు. ఆ తర్వాత మరో ఫోర్, సిక్స్‌తో 23 రన్స్ పిండుకున్నాడు. కడదాకా క్రీజ్‌లో నిలిచి 135 రన్స్ చేశాడు.

**తొలి సెంచరీ హీరో సంజు :** టీట్వంటీ వరల్డ్‌కప్ హీరో సంజూ శాంసన్... ఐపీఎల్ 2026 సీజన్‌లో మొదటి సెంచరీని తన పేరిట లిఖించాడు. సెంచరీకోసం సంజూ వెయిట్ చేస్తున్నట్లు కాక అతని కోసం శతకం ఎదురుచూసినట్లుగా మారింది.వరుసగా 3 మ్యాచ్‌ల్లో నిరాశపరిచిన సంజూ... ఢిల్లీ క్యాపిటల్స్‌పై చెపాక్‌లో 56 బంతుల్లో అజేయంగా 115 పరుగులు చేశాడు. చివరి వరకూ క్రీజ్‌లో నిలిచాడు. రెండు వందలకు పైగా స్ట్రయిక్ రేట్‌తో... 15 ఫోర్లు, నాలుగు సిక్స్‌లతో శతకం బాదాడు.

**వస్తూనే సెంచరీ మోత :** దక్షిణాఫ్రికా వికెట్ కీపర్ క్వింటన్ డికాక్... ఈ ఐపీఎల్ సీజన్‌లోకి ముంబై ఇండియన్స్ తరపున గ్రాండ్‌గా ఎంట్రీ ఇచ్చాడు. వస్తూనే సెంచరీతో మెరిశాడు. వాంఖడే స్టేడియం వేదికగా పంజాబ్ కింగ్స్ మ్యాచ్‌లో అద్భుత సెంచరీ చేశాడు. 60 బంతుల్లోనే 112 పరుగులతో అజేయంగా నిలిచాడు. 8 ఫోర్లు, ఏడు సిక్స్‌లతో అలరించాడు.

**సెంచరీ తిలకం:** తిలక్ వర్మ... ముంబై ఇండియన్స్‌కు ఆడుతూ గుజరాత్‌పై అహ్మదాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో కేవలం 45 బంతుల్లో 101 పరుగులతో శతకొట్టాడు. ఐపీఎల్ కెరీర్‌లో తొలి సెంచరీ నమోదుచేశాడు.22బంతుల్లో కేవలం 19 రన్స్ చేసిన తిలక్.. ఆ తర్వాత గేర్ మార్చి సునామీలా విరుచుకుపడ్డాడు. 33 బంతుల్లో హాఫ్ సెంచరీ. మరో 12 బంతులు ముగిసేసరికి సెంచరీ సాధించాడు.

ఇక పంజాబ్ కింగ్స్ ప్లేయర్లు ప్రియాన్ష్ ఆర్య(93), కూపర్ కొన్నోలీ(87) కూడా ఒకే మ్యాచ్‌లో సెంచరీ చేసే ఊపులో కనిపించారు. లక్నో సూపర్ జెయింట్స్‌పై ప్రియాన్ష్ 37 బంతుల్లో 93 రన్స్, కూపర్ కొన్నోలీ 87 రన్స్‌తో మెరిశారు. వీరేకాక కేఎల్ రాహుల్, ఇషాన్ కిషన్, సమీర్ రిజ్వీ 90లలోకి వచ్చి తృటిలో సెంచరీ చేజార్చుకున్నారు. ఇక మెరుపు హాఫ్ సెంచరీలకేతే లెక్కేలేదు.

## సొంతగడ్డపై రైజర్స్ హ్యాట్రిక్ విన్

**హైదరాబాద్:** ఉప్పల్ స్టేడియంలో సన్ రైజింగ్ కొనసాగుతోంది. సొంతగడ్డపై బ్యాటింగ్, బౌలింగ్‌లో దుమ్మురేపిన ఆరేంజ్ టీమ్.. ఢిల్లీ క్యాపిటల్స్‌పై ఘనవిజయం సాధించింది. హ్యాట్రిక్ విజయాన్ని అందుకుంది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్‌కు అభిషేక్(135), ట్రావిస్ హెడ్ మరోసారి చక్కని శుభారంభం అందించారు. ఢిల్లీ బౌలర్లపై విరుచుకుపడుతూ 8.5 ఓవర్లలో 97 పరుగులు అందించారు. ట్రావిస్ అవుటైనా అభిషేక్ జోరు తగ్గలేదు. ఇషాన్ కిషన్(13 బంతుల్లో 25)తో కలిసి రెండో వికెట్‌కు 79 రన్స్.. హెన్రీ క్లాసెన్( 13 బంతుల్లో 37 నాటౌట్ అండగా మూడో వికెట్‌కు అజేయంగా 66 రన్స్ జోడించాడు. ఈ క్రమంలో నితీష్‌రాణా నాలుగో ఓవర్లో 20 రన్స్, కుల్‌దీప్ 12వ ఓవర్లో 22 రన్స్, నితీష్ రాణా 15వ ఓవర్లో 23 రన్స్.. ఇలా పరుగుల వరద పారింది. దీంతో సన్ రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 242 పరుగుల భారీ స్కోరు చేసింది.

243 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్‌ను మలింగ దెబ్బతీశాడు. ఓపెనర్ నిస్సాంక(8)ను మధుశంక అవుట్ చేసి బ్రేక్‌త్రూ అందిస్తే... ఆ తర్వాత మలింగ బెంబేలెత్తించాడు. అర్ధసెంచరీతో రాణించిన నితిష్‌రాణా(30 బంతుల్లో 57)తో పాటు డేవిడ్ మిల్లర్(0), ట్రిస్టన్ స్టబ్స్(27), అశుతోష్ రాణా(14) వికెట్లను పడగొట్టాడు. 4వికెట్ల హాట్ సాధించాడు. మరోవైపు కేఎల్ రాహుల్ (37)ను సకిబ్ హుస్సేన్ పెవలియన్ పంపాడు. చివర్లో సమీర్ రిజ్వీ(41), అక్షర్(2), ఎంగిడి(0)లను హర్షల్ దూబె అవుట్ చేశాడు. దీంతో ఢిల్లీ క్యాపిటల్స్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 195 రన్స్ చేసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ 48 పరుగుల తేడాతో గెలుపొంది ఖాతాలో నాలుగో విజయాన్ని చేర్చింది.




## కమ్‌బ్యాక్ ఎవరిది?

**లక్నో:** వరుస పరాజయాలతో ఉన్న రాజస్థాన్ రాయల్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లు.. నేడు తలపడనున్నాయి. రెండు జట్లు కూడా ఆరంభంలో అదరగొట్టాయి. రాజస్థాన్ రాయల్స్ నాలుగు విజయాల తర్వాత వరుసగా రెండు ఓటములు పొందింది. పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో ఉంది. లక్నో సూపర్ జెయింట్స్ ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో నాలుగింటిలో ఓడింది. దిగువనుంచి రెండో స్థానంలో కొనసాగుతోంది. హాట్రిక్ ఓటములకు సొంతగడ్డపై ఫుల్ స్టాప్ పెట్టాలని లక్నో చూస్తోంది. మరోవైపు రాజస్థాన్ రాయల్స్ మునుపటి జోరును అందుకుని గెలుపు ట్రాక్‌లో పడాలని ఉవ్విళ్లూరుతోంది. ప్లే ఆఫ్ రేసులో నిలవాలంటే ఇక్కడి నుంచి గెలుపు బాటలో పడడం ఇరు జట్లకు కీలకం.

రాజస్థాన్ రాయల్స్ బ్యాటింగ్‌లో వైభవ్ కీలక ప్లేయర్. ఆరు మ్యాచ్‌ల్లో 246 పరుగులు సాధించి జోరు మీదున్నాడు.రెండు వందలకు పైగా స్ట్రయిక్ రేట్‌తో పరుగులు సాధిస్తున్నాడు. యశస్వీ జైస్వాల్‌తో కలిసి ఫ్లయింగ్ స్టార్ట్‌లు అందిస్తున్నాడు. వీరిద్దరూ విఫలమైతే జట్టు బ్యాటిగ్ పేకమేడలా తయారవుతోంది. వీరిద్దరి లక్నో ఎంత తొందరగా పెవలియన్‌ను చేర్చడంపైనే విజయావకాశాలు ఉంటాయి. లేదంటే రాయల్స్‌కు భారీ స్కోరు ఖాయం. విఫలమవుతున్న ధృవ్ జురెల్, రియాన్ పరాగ్, హెట్మైర్, జడేజా బ్యాటింగ్‌లో రాణించాల్సి ఉంటుంది. రాజస్థాన్ బౌలింగ్ మాత్రం సూపర్‌గా ఉంది. అర్చర్ ఆరంభంలోనే వికెట్‌తో బ్రేక్ త్రూ అందిస్తున్నాడు. రవి బిష్ణోయ్, జడేజా రూపంలో రాజస్థాన్ రాయల్స్‌కు చక్కని స్పిన్ వేరియేషన్ ఉంది.

లక్నో ఫారెన్ పేయర్లు మిచెల్ మార్ష్, మార్క్‌రమ్ బ్యాట్‌తో పెద్దగా రాణించింది లేదు. రిషబ్ పంత్ కూడా పరుగుల ట్రాక్‌లో పడాల్సి ఉంటుంది. ఆయుష్ బదోనీ, ముకుల్ చౌదరీ మాత్రమే లక్నో బ్యాటింగ్‌కు అండగా నిలుస్తున్నారు. బౌలింగ్‌లో సీనియర్ పేసర్ షమీతో పాటు ప్రిన్స్ యాదవ్ చక్కని లైన్ అండ్ లెంగ్త్‌తో అద్భుత ప్రదర్శన ఇస్తున్నాడు. ఆరు మ్యాచ్‌ల్లో 11 వికెట్లు పడగొట్టాడు. ప్రత్యర్థి బాట్స్‌మెన్‌ను చక్కగా కట్టడిచేస్తున్నాడు.

**హెడ్ టు హెడ్**: ఇరు జట్లు ఆరు మ్యాచ్‌ల్లో తలపడగా, రాజస్థాన్ రాయల్స్ ఆధిక్యంతో ఉంది. రాయల్స్ నాలుగు మ్యాచ్‌ల్లో, లక్నో రెండు మ్యాచ్‌ల్లో గెలుపొందాయి. ఇరు జట్లు చివరగా గత ఏడాది ఏప్రిల్19న తలపడగా లక్నో విజయం సాధించింది.

**పిచ్ రిపోర్ట్:** వాజ్‌పేయి ఏకానా స్టేడియం పిచ్ మందకొడిగా ఉంటుంది. ఈ పిచ్‌పై బ్యాటింగ్ కాస్తాంత కష్టమే. క్రీజ్‌లో నిలదొక్కుకుంటే పరుగులు సాధించవచ్చు.స్పిన్నర్లు, ఫాస్ట్ బౌలర్లు రాణించే అవకాశం ఉంది. లక్ష్యాన్ని ఛేధించే జట్టుకు విజయావకాశాలు ఉంటాయి.

**లక్నో సూపర్ జెయింట్స్(అంచనా):** మిచెల్ మార్ష్, మార్క్‌రమ్, రిషబ్ పంత్(కెప్టెన్), మాథ్యూ బ్రెట్జ్‌కే, ఆయుష్ బదోని, ముకుల్ చౌదరీ, మహ్మద్ షమీ, అవేష్ ఖాన్, ప్రిన్స్ యాదవ్, సిద్ధార్థ్, మోసిన్‌ఖాన్; ఇఫాక్ట్ ప్లేయర్: హిమ్మత్ సింగ్; **రాజస్థాన్ రాయల్స్:** యశస్వీ జైస్వాల్, ధృవ్ జురెల్, రియాన్ పరాగ్(కెప్టెన్), హిమ్రాన్ హెట్మైర్, ఫెరీరా, రవీంద్ర జడేజా, జోఫ్రా అర్చర్, బర్గర్, బ్రిజేష్ శర్మ, రవి బిష్ణోయ్, సందీప్ శర్మ; ఇంఫాక్ట్ ప్లేయర్: వైభవ్ సూర్యవంశీ



## మూడోరోజూ లాభాల్లో సెన్సెక్స్, నిఫ్టీ




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** అమెరికా ఇరాన్‌లమధ్య తుదివిడతచర్చలతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు సడలిపోతాయన్న నమ్మకాలు పెరగడంతో ఇన్వెస్టర్లు స్టాక్ మార్కెట్లలో కొనుగోళ్లకు ఉపక్రమించారు. దీనితో వరుసగా మూడోరోజు కూడా స్టాక్ మార్కెట్లు లాభాల్లోనే ముగిసాయి. మంగళవారం నిఫ్టీ 24,550 మార్కును దాటేసింది. ఎఫ్‌ఎంసిజి, ప్రైవేటు బ్యాంకింగ్ స్టాక్స్ భారీగా ర్యాలీ తీసాయి. నాలుగవ త్రైమాసిక ఫలితాల పైనా ఇన్వెస్టర్లు ఆసక్తిచూపించి అప్రమత్తంగా కొనుగోళ్లుజరిపారు. బిఎస్‌ఇ సెన్సెక్స్ 753.03 పాయింట్లుపెరిగి 79,273.33 పాయింట్లకు పెరిగితే, ఇఫ్టీ 50 సూచీ 211.75 పాయింట్లు పెరిగి 24,576.60 పాయింట్లకు చేరింది. వరుసగా మూడు ట్రేడింగ్ సెషన్లలో సెన్సెక్స్,నిఫ్టీ 1.65శాతం, 1.57శాతం చొప్పున పెరిగాయి.

హిందూస్తాన్ యూనిలీవర్ 3.13శాతం, ఐసిఐసిఐ బ్యాంకు 2.41శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 2.04శాతం నిఫ్టీలో లాభాలకు మద్దతిచ్చాయి.బిఎస్‌ఇలో మిడ్‌క్యాప్‌సూచీ 0.55శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.71శాతం చొప్పున లాభపడ్డాయి. విదేశీ కరెన్సీ మార్కెట్‌లో భారత్ రూపాయి 33 పైసలు క్షీణించి 93.49వద్ద కదలాడింది. ముందురోజు 93.16వద్ద ముగిసిన సంగతి తెలిసిందే.ఎంసిఎక్స్‌లో గోల్డ్ ఫ్యూచర్స్‌లో జూన్ ఐదునాటి సెటిల్‌మెంట్లు రూ.1,53,680వద్దకు చేరాయి. అమెరికా పదేళ్ల బాండ్ల రాబడులు 0.12శాతంపెరిగి 4.252శాతంగా ఉన్నాయి. కమోడిటీ మార్కెట్‌లో బ్రెంట్ ముడిచమురు జూన్ సెటిల్‌మెంట్‌నాటికి 82 సెంట్లు పడిపోయి బ్యారెల్‌కు 94.66 డాలర్లుగా కొనసాగింది. ఈక్విటీ మార్కెట్లలో పెర్సిస్టెంట్ సిస్టమ్స్ 0.25శాతం పెరిగింది. నెస్లే ఇండియా షేర్లు 7.09శాతంపెరిగాయి.బోర్డు త్రైమాసిక ఫలితాలు ఆశాజనకంగా మారడంతో స్టాక్స్ పెరిగాయి. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర 5.95శాతం, పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ 8.09శాతం, పెరిగాయి. రిస్ లైఫ్ సైన్సెస్ 3.81శాతం క్షీణించింది. రోలెక్స్ రింగ్స్16.43శాతం, ఈ2ఈ నెట్‌వర్క్స్ 5శాతం ఎగువన ట్రేడింగ్ ముగించాయి. ఏపెజీ సురేంద్ర పార్క్ హోటల్స్3.15శాతంపెరిగింది.అయోధ్య, ఉజ్జెయినిలలో కొత్తప్రాజెక్టులకు శ్రీకారం చుట్టడం కలిసొచ్చింది.నెల్కో5.92శాతంపెరిగాయి. కంపెనీ లాభాలు 1.09కోట్లు నమోదయ్యాయి.ఆవాస్ ఫైనాన్షియర్స్ 3.28శాతం పెరిగాయి. కంపెనీ బోర్డు యనుయశ్‌పాల్ సింగ్‌ను ఎండి సిఇఒగా నియమించేందుకు ఆమోదం తెలిపినట్లు ప్రకటించడంతో షేర్లు పెరిగాయి.

## ఎరువుల రంగంపై హార్ముజ్ ఎఫెక్ట్

### 24.6శాతానికి పడిపోయిన యూరియా ఉత్పత్తి




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు భారతీయ ఉత్పత్తి రంగంపై తీవ్ర ప్రభావాన్ని చూపించాయి. భారతఎరువుల రంగంపై యుద్ధ ప్రభావం మరీ అధికంగా ఉంది. కేంద్ర వాణిజ్యశాఖ రిలీజ్ చేసిన డేటా తీవ్ర ఆందోళనకరంగా ఉంది.దేశంలో ఎరువుల ఉత్పత్తి సుమారు క్వార్టర్ వంతు పడిపోయినట్లు అధికారి డేటా పేర్కొన్నది. ఇండియాలో ఎరువుల ఉత్పత్తి మార్చిలో 24.6 శాతానికి పడిపోయినట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఎరువుల తయారీలో సహజవాయువు చాలా కీలకమైంది. పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో నేచురల్ గ్యాస్ దిగుమతి క్షీణించింది. ఎరువుల ఉత్పత్తికి కీలకమైన సహజ వాయువు తగ్గడంతో గత ఏడాదితో పోలిస్తే మార్చి నెలలో ఎరువుల ఉత్పత్తి 24.6 శాతం తగ్గింది. నేచురల్ గ్యాస్ ద్వారానే ఎక్కువగా యూరియాను ఉత్పత్తి చేస్తారు. భారతీయ ఎరువుల రంగంలో యూరియా చాలా ప్రాధానమైంది.

భారత వ్యవసాయ రంగంలో యూరియాను వినియోగం ఎక్కువే. హోర్ముజ్ జలసంధి మూసివేత వల్ల ఆ మార్గం ద్వారా రావాల్సిన సహజ ఇంధన సరఫరాలు పడిపోయాయి. దీని వల్ల ఎరువుల ఉత్పత్తి కూడా గణనీయంగా తగ్గిపోయింది. ఫెర్టిలైజర్ ఉత్పత్తికి సంబంధించిన ఇన్‌పుట్స్ అన్నీ హోర్ముజ్ జలసంధి మార్గం ద్వారానే ఇండియాకు వస్తుంటాయి. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై దాడి చేయడంతో పరిస్థితులు తలకిందులయ్యాయి. ప్రపంచానికి అవసరమైన ఎరువుల్లో మూడో వంతు హోర్ముజ్ జలసంధి మార్గంలోనే వెళ్తుంటాయి. ఎరువులకు చెందిన ముడిసరుకుల సరఫరా దెబ్బతినడంతో దాని వల్ల ప్రపంచ వ్యాప్తంగా ఆహార ఉత్పత్తిలో కూడా అసమతుల్యత నెలకొంది. 140కోట్ల భారతీయ జనాభాకు వ్యవసాయమే ముఖ్యమైంది. సుమారు 45 శాతం దేశ ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడుతారు.ఇక ఆహార ధాన్యాల ఉత్పత్తిలో యూరియాను అధికంగావాడుతున్నారు. ప్రస్తుతం ఇరాన్ వార్‌లో యూరియా ఉత్పత్తి పడిపోవడం, ఫలితంగా ఎరువుల ఉత్పత్తి తగ్గడం.. ఆ ప్రభావం భారతీయ వ్యవసాయ రంగాన్ని క్షీణింపచేసే అవకాశాలు ఉన్నాయి. ఫెర్టిలైజర్ల ఉత్పత్తి 24.6 శాతం పడిపోయినట్లు కేంద్ర వాణిజ్య శాఖ ప్రకటించడం మరింత ఆందోళన కలిగిస్తోంది.




## పోస్టల్ వార్షిక రాబడి 15,296 కోట్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** కేంద్రంపరిధిలోని పోస్టల్ శాఖ 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆదాయం భారీగా పెరిగింది.వార్షిక ఆదాయం16శాతంపెరిగి రూ.15,296 కోట్లుగా నమోదైంది.2024-25ఆర్థిక సంవత్సరంలో రూ. 13,218 కోట్ల ఆదాయం ఉండేది. పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లో మొత్తం 23 సర్కిళ్లలో 8 సర్కిళ్లు తమ టార్గెట్‌లో 90 శాతం వరకు సాధించాయని చెప్పుకొచ్చారు. మిగతా 14 సర్కిల్స్ 80 90 శాతం వరకు లక్ష్యాల్ని చేరుకున్నాయని వివరించారు. ఒకటే సర్కిల్ టార్గెట్‌లో 80 శాతానికి లోపు పరిమితమైందని అన్నారు. తన సేవల్ని మరింత సమర్థవంతంగా, వేగంగా అందించేందుకు ఇంకా ఆదాయాన్ని పెంచుకునేందుకు పోస్టల్ కార్యకలాపాల్ని 6ప్రధాన విభాగాలుగా విభజించింది. ఉత్తరాలు, పత్రాలు, సాధారణ తపాలా సేవలు, పార్శిల్స్ ప్యాకేజీలు,కొరియర్ సేవల్ని వేగంగా డెలివరీ చేయడం, అంతర్జాతీయ వ్యాపారం, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, పోస్టాఫీస్ సేవింగ్స్ బ్యాంక్ సేవింగ్స్ అకౌంట్లు, సుకన్య సమృద్ధి, పీపీఎఫ్, టైమ్ డిపాజిట్ వంటి పథకాలు సహా సిటిజెన్ సెంట్రిక్ సర్వీసులు ఆధార్ నమోదు, పాస్ట్‌పోర్ట్ సేవలు, బిల్ పేమెంట్స్ ఉన్నాయి.పార్శిళ్ల విభాగంలో ఆదాయం 1133 కోట్లు వచ్చింది.ముందు ఏడాదితో పోలిస్తే69శాతం పెరిగింది.గుజరాత్, ఝార్ఖండ్, తెలంగాణలో వీటికి మంచి డిమాండ్ ఉందని కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా వెల్లడించారు. మెయిల్స్ విభాగంలో 3,202 కోట్ల ఆదాయం వచ్చింది. ఇంటర్నేషనల్ మెయిల్ కేటగిరీ ప్రపంచవ్యాప్తంగా అంతరాయాల కారణంతో పలు సమస్యల్ని ఎదుర్కొంది. ఇక్కడ ఆదాయం864 కోట్లుగా నమోదైంది. పోస్టాఫీస్ సేవింగ్స్ బ్యాంక్ విభాగం అత్యధికంగా 13శాతంపెరిగి రూ.7,756కోట్ల ఆదాయం సాధించింది.పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ అండ్ రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆదాయం 1458 కోట్లుగా ఉంది. ఇది 25 శాతం పెరిగింది.

## చిన్నబ్యాంకుల్లోనే డిపాజిట్లపై ఎక్కువ వడ్డీరేట్లు

**ముంబయి, ఏప్రిల్ 21:** సీనియర్ సిటిజన్లకు 3 సంవత్సరాల ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లు ఆకర్షణీయంగా ఉన్నాయి. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు 8 శాతం వరకు అత్యధిక రాబడిని అందిస్తుండగా, ప్రైవేట్ బ్యాంకులు పోటీ పడుతున్నాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులు కొంత తక్కువ రేట్లతో విశ్వసనీయతను అందిస్తున్నాయి. స్థిరమైన ఆదాయం, మూలధన భద్రత కోరుకునే సీనియర్ సిటిజన్లకు ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఇప్పటికీ నమ్మకమైన పెట్టుబడిగా నిలుస్తున్నాయి.3సంవత్సరాల కాలపరిమితి గల ఎఫ్‌డీలపై బ్యాంకులు అందిస్తున్న వడ్డీరేట్లు పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి.స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల విభాగంలో జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ చెరో 8 శాతం వడ్డీతో అగ్రస్థానంలో నిలిచాయి.సీనియర్ సిటిజన్లకు అత్యధికరాబడిని అందిస్తున్నాయి.ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ 7.70 శాతం వడ్డీ ఇవ్వగా, ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ 7.60 శాతం రేటుతో కొనసాగుతోంది. ఈ విభాగంలో అధిక రాబడి ఉన్నప్పటికీ, పెట్టుబడిదారులు బ్యాంక్ విశ్వసనీయతను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో బంధన్ బ్యాంక్, ఎస్ బ్యాంక్ చెరో 7.75 శాతం వడ్డీతో ముందంజలో ఉన్నాయి. అలాగే ఆర్బీఎల్ బ్యాంక్ 7.70 శాతం,ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ 7.50 శాతం వంటి రేట్లు అందిస్తున్నాయి. పెద్ద బ్యాంకులైన హెచ్‌డిఎఫ్‌సి, ఐసిఐసిఐ మాత్రం సుమారు 6.95 శాతం వరకు మాత్రమే వడ్డీ అందిస్తున్నాయి.

## ఆంథ్రోపిక్‌లో అమెజాన్ 2 లక్షల కోట్ల పెట్టుబడి




**ముంబయి, ఏప్రిల్ 21:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రపంచంలో మరో భారీ డీల్ వెలుగులోకి వచ్చింది. ప్రముఖ ఇకామర్స్, క్లౌడ్ దిగ్గజం అమెజాన్, ఏఐ స్టార్టప్ ఆంత్రోపిక్‌లో ఏకంగా 25 బిలియన్ డాలర్ల అంటే మనకరెన్సీలో సుమారు రూ.2.10లక్షల కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించింది.ఈ ఒప్పందంతో ఏఐ రంగంలో ఆధిపత్యం కోసం జరుగుతున్న పోటీ మరింత ముదిరింది. అమెజాన్ ప్రస్తుతం 5 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెడుతుండగా, భవిష్యత్తు స్థితిని బట్టి మరో 20 బిలియన్ డాలర్లు అందించనుంది. అమెజాన్ పెట్టిన 8 బిలియన్ డాలర్ల పెట్టుబడికి ఇది అదనం. దీనికి ప్రతిగా ఆంత్రోపిక్ సంస్థ రాబోయే పదేళ్లలో అమెజాన్ క్లౌడ్ టెక్నాలజీస్‌పై 100 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ ఖర్చు చేయాలని నిర్ణయించుకుంది. ఆంత్రోపిక్ తన తదుపరి ఏఐ మోడల్స్ శిక్షణ కోసం అమెజాన్ స్వయంగా తయారు చేసిన ట్రైనియంచిప్స్‌ను ఉపయోగించనుంది. అమెజాన్ తన సొంత ఏఐ మోడల్స్ తో పెద్దగా గుర్తింపు పొందలేకపోయినా, ఇన్ఫ్రాస్ట్రక్చర్ (క్లౌడ్ సేవలు) పరంగా తిరుగులేని శక్తిగా ఎదగాలని చూస్తోంది.



## యాపిల్ సిఇఒగా జాన్ టెర్నస్

**సియాటెల్, ఏప్రిల్ 21:** టెక్ దిగ్గజం ఆపిల్‌లో కీలక మార్పులు జరిగాయి. 15 ఏళ్లుగా కంపెనీ సీఈవోగా వ్యవహరిస్తున్న టిమ్ కుక్ తన పదవి నుంచి తప్పుకుంటున్నట్టు సంస్థ ప్రకటించింది. ఆయన స్థానంలో కొత్త చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా (సీఈవో) జాన్ టెర్నస్‌ను నియమించింది. ఈ మార్పులు ఈ ఏడాది సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి వస్తాయి. సీఈవో పదవి నుంచి వైదొలగినప్పటికీ, టిమ్ కుక్ కంపెనీకి ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా సేవలు అందించనున్నారు. 50 ఏళ్ల జాన్ టెర్నస్ గత 25 ఏళ్లుగా ఆపిల్‌తో అనుబంధం కలిగి ఉన్నారు. 2001లో కంపెనీలో చేరిన ఆయన, ప్రస్తుతం హార్డ్‌వేర్ ఇంజినీరింగ్ విభాగాధిపతిగా కొనసాగుతున్నారు.

మ్యాక్స్, ఐప్యాడ్స్, ఎయిర్‌పాడ్స్ వంటి విజయవంతమైన ఉత్పత్తుల రూపకల్పనలో టెర్నస్ తెరవెనుక కీలక పాత్ర పోషించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో ఎన్విడియా, మెటా వంటి సంస్థల నుంచి తీవ్రమైన పోటీ ఎదురవుతున్న తరుణంలో ఈ నాయకత్వ మార్పు ప్రాధాన్యం సంతరించుకుంది. ఐఫోన్లలో ఏఐని మరింత సమర్థంగా చేయడంతో పాటు, ఫోల్డబుల్ ఫోన్లు, స్మార్ట్ గ్లాసెస్ వంటి కొత్త తరం ఉత్పత్తులపై టెర్నస్ దృష్టి సారిస్తారని అంచనా. ఆపిల్ తన సిరి కోసం గూగుల్ జెమినీ ఏఐ మోడల్‌ను వినియోగించుకునేందుకు ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే. 2011లో స్టీవ్ జాబ్స్ అనారోగ్యంతో తప్పుకున్న తర్వాత టిమ్ కుక్ ఆపిల్ సీఈఓగా బాధ్యతలు చేపట్టి తన హయాంలో కంపెనీ మార్కెట్ విలువ 3.6 ట్రిలియన్ డాలర్లకు పైగా పెంచారు. తాజా మార్పుల్లో భాగంగా, జానీ స్రొజీని చీఫ్ హార్డ్‌వేర్ ఆఫీసర్‌గా నియమించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.